సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం | 16 ఆగస్టు 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 296
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుళ కృష్ణాష్టమి రా.10.55 వరకు, భరణి ఉ.8.28 వరకు వర్జ్యం రా.7.37 నుంచి 9.06 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.42 నుంచి 7.24 వరకు



## భారత్‌కు రక్షణగా
# సుదర్శన చక్ర

సుదర్శన్ చక్రపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. శ్రీకృష్ణుడు అందించిన స్ఫూర్తితో 2035కల్లా దేశానికి సుదర్శన చక్రాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇందుకోసం సుదర్శన్ చక్ర్ మిషన్‌ను భారత్ ప్రారంభించబోతోందని తెలిపారు. దీనిలో భాగంగా అధునాతన సాంకేతికతతో దేశవ్యాప్తంగా ఉన్న సున్నిత ప్రాంతాల చుట్టూ బహుళ అంచెల రక్షణ వలయాన్ని సిద్ధం చేస్తామన్నారు. భారత్‌కు చెందిన వ్యూహాత్మక ప్రదేశాలు, ప్రధాన నగరాలు, మతపరమైన ప్రదేశాలకు శత్రువుల దాడుల నుంచి రక్షణ కల్పించడమే సుదర్శన్ చక్ర్ గగనతల రక్షణ వ్యవస్థ లక్ష్యమని ప్రధాని మోడీ చెప్పారు.

- 2035 నాటికి రూపకల్పన పూర్తి
- దేశంలోని సున్నిత ప్రాంతాల చుట్టూ బహుళ అంచెల రక్షణ వలయం
- అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదు
- గాలి, నేల, సముద్రాల్లో శత్రు దాడులను ధీటుగా ఎదుర్కొనగలం
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానం
- సింధూ జలాల విషయంలో మనహక్కులను వదులుకోం
- స్వాతంత్ర్య దినోత్సవం వేళ ప్రధాని మోడీ కీలక ప్రకటన


6 లో

## అణు యుద్ధం నేనే ఆపా


6 లో

- భారత్ - పాక్ మధ్య యుద్ధం
- ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రధాన యుద్ధాలు ముగిసాయి
- మళ్లీ పాతపాటే పాడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

## పేదల సంక్షేమమే
# కూటమి లక్ష్యం

- మేనిఫెస్టో హామీలు, ఐదు సంతకాలు అమలు చేసాం
- గత ప్రభుత్వ పాలన అంతా చీకటి మయం
- రాజకీయ ముసుగులో వైసీపీ నేరాలు అనంతం
- తవ్వినకొలది వెలుగు చూస్తున్న అక్రమాలు
- విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణిస్తున్నాం
- సముద్రంలో కలిసే జలాలు వాడుకునేందుకే బనకచర్ల
- నదుల అనుసంధానంతోనే దేశం సుభిక్షం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

వివరాలు లోపలి పేజీల్లో



## మార్పు మననుంచే
# మొదలు కావాలి



- ఏడాదిలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు
- గుంటూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రజా ప్రతినిధులు

వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణను అగ్రగామిగా
# నిలబెడతాం

- కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది
- ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం
- పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం
- సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన
- దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం
- గోల్కొండలో జాతీయ జెండాను అవిష్కించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి

అహింసా మార్గంలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంతడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.


2 లో

## మహనీయుల త్యాగాలు గుర్తు చేసుకోవాలి



- దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదు
- గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గాంధీభవన్లో జాతీయ పతాకన్ని అవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు త్యాగాలు, జైళ్లు, ప్రాణత్యాగాలు ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటం చేశారు.

వివరాలు-2లో

## మాది ప్రజా
# ప్రభుత్వం

- ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలి
- అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- సిద్దిపేటలో జాతీయ జెండా ఎగురవేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

## అంతా ఇంతే!



ట్రంప్‌కు మహిళల మనసు దోచుకోవడం బాగా తెలుసు!

## హైకోర్టు కంటే సుప్రీం ఎక్కువ కాదు



- రెండూ రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు
- ఒకదానికొకటి ఎక్కువ కాదు, తక్కువ కాదు
- స్పష్టం చేసిన సీజేఐ బీఆర్ గవాయ్

వివరాలు-6లో

## ఆహ్లాదకరంగా ఎట్ హోమ్

- రాజ్‌భవన్‌లో కార్యక్రమానికి సతీ సమేతంగా సీఎం, డిప్యూటి సీఎం
- పలువురు మంత్రులు, న్యాయమూర్తులు, ప్రముఖులు హాజరు


వివరాలు లోపలి పేజీల్లో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది. రాజ్‌భవన్ ఆవరణ లో ఏర్పాటు చేసిన వేదికగా సాయంత్రం ఈ కార్యక్రమం కొనసాగింది. ఆహ్వానితులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్ తేనీటి విందు ఇచ్చారు.

## రాజ్‌భవన్‌లో ఘనంగా ఎట్ హోమ్

- గవర్నర్‌తో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం!
- బీసీ బిల్లుపై ఆరా తీసిన సీఎం


2 లో

## కమ్యూనిస్టుల ముసుగులో
# కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం

- రోహింగ్యాలు గో బ్యాక్ ఆందోళనలు చేస్తాం
- మర్వాడీ గో బ్యాక్, హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర
- పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
- రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాలు చేస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్


3 లో

మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.

## వర్షంలో తడుస్తూ రాహుల్ జెండావందనం

యావత్ భారతావని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులను కీర్తించుకుంటున్నారు.


6 లో

## జమ్మూలో క్లౌడ్ బరస్ట్


6 లో

- 60కి చేరిన మరణాలు
- ఇది అత్యంత బాధాకరమైన సమయమని ఫరూక్ అబ్దుల్లా విచారం
- జమ్ముకశ్మీర్‌లోని కిశ్త్వార్ జిల్లాలో కుంభవృష్టి
- చశోతి గ్రామంపై విరుచుకుపడిన భారీ వర్షం

సూర్య
హైదరాబాద్
శనివారం
16 ఆగస్టు 2025



# రాజ్‌భవన్‌లో ఘనంగా ఎట్ హోం



● గవర్నర్‌తో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం!
● బిసి బిల్లుపై ఆరా తీసిన సిఎం

హైదరాబాద్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్భవన్లో ఏర్పాటు చేసిన ఎట్హోమ్ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంతడ్డి, .డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన నేతల వద్దకు వెళ్లి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. ఇక బీజేపీ ఎంపీలు కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావును సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

మరోవైపు.. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్క ప్రజాప్రతినిధి సైతం హాజరు కాలేదని తెలుస్తోంది. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. దీనిలో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్వర్మతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

పలు తాజా రాజకీయ అంశాలతో పాటు, అసెంబ్లీ సమావేశాలు, బీసీ బిల్లుల అంశాలను సీఎం రేవంత్ చర్చించారు.

బి సీ బిల్లు విషయాన్ని గవర్నర్ దగ్గర్ ఆరా తీశారు ముఖ్యమంత్రి రేవంత్. అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల విషయాలను గవర్నర్కు తెలిపినట్లు తెలుస్తోంది.

# తెలంగాణను అగ్రగామిగా నిలబెడతాం

● కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది ● ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం ● పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం ● సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన ● దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం ● సన్న బియ్యం పథకం ఆకలితీర్చే పథకం కాదు.. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ● ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి ● గోదావరి, కృష్ణా జలాల వాటాలో రాజీ పడేది లేదు
● గోల్కొండలో జాతీయ జెండాను ఆవిష్కించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: అహింసా మార్గంలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంతడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 1947 ఆగస్టు 15న నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందన్నారు. దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం. నెహ్రూ స్ఫూర్తిదాయక మాటలతో దేశానికి దిశానిర్దేశం చేశారు. నాటి ప్రధాని నెహ్రూ కేవలం ప్రసంగాలతో సరిపెట్టలేదు. పటిష్ఠ భారత్ కోసం ఎన్నో చర్యలను చేపట్టారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది. ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం. సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన. దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. రేషన్షాపులు పేదవాడి ఆకలితీర్చే భరోసా కేంద్రాలుగా మారాయి. గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. విత్తనాలు వేసే నాటికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేశాం. పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశాం. రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తున్నాం. ధాన్యం విక్రయించిన 48 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేశాం. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించాం. గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన వాటా సాధించేవరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్సాగర్తోనే మనకు నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. అంత డబ్బును వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవడం జరగదు. ఎన్నో శతాబ్దాలుగా హైదరాబాద్ అంటే ఒక బ్రాండ్ ఉంది. హైదరాబాద్కు ఉన్న బ్రాండ్ను మరింత ముందుకుతీసుకెళ్తాం. ఇటీవల ప్రపంచ సుందరీమణుల పోటీలకు హైదరాబాద్ వేదికైంది. పోటీలకు వచ్చిన వారికి తెలంగాణ ప్రత్యేకతలు చూపించాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ నిర్మాణానికి 200 ఎకరాలు కేటాయించాం. హైదరాబాద్లో జరిగిన బయో ఏసియా సదస్సు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇక్కడి ఫార్మా కంపెనీలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి. మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం చూపుతాం. హైదరాబాద్ గేట్ వేతో తెలంగాణ ముఖచిత్రాన్ని చాటిచెప్తాం. బాపూఘాట్ను గాంధీ సరోవర్ పేరుతో అభివృద్ధి చేస్తాం. మనకు శంషాబాద్ విమానాశ్రయం ఒక్కటే ఉంది. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్కు కొత్త ఎయిర్పోర్టులు రానున్నాయి. హైదరాబాద్-బెంగళూరు కారిడార్లో కీలక ప్రాజెక్టులు నిర్మిస్తాం. హైదరాబాద్ను శుభ్రమైన, సౌకర్యవంతమైన నగరంగా మారుస్తాం. శుభ్రమైన నగరమే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే హైడ్రా వ్యవస్థ. ఆనాటి పాలకులు హిమాయత్సాగర్, హుస్సేన్ సాగర్తో వరదకు పరిష్కారం చూపారు. చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఢిల్లీ , బెంగళూరు పరిస్థితి రావొద్దంటే కబ్జాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. అందుకు హైడ్రాకు అందరం సహకరించాల్సి ఉంది. రూ.30 వేల కోట్ల విలువైన భూములను హైడ్రా కాపాడింది. కబ్జాలతో కనుమరుగైన బతుకమ్మ కుంటలను హైడ్రా పునరుద్ధరించింది. ప్రపంచానికే ఆదర్శంగానిలిచేలా, తెలంగాణ, హైదరాబాద్ను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో విజనరీ డాక్యుమెంట్ ఏర్పాటు చేశాం. విజనరీ డాక్యుమెంట్ డిసెంబర్ 9న ప్రజల ముందు ఉంచుతాం. భారత్ గేమ్ ఛేంజర్గా హైదరాబాద్ నగరం నిలుస్తుంది. 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీలో తెలంగాణ అగ్ర భాగస్వామిగా నిలుస్తుంది. జీడీపీలో ప్రస్తుతం 5 శాతం ఉన్న వాటాను 10శాతానికి పెంచుతాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. విశ్వ క్రీడల్లో మన ఖ్యాతి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. మన యువతకు క్రీడా సదుపాయాల కోసం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. పోలీసింగ్ వ్యవస్థలో రాష్ట్ర పోలీసులు ముందు వరుసలో నిలవడం గర్వకారణం. డ్రగ్ నియంత్రణలో తెలంగాణ పోలీసులు ప్రపంచంలోనే నెంబర్వన్గా నిలిచారు. గత ప్రభుత్వం మాకు వారసత్వంగా రూ.8.21 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిపోయింది. ఓ వైపు దానికి వడ్డీలు కడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు.

## మహనీయుల త్యాగాలు గుర్తు చేసుకోవాలి

● దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదు
● గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గాంధీభవన్లో జాతీయ పతాకన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు త్యాగాలు, జైళ్లు, ప్రాణత్యాగాలు ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటం చేశారు. సాహసోపేతమైన సాహసాలతో స్వాతంత్ర్యం వచ్చింది. గాంధీ జీ నేతృత్వంలో నెహ్రూ 9 ఏళ్లు జైలు జీవితం గడిపారు. వారి త్యాగాలు గుర్తు చేసుకోవాలి. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తిన వారు బీజేపీ నాయకులు. స్వాతంత్ర్యం వద్దు అని అన్న వాళ్ళు బీజేపీ వాళ్ళు. అధికారమే పరమావధిగా.. కుర్చీ కోసం విచ్చినకారణమైన విధంగా పాలిస్తున్నారు. పెద్దల కోసం.. పేదల నడ్డి విరుస్తున్నారు. డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెత్తందారుల కోసం పాలన చేస్తున్నారు. గాడ్సే వారసులు చేయకూడని విధంగా నేడు చేస్తున్నారు. విపరీతంగా ఓట్ల దొంగ తనం జరిగిందని రాహుల్ గాంధీ నిరూపించారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఉన్న ఓట్ల ను తొలగించారు. సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసింది. మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మనం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో అర్థం చేసుకోవాలి. ఒక సింగల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు ఎలా ఉంటాయి. రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. భారత్ జోడో యాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్ దక్కాలని డిమాండ్ చేస్తున్నారు. కుల గణన చేసి బీసీ బిల్లు తీసుకురావడం తో సీఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధి నిరూపించుకున్నారు. సన్న బియ్యం చరిత్రాత్మకం. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పదేళ్లు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నాం.. ప్రజల కళ్లలో ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన అర్థం అవుతుంది. అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం,పార్టీ ముందుకు వెళ్తుంది. బీద ప్రజల శ్రేయస్సు కోసం సంక్షేమం అందుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ను తీర్చి దిద్దటమే కాంగ్రెస్ లక్ష్యం అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మాది ప్రజా ప్రభుత్వం



● ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలి ● అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ.. ఇది నిరంతర ప్రక్రియ ● నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ● రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం ● ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ● రైతు రుణమాఫీ పూర్తి చేశాం ● రాజీవ్ ఆరోగ్య శ్రీ నీ రూ.5 నుంచి రూ. 10 లక్షలకు పెంపు
● సిద్దిపేటలో జాతీయ జెండా ఎగురవేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన మంత్రి పొన్నం. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి,పోలీస్ కమిషనర్ అనురాధ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రజా పాలన ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుంది.. ఇది నిరంతర ప్రక్రియ..కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగింది. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం..ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం.. రైతు రుణమాఫీ పూర్తి చేశాం. రాజీవ్ ఆరోగ్య శ్రీ నీ 5 - 10 పక్షాలకు పెంచుకున్నాం.. అదనపు చికిత్స లు యాడ్ చేశాం. ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుంది. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సన్న వడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నాం. ఈ నెల లో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటున్నాం. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని ఆర్జించాలి. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.. సోలార్ ,బస్సులు ,ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగ మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తుంది. వన మహోత్సవంలో బాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెలా కార్యక్రమాలు చేపడుతున్నాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయి

జిల్లాను రోడ్లు ,మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామగా ముందుచుతాం. వైద్య శాఖ తరువున పల్లె దవాఖాన లు ,బస్తీ దవాఖాన లు ద్వారా చికిత్స అందిస్తున్నాం. హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నాం. ఏఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుంది. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నాం. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకున్నాం..నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. మహిళా ,శిశు సంక్షేమ శాఖ ల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సఖి కేంద్రాలు ,చేనేత ,జౌళి కేంద్రాలు చేనేత లకు ప్రభుత్వం అండగా ఉంటూ చేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. పట్టణ పేదరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట ,గజ్వేల్,హుస్నాబాద్ , దుబ్బాక అనేక ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత ,5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకున్నాం. గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలి..ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలి. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండేల ప్రభుత్వం సంకల్పం తీసుకుంది.తెలంగాణ భవిషత్ బాగుండాలి అంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలి అని మంత్రి పొన్నం తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

● ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది
● పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
● అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత



నారాయణపేట : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య యువజన క్రీడా సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో మంత్రి వాకిట శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్ లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలను అందించారు. అలాగే పోలీసులకు ఉత్తమ, సేవ పథకాలను అందజేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. జిల్లాను, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్లు ఎస్. శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్డిఓ రామచందర్, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

● సీఎం చేతుల మీదుగా కార్యక్రమం ● నియోజకవర్గాల్లో కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు



హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా పూర్తి చేయడానికి అధికారుల ప్రయత్నాలు : రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండింగ్ అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి.

లబ్ధిదారులు అన్ని విషయాలు తెలుసుకునేలా వెబ్సైట్ : మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో తెలుసుకునేలా వెబ్సైట్లో అప్డేట్ చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉంటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు.

బిల్లులు జమ కాకపోవడానికి పలు కారణాలు : పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా? అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్యాక్టివ్గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్సైట్లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండింగులో ఉంది? ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు? వంటి వివరాలు ఆన్లైన్లో సులువుగా తెలిసిపోతుంది. బిల్లు ఏ కారణంతో బిల్లు నిలిచిపోయిందన్న విషయాన్ని లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా తాను ఉన్నచోటు నుంచే స్వయంగా తెలుసుకొని లోపాలను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉంది.

## కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు..

### జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు




హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి పార్టీలోనూ ఒకరు, ఇద్దరు కోవర్టులు ఉంటారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కూడా బీజేపీ కోవర్టులు ఉన్నారన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్యాకేజీ ఇస్తామంటే స్క్రిప్ట్ చదువుతూ ఉంటారని ఆరోపించారు. రాజకీయాల్లో కోవర్ట్ వ్యూహం ఎప్పటి నుంచో ఉందన్నారు జగ్గారెడ్డి. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి గత కొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తుండటం తెలిసిందే.

### ఎమ్మెల్సీ కవిత విదేశీ పర్యటనకు

## కోర్టు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరో ఊరట దక్కింది. కవిత విదేశాలకు వెళ్లేందుకు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతేడాది మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితను ఆమె ఇంట్లోనే మార్చి 15న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసులో భాగంగా ఐదు నెలల జైలు శిక్ష అనంతరం కవితకు షరతులమీద బెయిల్ మంజూరైంది. ఆ సమయంలో కవిత తన పాస్పోర్టును రౌస్ అవెన్యూ కోర్టులో అందించారు.

తాజాగా, గ్రాడ్యుయేషన్ నిమిత్తం తన చిన్న కుమారుడు ఆర్యను కాలేజీలో చేర్పించేందుకు అమెరికా వెళ్లాల్సి ఉంది. ఇందులో భాగంగా తాను అమెరికాకు వెళ్లేందుకు అనుమతి కావాలంటూ కవిత.. రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు సైతం పాస్పోర్టును విడుదల చేసింది. దీంతో కవిత ఇవాళ అమెరికాకు వెళ్లనున్నారు. 15రోజుల పర్యటన అనంతరం సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్కు తిరిగి రానున్నారు. ఇక అమెరికా పర్యటనకు ముందు కవిత..తన తండ్రి కేసీఆర్ను కలవనున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఎర్రవల్లి ఫామ్ హౌస్కు కవితతో పాటు చిన్న కుమారుడు ఆర్య సైతం వెళ్లనున్నారు. కేసీఆర్ ఆశీర్వాదం తీసుకోనున్నారు. అనంతరం, శనివారం ఉదయం అమెరికాకు బయల్దేరనున్నారు.

# అపోహలు, అనుమానాలను దాటుకుని రాష్ట్ర అభివృద్ధి



### హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 15: క్రెడయ్ నిర్వహిస్తోన్న హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. అపోహలు, అనుమానాలను దాటుకుకుని రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని సీఎం చెప్పారు. అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానని సీఎం తెలిపారు. ప్రభుత్వం పాలసీ, కన్స్ట్రక్షన్ రెండూ.. రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి అని సీఎం అన్నారు.

పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం అనుమానాలు, అపోహలకు తావిస్తుంది. పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?' అని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని క్రెడయ్ నిర్వాహకుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి.. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు. సమాజ శ్రేయస్సు కోసమే నేను ఆలోచిస్తా..అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు.' సీఎం క్లారిటీ ఇచ్చారు.

అన్వితా గ్రూప్ స్టాల్ ను సందర్శించిన రేవంత్ : హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో క్రెడాయ్ ప్రాపర్టీ షోలో అన్వితా గ్రూప్ స్టాల్ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. తొలుత ప్రాపర్టీ షోను ప్రారంభించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో స్థిరాస్తి రంగం అభివృద్ధికి సహకరిస్తామన్నారు. అన్వితా గ్రూప్ సీఎండీ బొప్పన అచ్యుత రావు ముఖ్యమంత్రిని తమ స్టాల్ కు ఆహ్వానించి, సంస్థ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వివరాలు వివరించారు. నాణ్యత, అంకితభావంతో పనిచేస్తున్న అన్విత గ్రూప్ ను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆగస్టు 15 నుంచి 17 వరకు కొనసాగుతుంది. 70కిపైగా ప్రతిష్టాత్మక డెవలపర్లు రూపొందించిన రేరా ఆమోదం పొందిన నివాస, వాణిజ్య ప్రాజెక్టులు ప్రదర్శనలో ఉంటాయి. ఈ కార్యక్రమంలో అన్వితా డైరెక్టర్లు బొప్పన నాగభూషణం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లే

● తప్పకుండా క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలి
● మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, : అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తున్నాయని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మనం టెస్ట్ చేసుకుంటే తప్ప బయటపడే ప్రసక్తి లేదు కాబట్టి మనం తప్పకుండా ఈ క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఉప్పల్లోని బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ నిర్వహించిన క్యాన్సర్ పై అవగాహన, ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. నేను హెల్త్ మినిస్టర్గా ఉన్నప్పుడు కరోనా టైమ్ కాబట్టి సంపూర్ణంగా పని చేసే అవకాశం లేకపోయిందని తెలిపారు. ఎంఎన్జే, నిమ్స్ హాస్పిటల్స్లో లేటెస్ట్ పరికరాలను తీసుకొచ్చి పెట్టామని, సీఎస్ఆర్ ఫండ్ కింద రూ. 40 కోట్లతో కొత్త హాస్పిటల్ కట్టించామని గుర్తుకుచేశారు.నేను ఎంపీ అయిన తర్వాత సీఎస్ఆర్ ఫండ్ కింద కోటి రూపాయలు వస్తే వాటితో నాలుగు స్క్రీనింగ్ మిషన్లు తీసుకున్నట్లు వివరించారు. అనేక రకాల శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణలు వచ్చాయి కాబట్టి చిన్న మిషన్తో కూడా కాన్సర్ను గుర్తించవచ్చని, ఈ మధ్య కాలంలో కిడ్నీ, లంగ్, మౌత్ క్యాన్సర్లు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. కాన్సర్ కు చిన్న పెద్ద తేడా లేదన్నారు. ఉన్నోళ్లకు వచ్చిన గుడిసెల్లో వారికి వచ్చిన అదే ఖర్చు అవుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ మధ్య కాలంలో మహిళలకు సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ కాన్సర్ ఇంకా రకరకాల క్యాన్సర్ ఎక్కువ మందిలో చూస్తున్నట్లు తెలిపారు.నేడు కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకునే వాళ్ళు మహిళలు మాత్రమే, ఆ మహిళలు కుటుంబంలో లేకపోతే అందకారంగా మారే ఆస్కారం ఉందన్నారు. బసవతారకం ఇన్స్టిట్యూట్ వాళ్ళు చేసేదే కాక ప్రభుత్వాలు కూడా పట్టించుకోవాలని కోరారు.



## కమ్యూనిస్టుల ముసుగులో

# కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం

● మార్వాడీ గో బ్యాక్.... హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర ● పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు? ● రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాలు చేస్తాం ● ఓట్ల చోరీకి, బీజేపీకి ఏం సంబంధం? ● ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా?● కేంద్రంలో బీజేపీకి 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? ● కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను సృష్టించారు. జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ నుండి ఎందుకు వెళ్లిపోవాలి?అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయని అన్నారు. హిందూ కుల వృత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వృత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో బీజేపీ సెంట్రల్ జిల్లా శాఖ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.... మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం. 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా పేరుతో ర్యాలీలను ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో కాంగ్రెస్ మూర్ఖత్వ పాలనలో జాతీయ జెండా పండుగను కూడా నిర్వహించుకోలేకపోయాం. జాతీయ జెండా పండుగను కొందరికే పరిమితం చేశారు. నరేంద్రమోదీ వచ్చాక ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరేసేలా చర్యలు తీసుకున్నారు. వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాలు, కోట్లాది మంది పోరాటాలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. నరేంద్రమోదీ పాలనలో అనేక మార్పులు వచ్చాయి. ఇకపై చరిత్ర చెప్పుకోవాలంటే నరేంద్రమోదీకి ముందు, ఆ తరువాత పాలన అంటూ చెప్పుకునే పరిస్థితి వచ్చింది. 370 ఆర్టికల్ రద్దుతో శ్యామాప్రసాద్ కలలను సాకారం చేశారు. కాశ్మీర్ పై జాతీయ జెండాను ఎగరేయగలుగుతున్నామంటే కొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్లు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు. కొంత మంది మాదిరిగా తెలంగాణను దోచుకోలేదు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించాలి. ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుంది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉండకూడదని అంటున్నారా? సిగ్గుండాలే. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాతబస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు? మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వృత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం. ఓట్లను తొలగించేది, చేర్పించేది ఎన్నికల సంఘం పని. ఓట్లకు బీజేపీకి సంబంధం ఏముంది? ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధ సంస్థ. నిజంగా ఓట్ల చోరీ మా చేతుల్లో ఉంటే మాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అన్నీ సీట్లలో గెలిచేవాళ్లం కదా? తెలంగాణ, కర్నాటకలో బీజేపీయే అధికారంలోకి వచ్చేది కదా? నేనడుగుతున్నా తెలంగాణలో ఓట్ల చోరీ చేసే కాంగ్రెస్ గెలిచిందా? ఓట్ల చోరీ చేసే కర్నాటకలో గెలిచిందా? ఓట్ల చోరీ చేసే ఇండీ కూటమి 230 ఎంపీ సీట్లను గెలుచుకుందా? మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే ఓట్ల చోరీ జరిగినట్లా? వాళ్లు చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా? ఇదేం పద్ధతి? అంతెందుకు... పాతబస్తీలో అడ్డగోలుగా దొంగ ఓట్లున్నాయని అనేక ఆందోళనలు చేస్తున్నారు. ఒక్క ఇంటిలో 300 ఓట్లున్నాయి? వాటిని తీసేయాలా? వద్దా? కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. వాటిని మీరు ఎందుకు తొలగించాలని ఎందుకు ఈసీకి చెప్పడం లేదు? 60 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంది. 11 ఏళ్లపాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేకపోతోంది. ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోంది. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారింది. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నా.

# నేడు ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

### 5252వ జన్మాష్టమి సందర్భంగా 5252 నైవేద్యాలు సమర్పణ



శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలను ఆగస్టు 16న టెల్లాపూర్లోని విస్తారమైన పిఎంజి ఫార్మ్స్లో ఇస్కాన్ ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదికను వృాఎందావనాన్ని తలపించేలా వివిధ లీలా స్థలులతో అలంకరిస్తారు. శ్రీకృష్ణుడి 5252వ అవతార దినోత్సవం సందర్భంగా 5252 నైవేద్యాలు సమర్పించబడతాయి. భక్తులు సాత్విక నైవేద్యాలు తయారు చేసి తీసుకువచ్చి సమర్పించవచ్చు. ప్రతిగా మహా ప్రసాదం అందజేయబడుతుంది.మధ్యాహ్నం 2 గంటలకు పిల్లల పోటీలు పాట, నృత్యం, కలరింగ్, ఫ్యాన్సీ డ్రెస్, శ్లోక పఠనం తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 5:30కు సాంస్కృతిక ప్రదర్శనలు, రాత్రి 8 గంటలకు కథా-కీర్తన, రాత్రి 9 గంటలకు మహాభిషేకం జరుగుతుంది. రాత్రి 10 గంటలకు ప్రత్యేక దర్శనం, రాత్రి 12 గంటలకు అందరికీ మహా ప్రసాదం అందజేయబడుతుంది. ప్రవేశం ఉచితం. వర్షం వల్ల అంతరాయం లేకుండా వాలెట్ పార్కింగ్, పలు టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

# ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు!

● మహబూబ్ నగర్‌లో జెండా ఆవిష్కరణలో ఆసక్తికర సన్నివేశం
● మంత్రి హెూదాలో జూపల్లి, ఎంపీ హెూదాలో డీకే అరుణ హాజరు



మహబూబ్ నగర్ : 2025 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు కలిశారు. పర్యాటక, సాంస్కృఎతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృఎష్ణారావు.. బీజేపీ ఎంపీ డీకే అరుణలు ఒకే వేదికపై కనిపించారు. గతంలో ఈ ఇద్దరూ కాంగ్రెస్ కేబినెట్లో మంత్రులుగా పనిచేశారు. జెండా ఆవిష్కరణ, ప్రోటోకాల్ విషయంలో పలు సందర్భాల్లో ఇద్దరి మధ్య వివాదాలు చెలరేగాయి. మంత్రి హోదాలో జూపల్లి మహబూబ్ నగర్లో జెండా ఆవిష్కరణ చేయగా.. ఎంపీ హోదాలో డీకే అరుణ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. జూపల్లి కృఎష్ణారావు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు. కొల్లాపూర్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. ప్రస్తుతం (2023 డిసెంబర్ 7) నుంచి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకురాలు. గద్వాల నియోజకవర్గం నుంచి 2004 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వచించారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది జిల్లా తరవున రాష్ట్ర మంత్రివర్గంలో చోటుపొందిన తొలి మహిళా నేతగా నిలిచారు. ప్రస్తుతం 2024లో మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నారు. పునర్వ్యవస్థీకరణకు ముందు ఇద్దరూ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారే.

# చర్లపల్లి నుంచి వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగింపు

### వివరాలు వెల్లడించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు



సికింద్రాబాద్ : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో అభివృఎద్ధి పనుల కారణంగా పలు రైళ్లను చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ నుంచి నడుపుతున్నారు. అయితే వీటిలో పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీ దృఎష్ట్యా వీటిని నడుపుతున్నారు. దీనిలో భాగంగా చర్లపల్లి నుంచి నడిచే పలు వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగించినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిలో ముఖ్యంగా చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వరకు వెళ్లే రైలు కూడా ఉంది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృఎద్ధి పనుల వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా.. కొన్ని రైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ఈ క్రమంలో.. ప్రయాణికుల రద్దీని దృఎష్టిలో ఉంచుకుని.. చర్లపల్లి, నాందేడ్ మధ్య నడిచే కొన్ని వీక్లీ ఎక్స్ప్రెస్ రైళ్లను పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొడిగింపుతో పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీని ఎదుర్కోవచ్చని రైల్వే శాఖ భావిస్తోంది.

రైళ్ల పొడిగింపు వివరాలు..

చర్లపల్లి-కాకినాడ టౌన్ (07031) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. అంటే ఆగస్టు 15, ఆగస్టు 22 శుక్రవారాల్లో ఈ ట్రైన్ నడుస్తుంది. కాకినాడ టౌన్-చర్లపల్లి (07032) ప్రత్యేక రైలు సెప్టెంబర్ 31వ తేదీ వరకు ప్రతి ఆదివారం నడుస్తుంది. అంటే ఆగస్టు 17, 24, 31 తేదీల్లో ఈ ట్రైన్ సర్వీస్ నడుస్తుంది. నాందేడ్-తిరుపతి (07015) ప్రత్యేక రైలు 2026 మార్చి 28 వరకు ప్రతి శనివారం నడుస్తుంది. తిరుపతి-నాందేడ్ (07016) ప్రత్యేక రైలు 2026 మార్చి 29 వరకు ప్రతి ఆదివారం నడుస్తుంది.

ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పరిష్కారాలు..

అమృఎత్ భారత్ పథకం కింద సికింద్రాబాద్ స్టేషన్లో అభివృఎద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి వస్తుంది. అయితే ఈ పనుల కారణంగా, కొన్ని రైళ్లను నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి వంటి స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. ఈ తాత్కాలిక మార్పు వల్ల ప్రయాణికులు ముఖ్యంగా చర్లపల్లికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చర్లపల్లి స్టేషన్కు సరైన పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సౌకర్యాలు లేకపోవడం, ఆటోలు, క్యాబ్లకు ఎక్కువ డబ్బులు చెల్లించాల్సి రావడం వంటి సమస్యలు ప్రయాణికులను వేధిస్తున్నాయి. రైలు టికెట్ ధర కంటే స్టేషన్కు చేరుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యలను తగ్గించడానికి.. అధికారులు చర్లపల్లి స్టేషన్కు బస్సు సౌకర్యాలను పెంచాలని.. ఆటోలకు, క్యాబ్లకు ఒక నిర్దిష్టమైన ఛార్జీలను నిర్ణయించాలని ప్రజలు కోరుతున్నారు. సికింద్రాబాద్ స్టేషన్లో పనులు త్వరలో పూర్తవుతాయని, ఆ తర్వాత కొన్ని రైళ్లు యథావిధిగా నడుస్తాయని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ లోపు ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సృష్టి కేసు మరువకముందే మరో అక్రమ సరోగసీ కేసు

### తల్లీకొడుకులను అరెస్ట్ చేసిన పేట్ బషీర్ బాద్ పోలీసులు



హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ కేసు మరవకముందే హైదరాబాద్ పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రం గుట్టు రట్టయింది. అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ నేపథ్యంలోనే తల్లి కొడుకులు నిర్వహిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రంపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఒకేసారి దాడులు నిర్వహించారు. ఎపికి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్రెడ్డిని అరెస్టు చేశారు. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్గా ఒప్పందాలు చేసి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. లక్ష్మి రెడ్డికి ఎగ్ డోనర్, సరోగసీ మదర్ అనుభవం ఉంది అని పోలీసులు తెలిపారు. . లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.2024లో ఆమెపై సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రి ప్రొడక్టివిటీ టెక్నాలజీ యాక్ట్ క్రింద కేసులు నమోదయ్యాయి.ఈ కేసులో ఆమె కోర్టు విచారణ ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్ర పోలీసులు ఆమెపై కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు.తల్లి కొడుకులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే హైదరాబాద్ పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహిస్తున్నారని పోలీసులు తెలిపారు. నరేందర్ రెడ్డి జెఎన్ టియులో కెమికల్ ఇంజినీర్ చదివాడు. అమ్మకు తోడుగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ అక్రమ వ్యాపారంలో దిగాడు.తల్లి కొడుకుల నుంచి ఆరు లక్షల 47 వేల రూపాయలను, లెనోవో ల్యాప్ ట్యాప్,ఐదు స్మార్ట్ ఫోన్లు, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లను, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజక్షన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ప్రతీ టౌన్‌లో మహిళా మార్ట్‌లు కూడా ఏర్పాటు

● అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● ఇప్పటికే ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం
● రాష్ట్రంలోని మహిళల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు పలు పథకాలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. స్వయం సహాయక బృాఎందాలకు రూ. లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కోటి మంది మహిళలను బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి మిషన్-2025 ను ప్రారంభించారు. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల కోసం నాలుగు ఎకరాల భూమి కేటాయించారు. అలాగే.. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు మహిళా మార్టు కూడా ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగా.. వారి ఆర్థిక స్వావలంబన కోసం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని మహిళల సమగ్ర అభివృఎద్ధి లక్ష్యంగా ప్రతి టౌన్లో మహిళా మార్ట్ లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ప్రారంభమైన తొలి మహిళా మార్ట్ విజయవంతం కావడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు విక్రయ వేదికగా ఈ మార్టు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఖమ్మంలో ఇటీవల ప్రారంభమైన మహిళా మార్ట్ కేవలం ఒక వ్యాపార కేంద్రం మాత్రమే కాదు.. మహిళల కష్టానికి, నైపుణ్యానికి ఒక నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ స్థానికంగా మహిళలు తయారు చేసిన చేతివృఎత్తుల వస్తువులు, ఆహార పదార్థాలు, ఇతర ఉత్పత్తులు మంచి ఆదరణ పొందుతున్నాయి. ఈ మార్ట్ విజయవంతంగా నడుస్తున్న విషయం సీఎం రేవంత్ రెడ్డి దృఎష్టికి రావడంతో.. ఆయన తన ఎక్స్ ఖాతాలో ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రజా ప్రభుత్వ సంకల్పం... అధికారుల కార్యచరణ... ఆడబిడ్డల ఆచరణకు... ప్రతిరూపం ఖమ్మంలో... దిగ్విజయంగా నడుస్తోన్న... ఈ 'మహిళామార్ట్' అంటూ ఆయన చేసిన పోస్టు చేశారు. ఈ స్ఫూర్తితోనే రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లోనూ ఇలాంటి మార్టు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆగి ఉన్నలారీని బస్సు ఢీ

● మహబూబ్ నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం ● ముగ్గురు ప్రయాణికులు దుర్మరణం



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. 44వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదం సంభవించింది. జడ్చర్ల మాచారం ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఆగి ఉన్న లారీని ప్రయివేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. బస్సు డ్రైవర్ బ్రేకులు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వేగంగా రావడం వల్లే బస్సు డ్రైవర్ బస్సును అదుపులో తేలేకపోయాడు. డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు మహిళలు స్పాట్ లో నే చనిపోయారు. హైదరాద్ కూకట్ పల్లికి చెందిన అత్తా కోడళ్లు ప్రమాదంలో మృఎతి చెందారు. కడపలో పెళ్లి వేడుకలో పాల్గొని వస్తుండగా ప్రమాదం సంభవించింది. ప్రయాణం చేస్తున్న 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణిస్తున్నారు.

వేగం ఎక్కువగా ఉండటంతో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జయ్యింది.అతివేగం ప్రధాన కారణం రోడ్డు ప్రమాదాలకు అతివేగం ఒక ప్రధాన కారణం అని నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఇటీవలె వెల్లడించింది. అధిక వేగం వల్ల ప్రమాదాలను నివారించడం డ్రైవర్ వల్ల కాదు అని కౌన్సిల్ తేల్చింది. ఎందుకంటే వాహనం ఆపే దూరం తక్కువగా ఉండటంతో ప్రమాదం సంభవించి తీరుతుందని కౌన్సిల్ పేర్కొంది.2023లో జరిగిన మొత్తం రోడ్డు ప్రమాదాల్లో 29% అతివేగం కారణంగానే వాటిల్లాయి అని కౌన్సిల్ పేర్కొంది. దీని వలన 11,775 మంది మృఎత్యువాత పడ్డారు. సగటున ప్రతీరోజు 32 మందికి పైగా మరణించారు.

# బీఆర్‌ఎస్‌కు సహకరించని ప్రకృతి

● ఐదురోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షం ● వర్షభయంతో 14న బీసీ రిజర్వేషన్లపై భారీ బహిరంగసభ మళ్లీ వాయిదా
● 14, 15 తేదీలలో ఉదయం పూట కనిపించని వర్షం ● సభను మళ్ళీ ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపై పార్టీలో మల్లగుల్లాలు



హైదరాబాద్ : క్షేత్రస్థాయిలో జరుగుతున్నది చూస్తుంటే అందరిలోను ఇదే అనుమానం పెరిగిపోతోంది. విషయం ఏమిటంటే 14, 15 తేదీలు అంటే గురువారం, శుక్రవారం ఒక్క వానచినుకు కూడా పడలేదు. అంతకుముందు ఐదురోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి ఏమైందో ఏమో సడెన్ గా రెండురోజులు అసలు వర్షం జాడేలేదు. వర్షం పడకపోవటానికి, బీఆర్ఎస్ కు సంబంధం ఏమిటి ? ఏమిటంటే, 14వ తేదీన బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై భారీ బహిరంగసభను నిర్వహించాలని బీఆర్ఎస్ అనుకున్నది. అంతకుముందు 8వ తేదీనే జరగాల్సిన బహిరంగసభ వివిధ కారణాలతో 14వ తేదీకి వాయిదాపడింది. ఒకసారి వాయిదాపడింది కాబట్టి రెండోసారి తప్పక నిర్వహించాల్సిందే అని పార్టీలోని బీసీనేతలు గట్టిగా అనుకున్నారు. బహిరంగసభకు వేదికగా కరీంనగర్ పట్టణాన్ని ఎంచుకున్నారు. ఎందుకంటే కరీంనగర్ లో బీసీల జనాభా ఎక్కువగా ఉంది. కరీంనగరే కాదు పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో కూడా బీసీల జనాభా గణనీయంగా ఉంది. కాబట్టి ఈరెండుజిల్లాల నుండి బహిరంగసభకు జనసమీకరణ తేలికగా ఉంటుందని అనుకున్నారు. అన్నీ కోణాల్లోను ఆలోచించుకుని 14వ తేదీన బహిరంగసభ జరుగుతుందని ప్రకటించారు. సభకు ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. జనసమీకరణ బాధ్యత మాజీమంత్రి కరీంనగర్ ఎంఎల్ఏ గంగులకమలాకర్ మీద మోపినట్లు సమాచారం.ఏర్పాట్లు మొదలైన తర్వాత సడెన్ గా వాతావరణ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది. అదేమిటంటే తెలంగాణ వ్యాప్తంగా ఐదురోజులు భారీవర్షాలని 10వ తేదీన ప్రకటించింది. ప్రకటనకు తగ్గట్లే తెలంగాణ వ్యాప్తంగా వరుసగా మూడురోజులు భారీవర్షాలు కురిశాయి. క్లౌడ్ బరెస్ట్ పద్ధతిలో కుంభవృఎష్టి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీవర్షాలను చూసిన తర్వాత బీఆర్ఎస్ లోని బీసీ నేతలు సమావేశమై బహిరంగసభను వాయిదావేస్తున్నట్లు ప్రకటించారు. భారీవర్షాల కారణంగా బహిరంగసభ నిర్వహణ కష్టంకాబట్టి సభను వాయిదా వేస్తున్నట్లు నేతలు ప్రకటించారు. సభను మళ్ళీ ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని మాత్రం ప్రకటించలేదు.అయితే నేతలు బహిరంగసభను వాయిదావేస్తున్నట్లు ప్రకటించిన దగ్గర నుండి వానలు పడటం ఆగిపోయాయి. సభను నిర్వహించాలని అనుకున్న 14వ తేదీన ఒక్క చినుకు కూడా పడలేదు. 15వ తేదీన కూడా వర్షపు జాడే కనబడలేదు. దాంతో బీఆర్ఎస్ బీసీ నేతల్లో ఒక్కసారిగా నిరాశ కమ్ముకునేసింది. వర్షాలను నమ్ముకుని సభను వాయిదా వేసుకుంటే రెండురోజులుగా ఒక్క చినుకు కూడా పడకపోవటం ఆశ్చర్యంగా ఉంది. ఇందుకనే వర్షాలు కూడా బీఆర్ఎస్ ను ఏమార్చిందా అని జనాలు చెప్పుకుంటున్నారు.

# నేను జాతీయ జెండా ఎగురవేయను..

● మొయినాబాద్ చిలుకూరు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొండిపట్టు
● పదవి నుంచి తొలగించాలంటూ స్థానికుల డిమాండ్



మొయినా బాద్ : దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా.. ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరింది. కానీ.. ఓ ప్రభుత్వ కార్యాలయంలో మాత్రం మధ్యాహ్నం పన్నెండు అయినా జెండా ఎగరలేదు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. అసలు ఏం జరిగిందంటే.. మొయినాబాద్ చిలుకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేయడానికి కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ నిరాకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ నిరాకరించారు. 12 గంటలైన మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో జెండా ఎగరవేయకపోవడంతో కమిషనర్ని గ్రామస్థులు నిలదీశారు. దీంతో కమిషనర్ ఖాజా మొయినుద్దీన్కు గ్రామస్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. జాతీయ జెండాను అవమానించడం, జెండా ఎగరవేయకపోవడంపై ఉన్నతాధికారులు స్పందించి కమిషనర్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు.

## రేర్ ఎర్త్ మినరల్స్ లో భారత్ ఇంకా ఎందుకు వెనుకబడింది?

79 ఏళ్ళ స్వాతంత్ర్యం లోకి భారత్ ప్రవేశించింది. ఈ కాలంలో భారత్ ఎన్నో రంగాల్లో తన ముద్ర వేసింది. అంతరిక్షంలోకి ఉపగ్రహాలు పంపింది, అణు శక్తిని సొంతం చేసుకుంది, ఐటీ రంగంలో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. కానీ ఒక రంగంలో మాత్రం ఇంకా గమ్యం చేరలేదు.ఆ గమ్యమే రేర్ ఎర్త్ మినరల్స్ . ఇవి చిన్న ఖనిజాలైనా, కానీ శక్తి మాత్రం చాలా మహా పెద్దది. మన ఫోన్లు, ఎలక్ట్రిక్ కార్లు, యుద్ధ విమానాలు, ఉపగ్రహాలు బీవంటివన్నీ వీటిపైనే ఆధారపడి ఉంటాయి. ఈ ఆధునిక టెక్నాలజీ లేకుండా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేం. మన దగ్గర ఈ ఖనిజాలు ఉన్నాయి. కేరళ తీరప్రాంత ఇసుకల్లో, ఒడిశా, తమిళనాడు తీరాల్లో ఇవి లభిస్తాయి. కానీ వాటిని తీయడం, శుద్ధి చేయ డం, ప్రపంచ మార్కెట్లో అమ్మడం లో మనం ఇంకా వెనుకబడి ఉన్నాం. ఇదే సమయంలో, చైనా 40 ఏళ్ల క్రితమే దీన్ని అవకాశంగా చూసి, మైనింగ్ నుంచి ప్రాసెసింగ్ వరకు మొత్తం వ్యవస్థను శాసిస్తోంది. నేడు ప్రపంచంలో రేర్ ఎర్త్ ప్రాసెసింగ్లో 90% వాటా చైనాదే ఉంది. ఫలితంగా అమెరికా లాంటి దేశం కూడా ఈ ఖనిజాల కోసం చైనాపైనే ఆధారపడుతోంది.79 ఏళ్ల స్వాతంత్ర్యం ఉన్నా, మనం ఈ రంగంలో వెనుకబడి ఉండటం కేవలం టెక్నాలజీ లోపమే కాదు బీ దీర్ఘకాలిక వ్యూహాత్మక దృష్టి లేకపోవడం, పెట్టుబడుల కృషి, పాలసీల్లో స్థిరత్వం లేకపోవడం వల్లే. కానీ ఇప్పుడు పరిస్థితి వేరుగా ఉంది. రేర్ ఎర్త్ మినరల్స్ అనేవి కేవలం ఆర్థిక లాభం కోసం మాత్రమే కాదుబీ దేశ భద్రత, భవిష్యత్ టెక్నాలజీ నియంత్రణ కోసం కూడా కీలకం. ఇక ఆలస్యం చేయడం అంటే అవకాశాన్ని కోల్పోవడమే. రేర్ ఎర్త్ మినరల్స్ ని మొదట గుర్తించింది బ్రిటిష్ పాలన కాలంలోనే. కానీ ఆ కాలంలో బ్రిటిష్ లక్ష్యం మన వనరులను దేశ అభివృద్ధికి ఉపయోగించడం కాదు బీవాటిని ఇంగ్లాండ్కు ఎగు మతి చేసి, అక్కడ పరిశ్రమలకు ముడి సరుకుగా వినియోగించడం. మోనజైట్ అనే రేర్ ఎర్త్ ఖనిజాన్ని కేరళ తీరప్రాంత ఇసుకల్లో ఎక్కువగా ఉందని 1900ల మొదట్లోనే వారు గుర్తించారు.1980ల వరకు, మనం రేర్ ఎర్త్ మినరల్స్ ను పెద్దగా వ్యూహాత్మక వనరుగా పరిగణించలేదు. అదే సమయంలో చైనా మాత్రం దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ రంగంలో ముందుకు వెళ్లింది. వారు మైనింగ్ మాత్రమే కాకుండా, ప్రాసెసింగ్ టెక్నాలజీలో కూడా పెట్టుబడి పెట్టారు. ఫలితంగా, రేర్ ఎర్త్ రంగంలో ప్రపంచ నాయకత్వం చైనా చేతికి వెళ్ళిపోయింది. భారత్కు ఈ కాలంలో ఒక పెద్ద లోపం ఏమిటంటే , మనం పరిశోధనలో పెట్టుబడి పెట్టలేదు, ప్రైవేట్ రంగానికి ఈ రంగంలో ప్రవేశం ఇవ్వలేదు. పర్యావరణ అనుమతులు కఠినంగా ఉండడం వల్ల, ప్రాజెక్టులు ప్రారంభం కావడానికి సంవత్సరాలు పట్టాయి. ఈ కారణాల వల్ల, మనం ఉన్న వనరులను సరైన రీతిలో ఉపయోగించుకోలేకపోయాం.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారత్లో రేర్ ఎర్త్ మినరల్స్ నిల్వల పరంగా ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నాయి. అంటే వనరులు తక్కువేమీ కాదు. సమస్య ఏమిటంటే,వాటిని వాడుకునేలా తయారు చేసే టెక్నాలజీ, పెద్ద స్థాయి పరిశ్రమలు మన దగ్గర ఇంకా సరిగా లేవు.ఇప్పుడు మన దగ్గర ఈ రంగంలో పనిచేసే ప్రధాన సంస్థ ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్ ఇది కొన్ని ప్లాంట్లను నడుపుతోంది, కానీ ప్రపంచ స్థాయి డిమాండ్తో పోలిస్తే మన ఉత్పత్తి చాలా తక్కువ. ఉదాహరణకి, చైనా సంవత్సరానికి లక్షల టన్నుల రేర్ ఎర్త్ ప్రాసెస్ చేస్తుంటే, భారత్ చాలా చిన్న స్థాయిలో ప్రాసెస్ చేస్తు ఉంది.రేర్ ఎర్త్ మినరల్స్ తీయడం మాత్రమే సగం పని. అసలు కష్టం వాటిని శుద్ధి చేసి, వాడుకునేలా మార్చడంలో ఉంటుంది. ఈ ప్రాసెసింగ్ టెక్నాలజీ చాలా క్లిష్టమైనది, ఖరీదైనది. చైనా ఈ టెక్నాలజీని 40 ఏళ్ల క్రితం నుంచే అభివృద్ధి చేసుకుంది. మన దగ్గర ఈ రంగంలో పరిశోధన, అభివృద్ధి చాలా నెమ్మదిగా సాగింది.రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్, ప్రాసెసింగ్ చేయాలంటే భారీ పెట్టుబడులు అవసరం. కానీ భారత్లో ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడి చాలా తక్కువ. ప్రభుత్వ రంగమే ఎక్కువ బాధ్యత ఉండటంతో, పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఈ ఖనిజాలను తీయడం, శుద్ధి చేయడం వల్ల కొన్ని రకాల రేడియోధార్మిక వ్యర్థాలు వస్తాయి. అందుకే పర్యావరణ చట్టాలు చాలా కఠినంగా ఉంటాయి. ఇది పర్యావరణ రక్షణ కోసం అవసరమే, కానీ అనుమతులు రావడానికి సంవత్సరాలు పట్టడం వల్ల ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి.చైనా ఈ రంగంలో 30%-%40 ఏళ్ల ప్రణాళికతో ముందుకు వచ్చింది. మనం మాత్రం ఎక్కువగా తక్షణ అవసరాలను మాత్రమే చూసుకున్నాం. దీర్ఘకాలిక వ్యూహం లేకపోవడం వల్ల, మన వనరులు ఉన్నా వాటిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేకపోతున్నాం. రేర్ ఎర్త్ మినరల్స్లో థోరియం వంటి అణు ఇంధనం ఉపయోగపడే పదార్థాలు ఉండటంతో, ప్రభుత్వం ఈ రంగంలో ప్రైవేట్ కంపెనీలకు పెద్ద పాత్ర ఇవ్వడంలో జాగ్రత్తగా ఉంటుంది. దీని వల్ల పెద్ద స్థాయి పరిశ్రమలు, పోటీ, కొత్త టెక్నాలజీలు రావడం కష్టమవుతుంది.చైనా మార్కెట్ను కంట్రోల్ చేస్తోంది. వారు ధరలను తగ్గించగలరు, పెంచగలరు. మనం మాత్రం అంతర్జాతీయ సరఫరా గొలుసులో ముఖ్యమైన స్థానం సంపాదించలేకపోయాం.చైనా రేర్ ఎర్త్ మినరల్స్ను కేవలం ఒక పరిశ్రమగా చూడలేదు . దాన్ని ఒక రాజకీయ మరియు వ్యూహాత్మక ఆయుధంగా మార్చుకుంది. ఈ ఖనిజాల ప్రాసెసింగ్లో దాదాపు 90% మార్కెట్ షేర్ చైనాకి ఉంది. అంటే ప్రపంచం మొత్తానికి ఈ ఖనిజాలు కావాలంటే చైనా ద్వారానే వెళ్లాలి.అమెరికాలో కూడా రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి, కానీ వాటిని తీయడం, శుద్ధి చేయడం కంటే చైనాకు దిగుమతి చేసుకోవడం చవకగా పడుతోంది. ఫలితంగా అమెరికా పరిశ్రమలు, ముఖ్యంగా డిఫెన్స్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగం, చైనా సరఫరాపైనే ఎక్కువగా ఆధారపడి పోయాయి. చైనా ఈ మార్కెట్లో పెద్ద భాగాన్ని కంట్రోల్ చేస్తున్నందున, కావాలంటే ధరలు తగ్గించగలదు లేదా పెంచగలదు. గతంలో కొన్ని సార్లు, చైనా ఉద్దేశపూర్వకంగా ధరలు పెంచి ఇతర దేశాలను ఒత్తిడిలో పెట్టింది.. 2010లో చైనా మరియు జపాన్ మధ్య తూర్పు చైనా సముద్రంపై వివాదం వచ్చింది. ఆ సమయంలో, చైనా జపాన్కు రేర్ ఎర్త్ ఎగుమతులను తాత్కాలికంగా ఆపేసింది. దీని వల్ల జపాన్ పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. ఇది రేర్ ఎర్త్ మినరల్ను రాజకీయ ఒత్తిడికి ఎలా ఉపయోగించవచ్చో చూపించింది.ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలు, ఏఐ , డిఫెన్స్ బీ ఇవన్నీ రేర్ ఎర్థ మినరల్స్ పై ఆధారపడతాయి. చైనా ఈ రంగాల్లో ముందుండటానికి, మొదట ముడి సరుకుల సరఫరాను తన ఆధీనంలో ఉంచుకుంది. దీని వల్ల భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధిలో కూడా చైనాకి ఒక అదనపు ప్రాధాన్యం వచ్చింది.చైనా రేర్ ఎర్త్ మినరల్ను కేవలం డబ్బు కోసం మాత్రమే వాడటం లేదు. వాటిని ప్రపంచ రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా వాడుతోంది. అమెరికా, జపాన్, యూరప్ లాంటి దేశాలు ఈ ఆధారాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నా, చైనా ముందుగానే బలమైన స్థానం సంపాదించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం దాదాపు 79 ఏళ్లు అయిపోయినా, రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో మనం ఇంకా ప్రపంచ రేసులో ముందుకు రాలేకపోయాం. మన దగ్గర మంచి వనరులు ఉన్నప్పటికీ, వాటిని తీయడం, శుద్ధి చేయడం, వాటిని ప్రపంచ మార్కెట్లో పోటీ చేయగల స్థాయిలోకి మార్చడం విషయంలో మనం వెనుకబడి ఉన్నాం. చైనా, 1980ల నుంచే దీర్ఘకాల ప్రణాళికతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంది. వారు మైనింగ్, ప్రాసెసింగ్, ఎగుమతులు అన్నింటినీ సమన్వయం చేసి, నేడు రేర్ ఎర్త్ ప్రాసెసింగ్లో దాదాపు 90% మార్కెట్ షేర్ను సాధించారు. ఫలితంగా, అమెరికా, జపాన్, యూరప్ వంటి దేశాలు కూడా ఈ ఖనిజాల కోసం చైనాపైనే ఆధారపడుతున్నాయి.భారతదేశం వెనుకబడిన ప్రధాన కారణాలు స్పష్టంగా ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్ ప్రాసెసింగ్లో కావాల్సిన టెక్నాలజీ లోపం, పెద్ద పెట్టుబడుల కొరత, పర్యావరణ అనుమతుల ఆలస్యం, దీర్ఘకాల దృష్టి లేకపోవడం, మరియు ప్రైవేట్ రంగానికి పరిమిత అవకాశం ఇవ్వడం వంటి కారణాల వల్ల మన సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోలేకపోయాం. 79 ఏళ్ల స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ, ఈ సమస్యలను సరిగా పరిష్కరించలేకపోవడం వల్ల, మన దేశం రేర్ ఎర్త్ రంగంలో ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధంగా లేదు. అయితే, ఇప్పుడు పరిస్థితి మార్చడానికి సమయం వచ్చింది. రేర్ ఎర్త్ మినరల్స్ కేవలం ఆర్థిక లాభం కోసం మాత్రమే కాక, దేశ భద్రత, భవిష్యత్ టెక్నాలజీపై ఆధిపత్యం కోసం కూడా అత్యంత కీలకమైనవి. భారత్కి ఇప్పుడు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు రావడం తప్పనిసరి. ఇది వనరులను సమర్థంగా ఉపయోగించడం, పరిశ్రమలను అభివృద్ధి చేయడం, ప్రాసెసింగ్ మరియు రీసైక్లింగ్ టెక్నాలజీలలో నైపుణ్యం పొందడం, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా టెక్నాలజీ ట్రాన్ ఫర్ మరియు మార్కెట్ విస్తరణ సాధించడం వంటి అంశాల ద్వారా ఈ పురోగతి సాధించవచ్చు. భవిష్యత్తులో నిపుణుల శిక్షణ, పెట్టుబడుల ఆకర్షణ, పర్యావరణ రక్షణ వంటి అంశాలను సక్రమంగా అమలు చేస్తే, భారత్ రేర్ ఎర్త్ మినరల్స్లో స్వావలంబన సాధించవచ్చు. ఇది కేవలం ఆర్థిక లాభం మాత్రమే కాదు, దేశానికి ప్రపంచ స్థాయిలో స్థిరమైన ప్రభావాన్ని సాధించడానికి కూడా ప్రధానంగా మారుతుంది. రేర్ ఎర్త్ మినరల్ను సరిగా వినియోగించడం ద్వారా భారత్, చైనాతో పోటీ చేసి, భవిష్యత్ టెక్నాలజీ ప్రపంచంలో తన స్థానాన్ని బలపరిచే అవకాశం కలిగి ఉంటుంది.

# స్వావలంబన దిశలో భారత్

**● దేశ భవిష్యత్తు, సాంకేతికత, రక్షణ, ఆర్థికత, విద్యుత్ ల పైనే ● భారత యువత, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, రైతులు, సైనికులు అంతా భాగస్వాములే ● 2025 చివరికి దేశీయంగా సెమీకండక్టర్ చిప్స్ తయారీ చేయాలన్నదే లక్ష్యం ● అంతరిక్ష రంగంలో అద్భుత పరిశోధనలు స్వదేశీ ఉపగ్రహాలు , అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ● దేశీయ పరిశ్రమలు పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించాల్సిన అవసరం**

తేజస్విని
హైదరాబాద్

భారత దేశం 79 సంవత్సరాల స్వాతంత్ర్యం లోకి అడుగుపెట్టింది. స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోడీ 12వ సారి దేశ ప్రజలని ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో ప్రధానంగా దేశ భవిష్యత్తు, సాంకేతికత, రక్షణ, ఆర్థికత, విద్యుత్ మరియు స్వావలంబనపై చర్చించారు. ఆపరేషన్ సింధూర్, ఆత్మనిర్భర్ భారత్, సెమీకండక్టర్ చిప్స్, నేషనల్ డీప్ వాటర్ ఆస్పిరేషన్ మిషన్, స్వదేశీ ఉపగ్రహాలు, ఫైటర్ జెట్ ఇంజిన్లు, రైతులకు స్వదేశీ ఫర్టిలైజర్లు వంటి అంశాలను ప్రస్తావించారు. భారత యువత, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, రైతులు, సైనికులుప్రతి ఒక్కరికి స్వావలంబన, ఆవిష్కరణ, నూతన ఆలోచనల ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని, "మీ ఆలోచన భారత భవిష్యత్తును మార్చవచ్చు" అని ప్రధాని మోడీ యువతను ప్రోత్సహించారు. ప్రధాని ప్రసంగంలో దేశానికి సంబంధించిన ప్రతి అంశం ఉంది. ఈ ప్రసంగంలోనే దేశం సాధించినవి,సాధించాల్సినవి ఉన్నాయి.



**సాంకేతికత:** ప్రధాని మోడీ చెప్పినట్లుగా, 2025 చివరికి దేశీయంగా సెమీకం డక్టర్ చిప్స్ తయారీ చేయాలన్న లక్ష్యం ఉంది. ఇది భారత సాంకేతిక పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే దిశలో ఒక కీలక అడుగు. కోవిడ్-19 సమయంలో స్వదేశీ టీకా రూపొందించడం దేశీయ పరిశ్రమకు మరియు సాంకేతికతకు గొప్ప విజయంగా నిలిచింది. దేశీయ టీకా రూపకల్పన ద్వారా లక్షలాది ప్రాణాలు రక్షించబడ్డాయి, ఇది పరిశోధనలో స్వీయ ఆధారితతను నిరూపిస్తుంది. అంతరిక్ష రంగంలో, స్వదేశీ ఉపగ్రహాలు మరియు అంతరిక్ష స్థానం అభివృద్ధి ప్రాజెక్టులు భారత్ ను అంతరిక్ష పరిశోధనలో స్వీయ ఆధారిత దేశంగా మారుస్తాయి. యువత ఆలోచనలు, ఆవిష్కరణలు ఈ రంగంలో వేగవంతమైన అభివృద్ధిని సాధించడానికి ముఖ్యంగా సహకరిస్తాయి. భారత సాంకేతిక పరిశ్రమలో పరిశోధనలు, విద్యాసంస్థలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తు పునర్వినియోగ శక్తి, గ్రీన్ టెక్నాలజీ, ఆర్థిక స్వావలంబనలో కీలకంగా మారుతుంది.

**రక్షణ రంగం:** రక్షణ రంగంలో, ప్రధాని మోడీ ఫైటర్ జెట్ ఇంజిన్లను భారత దేశంలో స్వదేశీగా తయారు చేయాలని అన్నారు. ఇది రక్షణ సామర్థ్యాన్ని పెంపొం దించడం, విమానశక్తిలో ఆధిపత్యం సాధించడం కోసం కీలకం. మిషన్ సుదర్శన్ చక్రం ప్రారంభం ద్వారా శత్రువుల దాడులను నిరోధించడం, సరిహద్దు భద్రతను బలపరచడం లక్ష్యం. నేషనల్ డీప్ వాటర్ అస్పిరేషన్ మిషన్ ద్వారా సముద్ర వనరుల స్వావలంబన, సముద్ర పరిశోధన, శక్తి, రక్షణ రంగాల్లో స్వీయ ఆధారితత సాధించడం భారత్ ను భవిష్యత్తులో రక్షణ విషయంలో స్వతంత్రం చేస్తుంది.

రక్షణ సామర్థ్యం అంటే కేవలం శత్రువులపై ఆధిపత్యం సాధించడమే కాదు, దేశ భద్రత, సరిహద్దుల భద్రత, సముద్ర వనరుల రక్షణను సమగ్రంగా కాపాడటానికి అవసరమైన వ్యవస్థ అది. నేషనల్ డీప్ వాటర్ అస్పిరేషన్ మిషన్ ద్వారా సముద్ర వనరుల స్వావలంబన సాధించడానికి, సముద్ర పరిశోధన, శక్తి, రక్షణ రంగాల్లో భారత్ స్వయం ఆధారితంగా మారగలదు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించడం కేవలం సైనిక సామర్థ్యమే కాకుండా, ఆర్థిక, సాంకేతిక, పరిశ్రమల అభివృద్ధికి కూడా ప్రేరణగా మారుతుంది. దేశీయ పరిశ్రమలు పెంపొందించడం, ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడంబీ రక్షణ రంగంలోని స్వావలంబన లక్ష్యానికి మద్దతుగా ఉంటాయి. భవిష్యత్తులో, రక్షణ రంగం స్వావలంబన సాధించినప్పుడు, భారత్ ప్రతి పరిపాలనలో, ప్రతి సరిహద్దులో, ప్రతి సముద్రంలో మరియు అంతరిక్షంలో తన స్థానాన్ని బలపర్చగలదు. ఇది 2047లో పూర్తి వికసిత భారత్ లక్ష్యానికి పునాది వేస్తుంది.

**ఆర్థిక అభివృద్ధి -వ్యవసాయం:** ప్రధాని మోడీ అన్ని రంగాల్లో ఆత్మనిర్భర్ భారత్ అవసరాన్ని హైలైట్ చేశారు. రైతులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలకోసం దేశీయ ఫర్టిలైజర్లు, వ్యాపార వ్యవస్థల బలోపేతం ద్వారా ఆర్థిక స్థిరత్వం సాధించవచ్చు. సమృద్ధ భారత్ దిశగా కృషి చేయడం, పన్నుల సంస్కరణలు, ప్రధాన మంత్రి వికాసిత భారత్ ఉద్యోగ యోజన వంటి చట్ట సవరణలు, ఉద్యోగ అవకాశాలుఇవన్ని యువతకు, పరిశ్రమకు, ఆర్థికాభివృద్ధికి ప్రధాన మద్దతు అందిస్తాయి.

**క్లీన్ఆ ఎనర్జీ:** భారత శక్తి అవసరాలను తీర్చడానికి 50% క్లీన్ ఎనర్జీ లక్ష్యాన్ని ముందుగానే సాధించడం, న్యూక్లియర్ ఎనర్జీ ప్రాధాన్యతను గుర్తించడం ముఖ్యంగా రాష్ట్ర శక్తి భద్రతను సుస్థిరం చేస్తుంది. పునర్వినియోగ శక్తి, గ్రీన్ ఎనర్జీ, న్యూక్లియర్ శక్తి వంటివి భవిష్యత్తులో భారత శక్తి స్వావలంబనకు మూలమైనవి.

**ఆత్మనిర్భర్ భారత్:** ప్రధాని మోడీ ప్రసంగంలో ప్రధానంగా దేశీయ స్వావలంబనపై దృష్టి సారించారు. ఆత్మనిర్భర్ భారత్ అంటే దేశం అన్ని రంగాల్లో-సాంకేతికత, రక్షణ, పరిశ్రమ, వ్యవసాయం, శక్తిస్వీయ ఆధారితంగా ఎదగాలి అనే భావన. "భారత భవిష్యత్తు ఇతర దేశాల ఆధారంతో కాకుండా, మన స్వంత శక్తి, పరిశ్రమ, ఆవిష్కరణల ద్వారా ఏర్పడాలి" అని ప్రధాని స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ స్వావలంబన లక్ష్యానికి దేశీయ పరిశ్రమలను బలపరచడం, ఉత్పత్తులను దేశీయంగా తయారు చేయడం, వ్యవసాయం, ఫార్మాస్యూటికల్, రక్షణ, ఎలక్ట్రానిక్స్, సాంకేతికతుఅన్ని రంగాల్లో స్వీయ ఆధా రితత సాధించడం ముఖ్యంగా ఉంది. ప్రధాని మోడీ దేశీయ సెమీకండక్టర్ చిప్స్, ఫైటర్ జెట్ ఇంజిన్లు, ఉపగ్రహాలు, ఫర్టిలైజర్లు వంటి అంశాలను ఉదాహరించి, "మన పరిశ్రమలు, మన ఉత్పత్తులు, మన ఆవిష్కరణలే భవిష్యత్తు" అని అన్నారు.ఆత్మనిర్భర్ భారత్ కేవలం ఆర్థిక స్వావలంబన మాత్రమే కాదు. ఇది రక్షణ సామర్థ్యం, సాంకేతిక ఆధిపత్యం, యువతలో ఆవిష్కరణల ప్రోత్సాహం, దేశీయ వనరుల స్వీయ ఆధారితథ్ అన్ని కలిపిన సమగ్ర దృష్టికోణం. దేశం విదేశీ ఆధారితత తగ్గించుకొని, ప్రతి రంగంలో స్వయం ఆధారితంగా ముందుకు సాగాలి.

ఈ లక్ష్యం సాధించడానికి యువత, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, రైతులు ప్రతి ఒక్కరూ తమ విధానం, ఆలోచనలు, కృషి ద్వారా దోహదం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్ ఒక రోజు లో సాధించగల లక్ష్యం కాదుబీ దీర్ఘకాలిక ప్రణాళికగా, ప్రతి రంగంలో నిరంతర పరిశోధన, ఆవిష్కరణ, మరియు స్వదేశీ ఉత్పత్తుల బలోపేతం ద్వారా సాధించాలి. ప్రతి భారతీయుడు దీని కోసం ప్రతిస్పందన చూపాలి, దేశ భవిష్యత్తు కోసం తమ పాత్రను గుర్తించాలి.

**యువత:** ప్రధాని మోడీ ప్రసంగంలో యువతను ప్రత్యేకంగా ప్రోత్సహించారు. "మీ ఆలోచన భారత భవిష్యత్తును మార్చవచ్చు. ఆలోచనల పట్ల మీరు ఎప్పుడూ భయపడకూడదు" అని అన్నారు. యువతలో సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలు, పరిశోధనబీఇవి దేశ అభివృద్ధి, సాంకేతికత, పరిశ్రమ, రక్షణ, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో కీలకంగా ఉంటాయి.యువత రకరకాల సమస్యలను పరిష్కరిం చగల శక్తి కలిగినవారై ఉంటారు. ఆవిష్కరణలు, స్టార్టప్లు, పరిశోధనలు, సాంకేతిక ప్రాజెక్టులు అన్ని దేశ అభివృద్ధికి పునాది వేస్తాయి. ప్రతీ యువతకి, వారు చేసిన ఆలోచనలు, పరిశోధనలు దేశ భవిష్యత్తు కోసం అమూల్యమైనవి. ఇవి ప్రధాని ప్రసంగించిన అంశాల్లో ముఖ్యమైనవి.

భారత దేశం 79 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందే దేశాలలో ఒకటిగా నిలిచింది. అయితే, పూర్తి స్థాయిలో స్వావలం బన సాధించడానికి, ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాల్లో మరింత కృషి అవసరం. దేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే, ప్రతి రంగంలో స్వీయ ఆధారితత, ఆవిష్కరణ, యువత మరియు పరిశోధనల ప్రోత్సాహం అవసరం. భారత దేశ ఆర్థిక వ్యవస్థ బలపడటానికి, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం అవసరం. వ్యవసాయం, వాణిజ్యం, చిన్న మరియు మధ్యస్థ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక స్థిరత్వం, ఉద్యోగావకాశాలు మరియు ఉత్పత్తి నాణ్యత పెరు గుతుంది.రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా ఉంటారు. వారికి ఆధునిక పరికరాలు, సాంకేతిక సహాయం, పంటలకు న్యాయమైన ధర అందించడం అత్యంత అవసరం. స్వదేశీ ఉత్పత్తులను బలపరచడం, వాటిని అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు పొందేలా చేయడం ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తుంది.స్మార్ట్ ఫ్యాక్టరీలు, ఆధునిక వ్యవస్థలు, సాంకేతిక ఆధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందితే, దేశ ఆర్థిక శక్తి మరింత పెరుగుతుంది.



సాంకేతిక రంగంలో స్వావలంబన, పరిశోధనలు, యువత ఆవిష్కరణలు దేశ భవిష్యత్తుకు ముఖ్యమైనవి. ఆధునిక పరిశోధనలు, ఉపగ్రహాలు, అంతరిక్ష పరిశోధనలు దేశాన్ని సాంకేతికంగా బలపరుస్తాయి.విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా సాంకేతికతలో స్వీయ ఆధారితత సాధించడం అవసరం. ఆధునిక పరికరాలు, రోబోటిక్స్, శక్తి ఉత్పత్తి, వైద్య మరియు పరిశోధనా రంగాలుబీఈ అన్ని ప్రాంతాల్లో దేశీయ ఆధారితత పెంపొందించడం ద్వారా భారత దేశం ప్రపంచ సాంకేతిక కేంద్రంగా ఎదగగలదు.

రక్షణ రంగం దేశ భద్రతకు మూలస్తంభం. స్వదేశీ సైనిక పరికరాలు, శక్తివంతమైన రక్షణ వ్యవస్థ, సరిహద్దుల భద్రతదేశ రక్షణలో ముఖ్యమైనవి.రక్షణ రంగం లో పరిశోధనలు, సాంకేతికత, విద్య కలసి దేశ రక్షణ వ్యవస్థను బలంగా తయారు చేయగలవు. దేశీయ పరిశ్రమలను బలపరచడం, సైనిక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా దేశ భద్రత మరియు స్థిరత్వం దృఢమవుతుంది.భారత దేశం సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే, ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాల్లో సమగ్ర ప్రగతి తప్పనిసరి. దేశీయ పరిశ్రమ, సాంకేతికత, రక్షణఅన్ని కలసి దేశాన్ని బలంగా, సమృద్ధిగా, స్వావలంబనతో ముందుకు నడిపించగలవు. ప్రతి భారతీయుడు, యు వత, పరిశోధకులు, రైతులు, వ్యాపారవేత్తలుబీ లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరి కృషి, ఆలోచన, ఆవిష్కరణ దేశ భవిష్యత్తుకు ప్రాణం.

భారత దేశం ప్రపంచంలో చైనా, అమెరికా వంటి శక్తివంతమైన దేశాలతో సమానంగా పోటీ పడటానికి, ప్రతి రంగంలో స్వావలంబన సాధించాలి. ఆర్థిక రంగంలో, రైతులు, వ్యాపారవేత్తలు, పరిశ్రమలు స్వదేశీ ఉత్పత్తులను బలపరచడం, ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా దేశ ఆర్థిక శక్తిని పెంచాలి.

సాంకేతిక రంగంలో, పరిశోధనలు, ఆవిష్కరణలు, యువత భాగస్వామ్యం ద్వారా స్వీయ ఆధారితత సాధించడం, ఉపగ్రహాలు, అంతరిక్ష పరిశోధనలు, ఆధునిక పరికరాల తయారీ వంటివి దేశాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మార్చగలవు.రక్షణ రంగంలో, స్వదేశీ సైనిక పరికరాలు, శక్తివంతమైన రక్షణ వ్యవస్థ, సరిహద్దుల భద్రత బీ దేశ భద్రతను దృఢం చేస్తాయి. స్వీయ ఆధారితత సాధించడం ద్వారా, భారతదేశం ఎటువంటి ఆర్థిక, సాంకేతిక, రక్షణ సంబంధ సమస్యలకు ఎదుర్కోకుండా, సమర్థవంతంగా ముందుకు సాగగలదు.

ప్రతి భారతీయుడు, యువత, పరిశోధకులు, రైతులు, వ్యాపారవేత్తలుబీఈ లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలి. దేశీయ పరిశ్రమ, సాంకేతికత, రక్షణ సామర్థ్యంబీఅన్ని కలసి భారతదేశాన్ని స్వావలంబనతో, బలంగా, సమృద్ధిగా ప్రపంచంలో నిలబడే శక్తివంతమైన దేశంగా మార్చగలవు.

భారత దేశం సమగ్ర అభివృద్ధిని సాధించాలంటే, ప్రతి రంగంలో స్వీయ ఆధారితత, కృషి, ఆవిష్కరణ, పరిశోధనబీ ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరి. ఇదే మార్గం, దేశాన్ని శక్తివంతమైన, స్వావలంబనతో కూడిన, ప్రపంచ స్థాయిలో గౌరవమున్న దేశంగా తీర్చిదిద్దే మార్గం.

# ట్రంప్‌కు ఎదురు నిలబడాల్సిన సందర్భం ఇది



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపీ శాసనమండలి

**● భారత్ ట్రంప్ రూల్లకర్ర విధానం, పిడివాదం ● 2 శతాబ్దాలపాటు సుదీర్ఘ పోరాటం చరిత్ర భారత్‌ది ● ప్రపంచ చరిత్రలో మన రక్తరహిత విప్లవానికి ప్రత్యేక గుర్తింపు ● ట్రంప్ అర్థంతర సుంకాల పిడి బాకులకు బెదిరేది లేదు ● తీవ్రవాదానికి ఆశ్రయం పాకిస్థానేనని తెలిసినా అమెరికా మౌనం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశం పట్ల అనుసరిస్తున్న రూళ్లకర్ర విధానం, పిడివాదం, మొండి వైఖరి పాలకుల విషయంలో ఏమోగానీ దేశ ప్రజలందరిలో తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఏడున్నర దశాబ్దాలు దాటిన స్వతంత్ర భారతావనిని ఇంతగా అవమానించిన నేత బహుశా ట్రంప్ తప్ప ప్రపంచంలో మరొకరు కనపడరనడం అతిశయోక్తి కాదు. బ్రిటీష్ దాస్య శృంఖలాలను ఛేదించుకొని స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి దాదాపు 2 శతాబ్దాలపాటు సుదీర్ఘంగా వివిధ రూపాలలో పోరాడిన చరిత్ర భారతే. భారత్ సాగించిన మహత్తర జాతీయోద్యమం.. ప్రత్యేకించి అహింసా విధానంలో సాగించిన రక్తరహిత విప్లవానికి ప్రపంచ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశం కోసం అశువులు బాసిన వేలాది మంది అమరవీరుల త్యాగాల పునాదిపై స్వాతంత్ర్యం సాధించుకొన్న భారత్ను నేడు డొనాల్డ్ ట్రంప్ అర్థం పర్థం లేని సుంకాల విధింపునతో తన దారికి తెచ్చుకోవాలని, ఆర్థిక దాస్యానికి ఒప్పించాలని చేస్తున్న ప్రయత్నాలను గట్టిగా ప్రతిఘటించవలసిన అనివార్యత ఏర్పడింది.లి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడం ఇష్టం లేక కావొచ్చు లేదా మరేదైనా కారణం కావొచ్చు.. డొనాల్డ్ ట్రంప్ భారత్ పట్ల తన వ్యతిరేకతను బహిర్గతం చేస్తూ వస్తున్నారు. భారత్ ఓ విఫల ఆర్థిక వ్యవస్థ అని అభివర్ణించడానికి ట్రంప్కు ఎంత ధైర్యం? ఏం చూసుకొని అంత వాచాలత్వం? అంతేకాదు.. భారతీయులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వరాదని ఓసారి, అసలు ఉద్యోగాలే ఇవ్వరాదని మరోసారి అమెరికన్ కంపెనీలను ట్రంప్ హెచ్చరించడం అందర్నీ విస్మయపర్చింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు యూదులు తర్వాత భారతీయులే దన్నుగా నిలుస్తున్నారని గణాంకాలు తెలియజెపుతున్నాయి. గత అర్ధశతాబ్దిపైగా, ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక భారతీయులు పెద్దసంఖ్యలో అమెరికాకు వెళ్లి అక్కడ నివాసం ఉంటున్నారు. అందులో చాలా మంది అమెరికా పౌరసత్వం లభించాక అక్కడి చట్ట సభలకు ఎన్నికవుతూ అమెరికా ప్రజల గౌరవాభిమానాలు పొందుతున్నారు. భారతీయులు శాంతి కాముకులని, వారి సంస్కృతీ సంప్రదాయాలు సమున్నతమనే పేరు దేశానికి తేగలిగారు. అమెరికా సమాజంలో అంతగా మమేకం అయిన భారతీయుల పట్ల, భారతదేశం పట్ల ట్రంప్ చూపుతున్న వ్యతిరేకతకు ఎలాంటి హేతుబద్ధత గోచరించదు. కేవలం తొలి నుంచి రష్యాతో భారత్ స్నేహం సాగించడం ఒక్కటే కారణంగా కనిపిస్తోంది.

లి దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్నెహ్రూ, ఆయన మంత్రివర్గ సహచరుడు, విదేశాంగశాఖ మంత్రిగా పనిచేసిన కృష్ణమీనన్ ఇరువురూ.. కమ్యూనిస్టులకు స్నేహితులని, వారిద్దరూ భారతదేశంలోను, అంతర్జాతీయంగా కొన్ని దేశాలలో కమ్యూనిజం నిలదొక్కుకొనేందుకు సహకరించారనే పేరు ఉండేది. అందులో నిజం లేకపోలేదు. అగ్రరాజ్యాల కూటములలో ఎటూ చేరకుండా తటస్థ (అవీన) విధానం తమదని నెహ్రూ పదేపదే చెప్పేవారు. కానీ.. దేశ అవసరాల రీత్యా రష్యా నుంచి అనేక విధాలుగా సహకారం పొందడం వల్ల భారత్.. పరోక్షంగా రష్యా కూటమి దేశంగానే పేరుపొందింది. అమెరికా, యూరప్ దేశాలతో వాణిజ్య, దౌత్య సంబంధాలు కొనసాగించినప్పటికీ అవి పరిమితంగానే సాగాయి. అందువల్ల ఏనాడూ అమెరికా.. భారత్ను మిత్రదేశంగా పరిగణించలేదు. పైగా, కాశ్మీర్ సమస్యను కాశ్మీర్ ప్రజల అభీష్టం మేరకు పరిష్కరించుకోవాలంటూ పాకిస్థాన్ వాదాన్ని విన్పిస్తూ వచ్చింది. పైగా ఉగ్రవాదానికి ఊతమిస్తూ వస్తున్న పాకిస్థాన్ దుశ్చర్యలను ఏనాడూ అమెరికా నిర్ద్వందంగా ఖండించలేదు. ఒసామా బిన్ లాడెన్కు ఆశ్రయం ఇచ్చింది పాకిస్థానేనని తెలిసినా అమెరికా మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది.



PTI

కాగా, సోవియెట్ యూనియన్ పతనంతో అనివార్యంగా భారత్.. అమెరికా వైపు జరిగింది. అదే సమయంలో దేశ ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో మొదలైన ఆర్థిక సంస్కరణలు నూతన ఆర్థిక విధానానికి దారితీశాయి. స్వేచ్ఛా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థల అనుసంధానం పేరుతో అమెరికా విధానాలను గుడ్డిగా అనుసరించడం అప్పుడే ప్రారంభం అయింది. ఆ క్రమంలోనే పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణ, సబ్సిడీలలో కోత, ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం, షరతులకు తలొగ్గి ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి అమెరికా కనుసన్నలలో నడిచే ద్రవ్య సంస్థల నుండి భారీగా రుణాలను స్వీకరించడం మొదలైంది. చివరకు అమెరికా జపించే "ఏ సేవ కూడా ఉచితంగా ఇవ్వరాదు" అనే మంత్రం భారత్లో మొదలైంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారత్ 1990వ దశకం నుంచి అమెరికా వెంట నడిచింది. అయితే 1998లో వాజ్పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ప్రోఖ్రాన్-2 అణు పరీక్షలు నిర్వహించినపుడు దేశంపై అమెరికా ఆర్థికపరమైన ఆంక్షలు విధించింది. అమెరికా మిత్రదేశాలు కూడా కొన్ని భారత్పై ఆంక్షలు విధించాయి. కానీ.. నాటి ప్రధాని వాజ్పేయి అందుకు ముందుగానే సిద్ధపడ్డారు. "భారత్ను అణ్వాయుధ దేశంగా చేయడానికి కొన్ని త్యాగాలు చేయక తప్పదు. శత్రువుల నుంచి మమ్మల్ని మేం రక్షించుకోవడానికి ఇది అవసరం. అందువల్ల ఎవరి ఆంక్షలను లెక్క చేయం" అని స్పష్టంగా భారత్ వైఖరి తెలియజెప్పారు. వాజ్పేయి అనుసరించిన దృఢ వైఖరి కారణంగా.. అమెరికా అనతికాలంలోనే తను విధించిన ఆర్థిక ఆంక్షల్ని ఎత్తివేసి దౌత్య, వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకొంది.

### ప్రధాని మోదీ ఏం చేస్తారు?

లి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు ప్రధాని నరేంద్ర మోదీ ఆప్తమిత్రుడనే ప్రచారం ఎంతోకాలంగా ఉంది. కానీ, "తమ్ముడు తమ్ముడే.. పేకాట పేకాటే" అనే ఓ ముతక సామెత మాదిరిగా ట్రంప్ వ్యవహారశైలి కొనసాగుతోంది. భారత్ ఓ విఫల ఆర్థిక వ్యవస్థ అని ట్రంప్ నోరుపారేసుకున్నా.. అతన్ని నేరుగా ఏ భారతీయ రాజకీయ వేత్త ఖండించకపోవడం ఆశ్చర్యమే. పైగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అయితే ట్రంప్ చెప్పింది నిజమే కదా? అని అన్నారు. ట్రంప్ ప్రకటనను రాజకీయాలకు అతీతంగా ఖండించే ఉదారత ప్రతిపక్షాలకు లోపించడం దురదృష్టకరం. ఆ విషయాన్ని పక్కన పెడితే.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ప్రతిగా భారత్పై 25శాతం అదనపు సుంకాలు విధించడం అసమంజసమే కాదు.. బ్లాక్మెయిలింగ్ కూడా! ఇందుకు బదులుగా భారత్ కూడా ప్రతీకార సుంకాలు విధించాలంటూ కొందరు ప్రతిపాదన చేస్తున్నారు. దానివల్ల భారత్కు జరిగే ఆర్థిక నష్టం భర్తీ అవుతుందన్నది వారి అభిప్రాయం. నిజానికి, ఈ అంశాన్ని కేవలం ఆర్థిక కోణం నుంచి మాత్రమే చూడటం సరికాదు. ఇది దేశ సార్వభౌమత్వానికి, దేశ స్వతంత్ర స్వేచ్ఛా వాణిజ్యపు ప్రయోజనాలకు సంబంధించిన అంశం. ఇందులో తలదూర్చే సాహసం చేయడం ట్రంప్ తలపొగరు తప్ప మరొకటి కాదు. తన ఇష్టానుసారం ఏకపక్షంగా భారత్తో సహా పలు దేశాల మీద అదనపు సుంకాలు విధించి, అభ్యంతరాలుంటే తనతో మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పడం ఆయన అహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట. ఈ అంశంలో బ్రెజిల్ అధ్యక్షుడు డసిల్వా అందరికీ ఆదర్శంగా కనపడుతున్నారు. 'సుంకాలపై చర్చించేందుకు నేను ట్రంప్కు కాల్ చేసి మాట్లాడే ప్రసక్తే లేదు' అని డసిల్వా తేల్చేశారు.

లి చిన్న దేశమైనా ఒకప్పుడు క్యూబా దశాబ్దాలపాటు అమెరికా బెదిరింపులకు అణుమాత్రం కూడా బెదరలేదు. వియత్నాంలో అమెరికాకు జరిగిన పరాభవమూ అందరికీ తెలుసు. అయితే దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అమెరికాతో కయ్యానికి కాలుదువ్వరాదని మోదీ ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అది నిజమే కావొచ్చు. కానీ, దేశాన్ని అవమానిస్తుంటే, దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకొంటుంటే, భారత్ మౌనంగా ఉండిపోవాలా? కేవలం ప్రతీకార సుంకాలను విధించి ఊరుకోవాలా? ట్రంప్ పేరు ఎత్తకుండా.. ఆయన చేస్తున్న విమర్శలకు అన్యాపదేశంగా సమాధానాలు ఇస్తే గాయపడిన భారతీయుల మనోభావాలకు స్వాంతన చేకూరుతుందా? అంతేకాదు.. అదానీ ప్రయోజనాలను పరిరక్షించడం కోసమే ట్రంప్ను పల్లెత్తుమాట అనడం లేదనే అప్రతిష్టను మోదీ మూటకట్టుకోవాల్సి వస్తోంది.

అగ్రరాజ్యాల పిడివాదం, దురంహకారాల వల్ల ప్రపంచం డీ-గ్లోబలైజేషన్ దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇదొక అనివార్య పరిణామంగా మారవచ్చు. పూర్తిగా సాధ్యం కాకున్నా.. ఏ దేశానికి ఆ దేశం ఇతరులపై ఆధారపడటం తగ్గించి స్వదేశీ ఉ త్పత్తులు, స్వదేశీ పరిజ్ఞానంపై దృష్టిపెట్టొచ్చు. ప్రధాని నరేంద్రమోదీ సైతం ఇటీవల అదే చెబుతున్నారు. ఆ దిశగా దేశం పయనిస్తే మంచిదే. కానీ, అప్పటివరకూ దేశ ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని, అంతర్జాతీయ వాణిజ్య దౌత్య వ్యవహారాలతో స్వతంత్ర విధానాన్ని పరరిక్షించుకోవాల్సిన బాధ్యత కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానిదే. అమెరికాతో భవిష్యత్ సంబంధ బాంధవ్యాల అంశంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పక్షాల సలహాలు, సూచనలు స్వీకరించాలి. ఓ స్పష్టమైన విధానాన్ని అనుసరించాలి. ముఖ్యంగా ట్రంప్ బెదిరింపులకు, ఒత్తిళ్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా లొంగమని, ఆర్థిక దాస్యానికి సిద్ధంగా లేమన్న హెచ్చరిక నేరుగానే అంతర్జాతీయ సమాజానికి తెలియజెప్పాలి..

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# 'దేశ్ ఏక్ రాగ్ 2' - భారత్‌కి సంగీత వందనం




ఇండియాకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఐటిసి మరియు ఐటిసి సంగీత రీసెర్చ్ అకాడమీ (ఐటిసిఎస్‌ఆర్‌ఎ) కలిసి 'దేశ్ ఏక్ రాగ్ 2' అనే సంగీత ప్రదర్శనను సమర్పించాయి. ఈ ప్రదర్శన దేశభక్తి రాగం 'రాగ్ దేశ్' ఆధారంగా రూపొందించబడింది. వందే మాతరం స్వరాల మధ్య, హిందుస్థానీ సంగీత విద్యతో పాటు, భారతీయ నృత్య కళల సమ్మిళనంతో దేశ భక్తి, సంస్కృతి, మరియు పరంపరల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సంవత్సరం ప్రదర్శనలో భారతీయ శాస్త్రీయ నృత్య శైలులైన భరతనాట్యం, ఒడిస్సి, కూచిపూడి, కథక్ లను ప్రముఖ నాట్యగురువులు %–% రామా వైద్యనాథన్, శర్మిల బిస్వాస్, ఆనంద శంకర్ జయంత్ మరియు అదితి మంగలదాస్ శిష్యులతో కలిసి ప్రదర్శించారు. సంగీతం పండిత అజోయ్ చక్రవర్తి, పండిత ఉల్హాస్ కశల్కర్, విదుషి సుభ్రా గుహా, తదితర ప్రముఖ కళాకారుల చేత అద్భుతంగా సమర్పించబడింది. 'దేశ్ ఏక్ రాగ్ 2' ప్రాజెక్ట్ ద్వారా, ఐటిసిఎస్‌ఆర్‌ఎ సంగీత పరంపరను ఆధునిక తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. దీనిలో పాశ్చాత్య సంగీత వాయిద్యాల సమ్మిళనం, తారనా రూపకల్పన, మరియు శిష్యులు, గురువుల కలయిక ద్వారా భారతీయ సంగీతం అనుసంధానం, భావం, భవిష్యత్తుకు మార్గం చూపిన విధంగా ఉంది. ఇది దేశభక్తిని, కళల సమన్వయాన్ని, మరియు గురు-శిష్య సంప్రదాయాన్ని మహిమాన్వితంగా చూపించే ఆడియో-విజువల్ కళా ప్రదర్శనగా నిలిచింది. ఇతిహాసం కలిగిన గురు-శిష్య పరంపర ఆధారంగా ఏర్పడిన ఐటిసిఎస్‌ఆర్‌ఎ, గత నాలుగు దశాబ్దాలుగా హిందుస్థానీ సంగీతాన్ని పరిరక్షిస్తూ, సమాజానికి ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ సంస్థలో శిష్యులు గురువులతో నివసించి, కఠినమైన సాధనతో కళను నేర్చుకుంటారు. ఈ పరిసరాలు భారతీయ సంగీతం లోతైన విలువలు, సాంప్రదాయాలను కొనసాగించే విధంగా రూపొందించబడ్డాయి.

## యమహా 125సిసి హైబ్రిడ్ స్కూటర్లు కొత్త టెక్, రంగుల్లో

**యమహా ఫాసినో ఎస్ స్కూటర్‌కు కలర్ టిఎఫ్‌టి క్లస్టర్, మలుపు-తరువాత-మలుపు నావిగేషన్ లభ్యం**




యమహా 2025 హైబ్రిడ్ స్కూటర్ల శ్రేణిలో ఫాసినో 125 ఫైమరియు రేజెడ్ఆర్ 125 ఫైస్కూటర్లకు సరికొత్త టెక్నాలజీ, ఆకర్షణీయమైన రంగులతో పాటు ఆధునిక ఫీచర్లను చేర్చింది. ఇందులోని ప్రధానంగా 'ఎన్‌హాన్స్‌డ్ పవర్ అసిస్టు' అనే ఫీచర్ వినియోగదారులకు ఎక్స్‌ట్రా టార్క్ ఇచ్చి, భారీ బరువులు తీసేటప్పుడు, ఎత్తైన ప్రాంతాల్లో ప్రయాణంలో మెరుగైన ప్రదర్శన ఇస్తుంది. యమహా యొక్క స్మార్ట్ మోటార్ జనరేటర్ (సబ్ఎంజి) టెక్నాలజీ, స్టాప్ %ఢ% స్టార్ట్ సిస్టమ్ (ఎస్ఎస్ఎస్), సైలెంట్ స్టార్ట్ వంటి ఫీచర్లు మైలేజ్‌ను కూడా గణనీయంగా పెంచుతాయి. ఈ అప్‌డేట్లలో ఫాసినో ఎస్ కి ప్రత్యేకంగా కలర్ టిఎఫ్‌టి ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ లభించగా, మలుపు-తరువాత-మలుపు నావిగేషన్ సదుపాయం గూగుల్ మ్యాప్స్ సహాయంతో పని చేస్తుంది. ఇది వై-కనెక్ట్ యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అవుతుంది. రియల్ టైం మార్గదర్శనంతో పాటు, రోడ్డు పేర్లు, టర్నింగ్ సూచనలు కూడా చూపిస్తుంది. ఇది ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది. కొత్త రంగులలో ఫాసినో ఎస్ కి మాట్ గ్రే, ఫాసినో 125 ఫై కి మెటాలిక్ లైట్ గ్రీన్ (డిస్క్ వేరియంట్) మరియు మెటాలిక్ వైట్ (డ్రమ్ వేరియంట్), రేజెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీ అంటే బోల్డ్ మ్యాట్ గ్రే మెటాలిక్, రేజెడ్ఆర్ 125 ఫై కి స్పోర్టీ సిల్వర్ వైట్ కోక్టెయిల్ షేడ్ లభిస్తాయి. ఈ స్కూటర్లు తక్కువ బరువుతో పాటు 125సిసి బ్లూ కోర్ ఫై హైబ్రిడ్ ఇంజిన్, సైడ్ స్టాండ్ ఇంజిన్ కట్-ఆఫ్, ఎల్ఇడి డిఆర్ఎల్లు, 21 లీటర్ల స్టోరేజ్ వంటి మౌలిక సదుపాయాలతో అందుబాటులో ఉన్నాయి. ధరలు ₹79,340 నుండి ₹1,02,790 వరకు ఉన్నాయి.

## దాల్మియా సిమెంట్ "సెల్యూటింగ్ 78"తో పచ్చదనం, ఆరోగ్యంపై మక్కువ

**కర్నూలులో 3000 మొక్కలు నాటి, 1950 మొక్కలు ప్రజలకు పంపిణీ చేసిన దాల్మియా**




భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, దాల్మియా సిమెంట్ "సెల్యూటింగ్ 78" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లాలోని నాగార్జున విద్యా నిలయం పాఠశాలలో 3000 మొక్కలు నాటిన దాల్మియా, ప్రజలలో పచ్చదనం పట్ల అభిరుచి పెంచేందుకు మరో 1950 మొక్కలను పంపిణీ చేసింది. పాఠశాల ఆవరణను ఆకుపచ్చగా మార్చడమే కాక, సమాజ స్థిరత్వాన్ని కూడా ఈ ద్వారా ప్రోత్సహించింది. అదే రోజు నిర్వహించిన క్యాన్సర్ అవగాహన మారథాన్‌లో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై అవగాహన కలిగించేలా ఈ మారథాన్ ఆచరణలోకి తీసుకువచ్చారు. మారథాన్ ద్వారా ప్రజల్లో ఆరోగ్యపరమైన జాగృతిని పెంచే ప్రయత్నం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాఠశాల సిబ్బంది, కమ్యూనిటీ సభ్యులు, దాల్మియా ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. దాల్మియా ప్రతినిధి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు పచ్చదనం, ఆరోగ్యం, సామాజిక శ్రేయస్సుపై దృష్టి పెట్టాం. రేపటి బాధ్యతగల పచ్చదని సమాజాన్ని నిర్మించడమే మా లక్ష్యం," అని తెలిపారు.

## అమెజాన్‌లో కెమేరాలపై ఫోటోగ్రఫీ దినోత్సవ సేల్

**కెమేరాలు, లెన్సులు, యాక్ససరీస్‌పై 70% వరకు డిస్కౌంట్**




అమెజాన్ ఇండియా, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్ట్ 19 నుండి 21 వరకు ప్రత్యేక సేల్‌ను ప్రకటించింది. ఇందులో సోనీ, కానన్, ఇన్‌స్టా360, ఫుజిఫిల్మ్, డీజేఐ వంటి అగ్ర బ్రాండ్ల కెమేరాలు, లెన్సులు, యాక్ససరీస్‌పై 70% వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. అదనంగా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఈఎంఐ లావాదేవీలపై రూ. 4,500 వరకు తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది. ఈ సేల్‌లో సోనీ ఆల్ఫా ఐ ల్సిఇ-7ఎం3కె, కానన్ ఈఓఎస్ ఆర్ 8, ఇన్‌స్టా360 ఎక్స్ 3 వంటి ప్రీమియం కెమేరాలతో పాటు డీజేఐ గింబల్స్, సిగ్మా, సోనీ లెన్సులు కూడా ప్రత్యేక ధరలకు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభ స్థాయి నుండి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ల వరకు అందరికీ సరిపోయే ఉత్పత్తులపై ఈ ఆఫర్లు లభిస్తున్నాయి. పండగ కాలాన్ని చిరస్మరణీయంగా మార్చుకునేందుకు ఇది ఓ ఉత్తమ అవకాశం.

## ఒప్పో కె13 టర్బో 5జి కూలింగ్ ఫ్యాన్‌తో ఉన్న ఏకైక స్మార్ట్‌ఫోన్

**భారతదేశంలో అంతర్నిర్మిత కూలింగ్ ఫ్యాన్‌తో ఒప్పో తొలి స్మార్ట్‌ఫోన్‌లు పరిచయం**




ఒప్పో కె13 టర్బో సిరీస్ 5జి (ప్రో %ఢ% సాధారణ మోడల్స్) భారతదేశంలో మొదటిసారిగా ఇన్-బిల్ట్ కూలింగ్ ఫ్యాన్ను ఫీచర్ చేయడం ద్వారా వినియోగదారులకు అత్యుత్తమ థర్మల్ నిర్వహణను అందిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు అధునాతన శీతలీకరణ వ్యవస్థతో, ముఖ్యంగా తాపం తగ్గించే స్టార్మ్ ఇంజిన్ ఆధారంగా డిజైన్ చేయబడినవి. పెద్ద 7000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ, 80వా సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 120హెర్ట్జ్ తుది-లెవెల్ ఫ్లాట్ డిస్‌ప్లే వంటి ఫీచర్లు, దీర్ఘకాలిక గేమింగ్ మరియు మల్టీ-టాస్కింగ్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి. కె13 టర్బో ప్రో 5జిలో స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్4 ప్రాసెసర్‌ను ఉపయోగించగా, సాధారణ కె13 టర్బో 5జిలో మీడియాటెక్ డైమెన్సిటీ 8450 ఉంది. వీటి ధరలు ₹24,999 నుంచి మొదలవుతాయిబీ ప్రీ-బుకింగ్ సమయంలో బ్యాంక్ ఆఫర్లు లేదా ఎక్స్చేంజ్ బోనస్‌తో ₹3,000 తక్షణ తగ్గింపు పొందవచ్చు. ఒప్పో ఎన్కో బడ్స్3 ప్రో కూడా ₹1,799 ప్రారంభ ధరతో పొందుపరిచారు.

## నిట్కో ఆదాయం 114% వృద్ధి నమోదు

**నిట్కో కంపెనీ తొలి త్రైమాసికంలో అలీబాగ్ భూమి ఒప్పందం**

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి త్రైమాసికంలో నిట్కో లిమిటెడ్ రూ. 150.22 కోట్ల సమిష్టి ఆదాయాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ. 70.22 కోట్లు మాత్రమే ఉండగా, ఈసారి 114% వృద్ధిని సాధించింది. అలా కాకుండా, గతేడాది నష్టాల్లో ఉన్న సంస్థ ఈసారి రూ. 47.46 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఈ వృద్ధికి ప్రధానంగా అలీబాగ్ భూమిపై కుదిరిన జాయింట్ డెవలప్మెంట్ ఒప్పందం కారణమైంది. ఈ ఒప్పందం ద్వారా సంస్థకు రూ. 58.42 కోట్లు లాభంగా వచ్చాయి, ఇది ఎలాంటి వడ్డీ లేకుండా ముందస్తు అడ్జస్టబుల్ అడ్వాన్స్‌గా లభించింది. ఇది సంస్థ యొక్క ఆస్తుల విలువను ఉపయోగించుకోవాలన్న వ్యూహానికి భాగంగా ఉన్నదని సంస్థ వెల్లడించింది. అలాగే, టైల్స్ మరియు సంబంధిత ఉత్పత్తుల విభాగం కూడా స్థిరమైన వృద్ధిని చూపింది. ఈ విభాగం నుంచి రూ. 91.27 కోట్ల ఆదాయం వచ్చిందని, గత ఏడాది ఇదే సమయంలో ఇది రూ. 69.66 కోట్లు మాత్రమేనని కంపెనీ తెలిపింది. మార్కెట్లో నిట్కో డిజైన్ ఆధారిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్‌కు ఇది నిదర్శనంగా నిలిచింది.

## ఘనంగా లో కేఎల్హై విశ్వవిద్యాలయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్‌లోని కేఎల్హై బాచుపల్లి, అజీజ్నగర్, గ్లోబల్ బిజినెస్ స్కూల్, కొండాపూర్ శాఖలతో పాటు విజయవాడ ప్రధాన కంప్యూటర్స్‌లో కేఎల్హై డీమ్డ్ విశ్వవిద్యాలయం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమై, జాతీయ గీతం మరియు పరేడ్‌తో జాతిపితలకు ఘన నివాళులు అర్పించారు.
గ్లోబల్ బిజినెస్ స్కూల్లో విద్యార్థులు, అధ్యాపకులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, బాచుపల్లి, అజీజ్నగర్ క్యాంపస్‌లు పర్యావరణం, సమాజ సేవపై సందేశాత్మక కార్యక్రమాలు నిర్వహించాయి. "జాతి ముందు, ఎల్లప్పుడూ ముందు" అనే నినాదంతో అన్ని క్యాంపస్‌లు ఏకమయ్యాయి. ఎన్సీసీ పాత్రతో పాటు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆవిష్కరణ, సేవా భావనను పెంపొందించే దిశగా విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అధికారి ఘనంగా తెలిపారు.
విజయవాడ క్యాంపస్‌లో ఎన్సీసీ కేడెట్ల పరేడ్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం వైస్ చాన్సలర్ సహా ఇతర అధికారులు మాట్లాడారు.
వారు ఏకత్వం, పౌర బాధ్యత, నైతిక నాయకత్వంపై దృష్టి సారిస్తూ విద్యార్థుల భవిష్యత్ నాయకులుగా ఎదిగే బాధ్యతను గుర్తు చేశారు. విద్య ద్వారా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, దేశ అభివృద్ధికి విద్యార్థుల పాత్రను వివరించారు.
హైదరాబాద్‌లోని కేఎల్హై బాచుపల్లి, అజీజ్నగర్, గ్లోబల్ బిజినెస్ విజయవాడ క్యాంపస్‌లో, ఎన్‌సిసి క్యాడెట్ల మార్చ్-పాస్ట్ కార్యక్రమానికి నాంది పలికింది, ఆ తర్వాత విశ్వవిద్యాలయ అధికారులు మరియు వైస్-ఛాన్సలర్ ప్రసంగించారు.

## చిరంజీవి పుట్టినరోజు స్పెషల్: ఐకానిక్ చలనచిత్ర వేడుకలు

**టాటా ప్లే తెలుగు క్లాసిక్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును ప్రత్యేక చలనచిత్ర మేళాతో ఘనంగా జరుపుకోనుంది**

మెగాస్టార్ చిరంజీవి ఐకానిక్ కెరీర్‌ను పురస్కరించుకుంటూ, టాటా ప్లే తెలుగు క్లాసిక్ ప్రత్యేక చిత్రోత్సవాన్ని ప్రకటించింది. ఆగస్టు 18 నుంచి 22 వరకు ప్రతిరోజూ రాత్రి 9గంటలకు చిరంజీవి నటించిన క్లాసిక్ చిత్రాలను ప్రసారం చేయనున్నారు. అభిమానులు ఆయన సూపర్‌హిట్ చిత్రాల సందడిలో తడిసి ముద్దవవచ్చు.
ఈ పుట్టినరోజు స్పెషల్ వేడుకలో భాగంగా, ఆగస్టు 22న ఒకరోజు పొడవునా చిరంజీవి బర్త్‌డే మారథాన్ కొనసాగనుంది. ఉదయం 10 గంటలకు తోడు దొంగలు మొదలై, మధ్యాహ్నం వేట, రాత్రి 9 గంటలకు చిరంజీవి కెరీర్‌ను మలుపుతిప్పిన ఖైదీతో ముగుస్తుంది. ప్రతీ చిత్రం చిరంజీవి నటనలోని వివిధ శైలులను ప్రతిబింబిస్తుంది %–% యాక్షన్, భావోద్వేగం, వినోదం, విలువల పోరాటం.
ప్రతి రోజూ ప్రసారమయ్యే సినిమాలు చిరంజీవి వెర్సటైల్ నటనను, అతని మాస్ అప్పీల్‌ను తిరిగి గుర్తుచేస్తాయి. ఆరని మంటలు, అలయ శిఖరం, జేబు దొంగ, ఛాలెంజ్ వంటి చిత్రాలు మెగాస్టార్‌కి ఎందుకు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక స్థానమిచ్చిందో చూపిస్తాయి. ఈ బింజ్ ఫెస్టివల్ అభిమానులకు చిరంజీవి గౌరవాన్ని గుర్తుచేసే పండుగలా నిలవనుంది.




## కియా కారెన్స్ క్లావిస్ బుకింగ్‌లు 21,000 దాటాయి

**కియా ఇండియా విడుదల చేసిన కారెన్స్ క్లావిస్ మరియు క్లావిస్ ఈవీ నాలుగు నెలల్లో 21,000కిపైగా బుకింగ్‌లు సాధించాయి.**



కియా ఇండియా విడుదల చేసిన కారెన్స్ క్లావిస్ మరియు కారెన్స్ క్లావిస్ ఈవీ వాహనాలకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభించింది. నాలుగు నెలల్లో 20,000కిపైగా కారెన్స్ క్లావిస్ ఐస్ మోడల్‌లు మరియు 1,000కిపైగా క్లావిస్ ఈవీ బుకింగ్‌లు నమోదయ్యాయి. ఇది భారత మార్కెట్లో కియా బ్రాండ్‌పై పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తోంది.
కారెన్స్ క్లావిస్ ఐస్ మోడల్ ఎస్‌యూవీ శక్తి, ఎమ్‌పివి సౌలభ్యం, మరియు ఫ్యామిలీ కార్ వెర్సటిలిటీని సమ్మిళితం చేస్తూ ఆధునిక ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. డ్యుయల్ 12.3 అంగుళాల డిస్ప్లే, బోస్ 8 స్పీకర్ సౌండ్ సిస్టమ్, 64 కలర్ అంబియంట్ లైటింగ్, డ్యుయల్ డాష్‌క్యామ్, బాస్ మోడ్ వంటి సౌకర్యాలతో ఇది కుటుంబ అవసరాలకు అనుకూలంగా రూపుదిద్దుకుంది.
క్లావిస్ ఈవీ మోడల్‌లో 171 పి.ఎస్. మోటార్, రెండు బ్యాటరీ ఎంపికలు (51.4 కిలోవాట్ మరియు 42 కిలోవాట్) ఉన్నాయి. త్వరితంగా ఛార్జింగ్ అయ్యే సామర్థ్యంతో పాటు 490 కిమీ వరకు సింగిల్ చార్జ్ రేంజ్‌ను అందిస్తుంది. ఇంతేకాకుండా, రెండు వేరియంట్‌లలోనూ లెవెల్ 2 అడాస్ సదుపాయాలు, 360డిగ్రీ సరౌండ్ వ్యూ మానిటర్, 6 ఎయిర్‌బ్యాగ్‌లు లాంటి అత్యాధునిక భద్రతా వ్యవస్థలతో వినియోగదారులకు అత్యుత్తమ భద్రతను అందిస్తోంది.

## పోకో ఎం7 ప్లస్ 5జి తో అద్భుత ఎంటర్టైన్‌మెంట్

**₹12,999 ప్రారంభం ధరతో ఆగస్టు 19న ఫ్లిప్‌కార్ట్‌లో లభించనున్న ఈ ఫోన్ ఎంటర్టైన్‌మెంట్‌కు మళ్లీ నిర్వచనమిస్తోంది.**




పోకో ఇండియా విడుదల చేసిన తాజా స్మార్ట్‌ఫోన్ ఎం7 ప్లస్ 5జి తమ సబ్ ₹15,000 విభాగాన్ని శక్తివంతంగా రూపొందించింది. దీని ప్రధాన ఆకర్షణలు ం 7000ఎమ్ఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 6.9 అంగుళాల ఎఫ్‌హెచ్‌డిం డిస్‌ప్లే, 144హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ ం దీన్ని బింజ్ వ్యూయింగ్, గేమింగ్, మరియు డేలీ యూజ్‌కు అనుకూలంగా నిలబెడతాయి. 1600 ఛార్జింగ్ సైకిళ్ల సామర్థ్యం కలిగిన దీర్ఘకాలిక బ్యాటరీతో పాటు, 18వా రివర్స్ ఛార్జింగ్ ద్వారా ఇతర డివైసులకూ పవర్ అందించగలదు.
స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్ 3 ప్రాసెసర్, టర్బో ర్యామ్ (అధికంగా 16జిబి వరకు) సమర్థవంతమైన మల్టీటాస్కింగ్‌ను అందిస్తాయి. 50ఎంపీ ఏఐ కెమెరా, ఐపీ64 వాటర్ %ఢ% డస్ట్ రెసిస్టెన్స్, రెండు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, నాలుగు సంవత్సరాల భద్రతా అప్డేట్లతో ఇది ఫ్యూచర్‌ప్రూఫ్ ఫోన్‌గా నిలుస్తోంది. దీని గ్రిడ్ డిజైన్, మ్యాట్ ఫినిష్ స్టైల్‌కు ఫ్లేవర్ జోడిస్తోంది.
పోకో ఎం7 ప్లస్ 5జి ఆగస్టు 19న మధ్యాహ్నం 12 గంటలకు ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే అమ్మకానికి వస్తుంది. ₹12,999 (6జిబిం128జిబి), ₹13,999 (8జిబిం128జిబి) ధరలకు లభించనున్న ఈ ఫోన్‌పై రూ. 1000 బ్యాంక్ డిస్కౌంట్ లేదా ఎక్స్చేంజ్ బోనస్ కూడా అందుబాటులో ఉంది. ఇది మాస్ మార్కెట్‌కు స్టైల్, పవర్, టెక్ ఎంటర్టైన్‌మెంట్‌ను అందించే అద్భుతమైన ఎంపికగా నిలుస్తోంది.

## రెడ్‌బస్ బడ్జెట్ హొటల్ సేవల్లోకి అడుగుపెట్టింది

**భారతదేశంలోని 2000కిపైగా నగరాల్లో, రూ.399 ప్రారంభ ధరతో రెడ్‌బస్ హొటల్స్ బడ్జెట్ ప్రయాణికుల కోసం విశ్వసనీయ వసతులు అందిస్తోంది.**

హొటల్స్, హొమ్‌స్టేలు, లాడ్జెస్, హొస్టల్స్‌తో వినియోగదారులకు సమగ్ర ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు రెడ్‌బస్ తన సేవలను విస్తరించింది. ప్రపంచంలో అతిపెద్ద ఆన్‌లైన్ బస్ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫార్మ్ అయిన రెడ్‌బస్, ఇప్పుడు 'రెడ్‌బస్ హొటల్స్' ద్వారా బడ్జెట్-ఫ్రెండ్లీ వసతుల రంగంలోకి ప్రవేశించింది. రూ. 399 ప్రారంభ ధరతో, ఇది 2000కిపైగా నగరాల్లో ప్రయాణికులకు నమ్మకమైన, శుభ్రమైన, మరియు సౌకర్యవంతమైన వసతులను అందిస్తోంది. ఇది ముఖ్యంగా చిన్న పట్టణాలు, టియర్ 3 మరియు అంతకంటే దిగువ ఉన్న ప్రాంతాలలో గల ఖాళీని పూరించేందుకు లక్ష్యంగా ఉంది.
ఈ కొత్త సేవలతో ప్రయాణికులు హొటల్స్, హొస్టల్స్, గెస్ట్‌హౌసెస్, హొమ్‌స్టేలు, మరియు లాడ్జలను బుక్ చేసుకునే అవకాశం పొందుతారు. ప్లాట్‌ఫార్మ్‌లో 45% వరకు డిస్కౌంట్‌లు అందుబాటులో ఉండగా, పండుగకాలాల్లో మరింత తగ్గింపు లభించనుంది. ఎక్కువగా బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్ల సమీపంలో ఉన్న హొటళ్లను ఎంపిక చేయడం వల్ల, షార్ట్ స్టేపై లేదా ట్రాన్సిట్ ప్రయాణాలపై ఉన్న వారికి ఇది ప్రయోజనకరంగా మారుతుంది. హొటల్ ఎంపికలో 'రెడ్‌బస్ ఛాయిస్' ట్యాగ్ ద్వారా ఏసి, వైఫై, టీవీ వంటి మౌలిక సదుపాయాలు గల ప్రాపర్టీలు గుర్తించగలుగుతారు. ముఖ్యంగా 18-36 ఏళ్ల మధ్య వయస్సు గల విద్యార్థులు, యువ ఉద్యోగులు, ప్రయాణ ప్రియుల నుంచి ఈ సేవలకు అధిక స్పందన వచ్చింది. రెడ్‌బస్ యాప్‌లో టికెట్ బుకింగ్ సమయంలోనే హొటల్ సూచనలు అందించడం ద్వారా వినియోగదారులకు మరింత సులభమైన అనుభవం లభిస్తోంది.

## ఈట్‌ఫిట్ ప్రొటీన్ ం ప్రోబయోటిక్ బ్లెండ్ విడుదల

**క్యూర్‌ఫుడ్స్ ఈట్‌ఫిట్ 24గ్రా ప్రొటీన్, 1 బిలియన్ సిఎఫ్‌యు ప్రోబయోటిక్స్‌తో కూడిన కొత్త బ్లెండ్‌ను విడుదల చేసింది.**




హెల్త్‌కేర్ ఫుడ్ బ్రాండ్ క్యూర్‌ఫుడ్స్‌కి చెందిన ఈట్‌ఫిట్, తాజాగా వే ప్రొటీన్ ం ప్రోబయోటిక్స్ బ్లెండ్ ను విడుదల చేసింది. ఇది ప్రతి స్కూప్‌కి 24గ్రాముల ప్రొటీన్ (ఇసోలేట్ ం కాన్సన్‌ట్రేట్) మరియు 1 బిలియన్ సిఎఫ్‌యు క్రి.పూ. 30ా ప్రోబయోటిక్స్‌ను అందిస్తుంది. ఈ ప్రత్యేక టూ-ఇన్-వన్ ఫార్ములా మసిల్ రికవరీ, స్ట్రెంత్, డైజెస్టివ్ హెల్త్, మరియు ఇమ్యూనిటీ పెంపు కోసం రూపొందించబడింది.
క్రి.పూ. 30ాఅనేది క్లినికల్‌గా పరిశీలించబడిన స్పోర్-ఫార్మింగ్ ప్రోబయోటిక్, ఇది జీర్ణవ్యవస్థను సమతుల్యం చేస్తుంది. ఇది వేడి, ఆర్ద్రత, పిహెచ్ స్థాయిల నుంచి రక్షణ కలిగి ఉంటుంది మరియు గట్‌లో జీవించి పని చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ బ్లెండ్ బెల్జియన్ చాక్లెట్ మరియు అన్‌ఫ్లేవర్డ్ వేరియంట్లలో, ప్రిజర్వేటివ్‌లేకుండా, మాంక్ ఫ్రూట్ ద్వారా సహజంగా తీపిగా ఉంటుంది. అథ్లెట్లు మరియు రెగ్యులర్ ఫిట్నెస్ ఎంటూసియాస్ట్‌ల కోసం రూపొందించిన ఈట్‌ఫిట్ ప్రొటీన్ంప్రోబయోటిక్స్ న్యూట్రిషన్‌ను రోజువారీ జీవనశైలిలో సులభంగా జోడించుకోవచ్చు. ఇది ఇప్పుడు 1కిలోలు ప్యాక్ మరియు 35గ్రా సాచెట్ రూపంలో అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ వేదికగా అందుబాటులో ఉంది. ఇది భారతీయ వినియోగదారులకు శరీర ధృఢతతో పాటు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించేందుకు మరొక అడుగు. "నేటి వినియోగదారులు, ముఖ్యంగా యువతరం, తమ శరీరంలోకి ఏమి వెళుతుందో అనే దాని గురించి గతంలో కంటే ఎక్కువ స్పృహతో ఉన్నారని మేము అర్థం చేసుకున్నాము.

## మహీంద్రా ఎన్యు ఐక్యూ ఎస్యువి కాన్సెప్ట్‌లు ఆవిష్కరణ

**మహీంద్రా కంపెనీ "గ్లోబల్ విజన్ 2027"లో భాగంగా, కొత్త మాడ్యులర్**



భారతదేశానికి చెందిన ప్రముఖ ఎస్‌యూవీ తయారీ సంస్థ మహీంద్రా, తన గ్లోబల్ విజన్ 2027 ప్రణాళికలో భాగంగా, సరికొత్త ఎన్యు ఐక్యూ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. ఈ విప్లవాత్మక మాడ్యులర్, మల్టీ-ఎనర్జీ నిర్మాణంపై ఆధారపడి నాలుగు కొత్త ఎస్‌యూవీ కాన్సెప్ట్ %–% విజన్.ఎస్, విజన్.టి, విజన్.ఎస్ఎక్స్ టి, విజన్.ఎక్స్ను విడుదల చేసింది. ఇవి 2027 నుంచి మార్కెట్‌లోకి రానున్నాయి.

ఈ కొత్త వాహనాల్లో ఆకర్షణీయమైన హార్ట్‌కోర్ డిజైన్, విశాల లోపలి స్థలం, సురక్షితమైన నిర్మాణం, ఆధునిక టెక్నాలజీ, పటిష్టమైన డ్రైవింగ్ అనుభూతి ప్రధాన ప్రత్యేకతలుగా ఉన్నాయి. నుబియుఎక్స్ టెక్నాలజీ ద్వారా అధునాతన ఫీచర్లను అందించే వీటిని, వివిధ రకాల డ్రైవ్ మరియు ఇంజిన్ కాంబినేషన్లకు అనుకూలంగా మార్చవచ్చు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రాజీ పడాల్సిన అవసరం లేకుండా ఈ ఎస్‌యూవీలు రూపొందించబడ్డాయి. ముంబై, బాన్‌బరీలోని గ్లోబల్ డిజైన్ స్టూడియోల్లో రూపొందించిన ఈ కాన్సెప్ట్, మహీంద్రా బ్రాండ్ యొక్క తదుపరి దశను సూచిస్తున్నాయి. "విరుద్ధాలు ఆకర్షిస్తాయి" అనే సిద్ధాంతంతో రూపొందించిన ఈ డిజైన్‌లు, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మహీంద్రా ఎస్‌యూవీల ప్రత్యేకతను గుర్తింపుతో పాటు సాహసానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపంగా నిలవనున్నాయని కంపెనీ అధికారులు తెలిపారు.

## ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా ఐపిఓకు సెబీ అంగీకారం

**తాజాగా రూ. 500 కోట్లపెట్టు బడిసమీకరణ**




ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా లిమిటెడ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం సెబీకి డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. రూ. 500 కోట్ల విలువైన ఈ ఇష్యూలో, సంస్థ తాజా షేర్ల జారీ ద్వారా నిధుల్ని సమీకరిస్తుండగా, 2.98 కోట్ల ఈక్విటీ షేర్లు ఆఫ్స్ (ఆఫర్ ఫర్ సేల్) రూపంలో విక్రయించనున్నారు. ప్రముఖ షేర్ హోల్డర్లైన పొట్టి వెంకటేశ్వరులు, రాజమౌళి, ప్రసాద్ రావు తదితరులు తమ వాటాలు విక్రయించనున్నారు. సేకరించే మొత్తం నుంచి రూ. 275 కోట్లు రుణాల తీర్చిదిద్దేందుకు, రూ. 118 కోట్లు కొత్త స్టోర్ల ఏర్పాటు కోసం, మిగిలిన మొత్తం సాధారణ వ్యాపార అవసరాలకు వినియోగించనున్నారు. ప్రస్తుతం కంపెనీ సౌతిండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణ సిల్క్స్ వంటి బ్రాండ్లతో 73 స్టోర్లను నిర్వహిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో సంస్థ కార్యకలాపాలు సాగుతోంది. 2025 ఆర్థిక సంవత్సరం నాటికి కంపెనీ రూ. 2,694 కోట్ల ఆదాయం, రూ. 104.4 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. అపరల్ మార్కెట్‌లో దక్షిణాదిలో 28% వాటాతో సంస్థ ఉన్నట్లు చెప్పబడింది. ఈ రంగం 2029 నాటికి రూ. 3 లక్షల కోట్ల మార్కెట్‌గా ఎదగనుందని అంచనాలు ఉన్నాయి. మోతీలాల్ ఓస్వాల్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## మహీంద్రా బీఈ6 బ్యాట్మాన్ ఎడిషన్ విడుదల

**బీఈ6 బ్యాట్మాన్ ఎడిషన్ ధర ₹27.79 లక్షలు**



మహీంద్రా అండ్ మహీంద్రా, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ గ్లోబల్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌తో కలిసి "బీఈ6 బ్యాట్మాన్ ఎడిషన్" అనే ప్రత్యేక ఎలక్ట్రిక్ ఎస్యూవీని ఆవిష్కరించింది. ఇది ప్రపంచంలో తొలి సినిమా ప్రేరణతో రూపొందిన వాణిజ్య వినియోగ కారుగా నిలిచింది. క్రిస్టఫర్ నోలన్ దర్శకత్వంలోని "ది డార్క్ నైట్ ట్రిలోజీ"కు శ్రద్ధాంజలిగా రూపొందించిన ఈ కార్‌ను 300 యూనిట్లకు మాత్రమే పరిమితం చేశారు. దాని ధర ₹27.79 లక్షలు. బుకింగ్స్ ఆగస్ట్ 23, 2025 నుంచి ప్రారంభమవుతాయి. డెలివరీలు సెప్టెంబర్ 20న, ఇంటర్నేషనల్ బ్యాట్మాన్ డే నాటి నుంచి ప్రారంభమవుతాయి.

ఈ ఎడిషన్‌లో ప్రత్యేకమైన సాటిన్ బ్లాక్ రంగు, ఆల్‌కెమీ గోల్డ్ కలర్ బ్రేక్ కాలిపర్లు, బ్యాట్మాన్ చిహ్నాలు అన్ని వైపులా అలంకరించబడ్డాయి. కార్ ఇంటీరియర్‌లో బ్రష్డ్ గోల్డ్ ప్లాక్, చార్కోల్ లెదర్ డాష్‌బోర్డు, స్యూడ్ మరియు లెదర్ సీట్లు, గోల్డ్ హైలైట్స్ ఉన్న స్టీరింగ్ వీల్, "బూస్ట్" బటన్‌పై బ్యాట్మాన్ లోగో వంటి అనేక ప్రత్యేక అంశాలు ఉన్నాయి. డిజైన్ ప్రతీ భాగం సినీ ప్రేమికులకు ఒక అనుభూతిని కలిగించేలా రూపొందించారు.

బీఈ6 బ్యాట్మాన్ ఎడిషన్ కేవలం ఓ వాహనం కాదు ం ఇది ఒక కలెక్టర్ ఎడిషన్. ప్రతీ డీటైల్ ఒక కథను చెబుతుంది. ఇండియాలోని భారీ బ్యాట్మాన్ అభిమానులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ఎడిషన్, ఆధునిక టెక్నాలజీకి సినిమాటిక్ లెగసీని కలిపే ఒక ప్రత్యేక కలయిక. ఎలక్ట్రిక్ మొబిలిటీలో ఈ కార్ ఓ మైలురాయి కానుంది.

## ఆథర్ ఇలెక్ట్రిక్ స్కూటర్లకు 'బాటరీ అజ్ ఏ సర్వీస్'

**ఆథర్ ఎనర్జీ మూడు కీలక కొత్త పథకాలు**



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడంతో, ఆథర్ ఎనర్జీ వాటిని మరింత సరసమైనవి, నమ్మదగినవి చేయడంపై దృష్టి పెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన బాటరీ అజ్ ఏ సర్వీస్ (బాస్) మోడల్ ద్వారా వినియోగదారులు బ్యాటరీను విడిగా నెలవారీగా చెల్లించేందుకు అవకాశం లభిస్తుంది. దీని ఫలితంగా అథర్ రిజ్టా ధర రూ. 75,999, అథర్450 సిరీస్ రూ. 84,341కు ప్రారంభమవుతున్నాయి (లక్నో ఎక్స్‌షోరూమ్ ధరలు). వినియోగదారులు తమ ప్రయాణ కిలోమీటర్ల ఆధారంగా బ్యాటరీ ఖర్చు చెల్లించవచ్చు. మొదటి సంవత్సరం ఉచితంగా ఫాస్ట్ ఛార్జింగ్ కూడా లభిస్తుంది. అష్యూర్డ్ బైబ్యాక్ ప్రోగ్రాం ఇప్పుడు మరింత విస్తరించబడింది. వినియోగదారులు మూడేళ్ల తర్వాత స్కూటర్‌కు అసలు విలువలో 60% వరకూ తిరిగి పొందే హామీని పొందవచ్చు. నాలుగేళ్లలో ఇది 50% వరకూ ఉండవచ్చు. ఇది రెండవ విక్రయ విలువపై ఉన్న సందేహాలను తగ్గించడంలో సహాయపడుతుంది. మార్చబడుతున్న మార్కెట్ పరిస్థితుల్లో వినియోగదారుల భద్రతకు ఇది గొప్ప అవకాశం. వాహన భాగాలపై విస్తృత వారంటీ (విస్తరించిన సమగ్ర వారంటీ) కూడా ప్రవేశపెట్టింది. ఇది 60,000 కిలోమీటర్లు లేదా 5 సంవత్సరాల వరకు వాహనంలోని ప్రధాన భాగాలను కవరేజ్ ఇస్తుంది. బ్యాటరీతోపాటు మోటర్, డ్యాష్‌బోర్డు, ఛార్జర్, మోటర్ కంట్రోలర్ వంటి 11 కీలక భాగాలు ఇందులో ఉన్నాయి. దీనివల్ల వినియోగదారులు భవిష్యత్తులో ఎలాంటి ఊహించని మరిణత ఖర్చులకు లోనవ్వకుండా ఉంటారు.

## గల్ఫ్ ఆయిల్ రికార్డు వృద్ధితో రూ. 1000 కోట్ల టర్నోవర్

**ఈవీ చార్జర్ యూనిట్ టైరెక్స్ ఆదాయం 163% వృద్ధి.**

గల్ఫ్ ఆయిల్ ఆర్థిక సంవత్సరం 26 ప్రారంభ త్రైమాసికం అత్యుత్తమ ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. స్టాండెలోన్ ఆదాయం రూ. 996 కోట్లను, కన్సాలిడేటెడ్ ఆదాయం రూ. 1,016 కోట్లను అధిగమించింది ం ఇది సంస్థ చరిత్రలో మొదటిసారి రూ. 1,000 కోట్ల మార్క్‌ను దాటి చెక్కింది. శాతం ఆధారంగా చూస్తే, ఆదాయం 13.7% వృద్ధి చెందగా, లాభం 12.9% పెరిగింది. మోటార్ సైకిల్ ఆయిల్ (ఎంసిఓ) విభాగంలో డబుల్ డిజిట్ వృద్ధి, బీ2బీ మరియు అగ్రి ఓఈఎమ్ విభాగాల్లోనూ బలమైన వృద్ధి కనిపించింది.

ఈవీ చార్జింగ్ రంగంలో గల్ఫ్ స్వామ్యంలోని టైరెక్స్, ఈ త్రైమాసికంలో రూ. 24 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తూ 163% వృద్ధిని సాధించింది. ఇది ఈవీ విభాగంలో సంస్థ దృఢ సంకల్పానికి నిదర్శనం. టైరెక్స్ ఇప్పుడు అల్ట్రా ఫాస్ట్ డిసి చార్జర్లను పరిచయం చేస్తూ సాంకేతికత ఆధారిత మార్గంలో ముందుకు సాగుతోంది. అలాగే, గల్ఫ్ ఫ్రైడ్ నూతన క్యాంపెయిన్ ద్వారా సిఎస్‌కె క్రికెటర్లతో భాగస్వామ్యం బలపరిచారు.



# వర్షంలో తడుస్తూ రాహుల్ జెండావందనం

యావత్ భారతావని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులను కీర్తించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రైవేటు సంస్థల్లోనూ జెండావిష్కర కనులపండువగా సాగింది. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సమయంలో రాహుల్ గాంధీ వర్షంలో తడిసి ముద్దవుతూ కనిపించారు. భారీ వర్షంలో గొడుగు లేకుండా నిలబడి కనిపించారు. ఈ ప్రత్యేక సందర్భంగా రాహుల్ దేశానికి శుభాకాంక్షలు తెలిపారు.లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్లో, "స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవాసులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ద్వారా సాధించిన ఈ స్వేచ్ఛ, భారతదేశాన్ని నిర్మించడానికి ఒక ప్రతిజ్ఞ ఇక్కడ న్యాయం సత్యం, సమానత్వంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి హృదయంలో గౌరవం, సోదరభావం ఉంటుంది. ఈ విలువైన వారసత్వం గర్వం, గౌరవాన్ని కాపాడుకోవడం పరస్పర ఐక్యత అనే జాతీయ సంకల్పాన్ని మనకు అందజేశారు. ఒక వ్యక్తి ఒక ఓటు అనే సూత్రం ద్వారా మనకు సంపన్నమైన ప్రజాస్వామ్యాన్ని అందించారు. మన స్వేచ్ఛ, రాజ్యాంగం.. దాని సూత్రాలను రక్షించాలనే మా సంకల్పం దృఢమైనది. జై హింద్! జై భారత్! " అంటూ పేర్కొన్నారు.



# భారత్‌కు రక్షణగా సుదర్శన చక్ర

● 2035 నాటికి రూపకల్పన పూర్తి ● దేశంలోని సున్నిత ప్రాంతాల చుట్టూ బహుళ అంచెల రక్షణ వలయం
● అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదు ● గాలి, నేల, సముద్రాల్లో శత్రు దాడులను ధీటుగా ఎదుర్కొనగలం
● అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానం ● సింధూ జలాల విషయంలో మనహక్కులను వదులుకోం
● స్వాతంత్ర్య దినోత్సవం వేళ ప్రధాని మోదీ కీలక ప్రకటన




న్యూఢిల్లీ : సుదర్శన్ చక్రపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. శ్రీకృష్ణుడు అందించిన స్ఫూర్తితో 2035కల్లా దేశానికి సుదర్శన చక్రాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇందుకోసం సుదర్శన్ చక్ర మిషన్ను భారత్ ప్రారంభించబోతోందని తెలిపారు. దీనిలో భాగంగా అధునాతన సాంకేతికతతో దేశవ్యాప్తంగా ఉన్న సున్నిత ప్రాంతాల చుట్టూ బహుళ అంచెల రక్షణ వలయాన్ని సిద్ధం చేస్తామన్నారు.భారత్కు చెందిన వ్యూహాత్మక ప్రదేశాలు, ప్రధాన నగరాలు, మతపరమైన ప్రదేశాలకు శత్రువుల దాడుల నుంచి రక్షణ కల్పించడమే సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ లక్ష్యమని ప్రధాని మోదీ చెప్పారు. శుక్రవారం రోజు భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ఆయన ప్రసంగించారు. సుదర్శన్ చక్ర మిషన్ దేశానికి అధునాతన నిఘా వసతులను అందిస్తుందని ప్రధాని చెప్పారు. గాలి, నేల, సముద్రాల్లో శత్రు దాడులను ధీటుగా ఎదుర్కోగలిగే సామర్థ్యాలను ఇది అందిస్తుందన్నారు.

**ఐరన్ డోమ్ కంటే అధునాతన ఫీచర్లు**

భారత సిద్ధం చేసుకోబోయే సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థలో ఇజ్రాయెల్కు చెందిన ఐరన్ డోమ్ కంటే అధునాతన ఫీచర్లు ఉంటాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీనిలోని బహుళ అంచెల రక్షణ వలయం శత్రు దాడుల నుంచి దేశానికి సమగ్రమైన రక్షణ కల్పించగలదని అంటున్నారు. ఇజ్రాయెల్ 2010 సంవత్సరం నుంచే ఐరన్ డోమ్ను వినియోగిస్తోంది. పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు, లెబనాన్కు చెందిన హిజ్బుల్లా మిలిటెంట్లు ప్రయోగించే రాకెట్లను అడ్డుకొని కూల్చేయడంలో ఐరన్ డోమ్ 90 శాతం సక్సెస్ రేటును కలిగి ఉంది. అంతకంటే మెరుగైన సామర్థ్యం, ఫీచర్లతో సుదర్శన్ చక్రను సిద్ధం చేసుకోవాలని భారత్ భావిస్తోంది.

**హై పవర్ డెమోగ్రఫీ మిషన్తో చొరబాటుదారుల ఆగడాలకు చెక్ :** భారత సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటుదారుల ఆగడాలకు చెక్ పెట్టేందుకు హై పవర్ డెమోగ్రఫీ మిషన్ను ప్రారంభిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. దేశ సరిహద్దు ప్రాంతాల్లోని అమాయక గిరిజనులను తప్పుదోవ పట్టించి వారి భూములను కబ్జా చేసేందుకు చొరబాటుదారులు కుట్రలు పన్నుతున్నారని ఆయన మండిపడ్డారు. దీన్ని ఉపేక్షించేది లేదన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే జనాభాలో మార్పులు వస్తే, అది దేశ భద్రతకే ముప్పును తెస్తుందని మోదీ చెప్పారు. ఏ దేశం కూడా తమ సరిహద్దు ప్రాంతాలను చొరబాటుదారుల చేతిలో పెట్టదన్నారు. చొరబాటుదారులు సరిహద్దు ప్రాంతాల్లోని సోదరీమణులు, ఆడబిడ్డలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రధాని తెలిపారు. భారతదేశ యువతకు దక్కాల్సిన జీవనోపాధిని వాళ్లు తస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంక్షోభానికి బీజాలు వేసే ఇలాంటి కుట్రలను భగ్నం చేసేందుకే హై పవర్ డెమోగ్రఫీ మిషన్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

**ప్రపంచ మార్కెట్లో మన సామర్థ్యం :** అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారన్న మోదీ.. అన్ని సందర్భాల్లో వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

**ఆపరేషన్ సిందూర్తో సమాధానం..**

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం.

అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్ది, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

**నిరుద్యోగులకు ప్రత్యేక పథకం :** ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు. ప్రధాని కొత్తగా ప్రైవేట్ ఉద్యోగంలో చేరిన యువతకు గుడ్న్యూస్. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రైవేటు సెక్టార్లో కొత్తగా ఉద్యోగాల్లో చేరేవారికోసం కొత్త పథకాన్ని ప్రకటించారు. దాని పేరు 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన'. ఈ పథకం కింద ప్రైవేట్ రంగంలో తొలిసారి ఉద్యోగం పొందిన యువతకు ప్రభుత్వం నేరుగా రూ.15 వేలు అందిస్తుంది. కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి యజమానులకు ఇదొక ప్రోత్సాహకంగా నిలుస్తుంది. 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన' స్కీమ్లో భాగంగా రూ.15వేలు పొందడానికి అర్హతలేంటి? దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవచ్చు? తదితర వివరాలు తెలుసుకుందాం.



**2027 జులై 31 వరకు :** 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన' పథకం కింద 2027 జులై 31 వరకు ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగం పొందే ఎవరికైనా ప్రభుత్వం రెండు విడతలుగా రూ.15,000 చెల్లిస్తుంది. 2025 ఆగస్టు 1 నుంచి కొత్తగా ఉద్యోగంలో చేరిన ప్రైవేటు ఉద్యోగులు ఈ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరిన 6 నెలల తరువాత సగం డబ్బులు, 12 నెలల తరువాత మిగతా సగం డబ్బులు సదరు ఉద్యోగికి అందిస్తుంది. అదే విధంగా అదనపు ఉద్యోగులను నియమించుకున్న ప్రైవేటు యజమానులకు కూడా ప్రోత్సాహకాలు కేంద్రం అందిస్తుంది. ఈ పథకం కోసం కేంద్రం మొత్తం వ్యయం రూ.99,446 కోట్లను వెచ్చించనుంది. నెలకు రూ.1లక్ష లోపు జీతం పొందే ఉద్యోగులందరూ ఈ స్కీమ్కు అర్హులు. ఈ పథకం ద్వారా 3.5 కోట్లకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**పథకం పొందేందుకు అర్హతలు :** మొదటిసారి ఉద్యోగంలో చేరి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్ఓ)లో నమోదు చేసుకున్న ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది.

ఉద్యోగి 2025 ఆగస్టు 1 నుంచి 2027 జులై 31 మధ్య ఈపీఎఫ్ఓ నమోదిత సంస్థలో చేరాలి.

2025 ఆగస్టు 1కి ముందు ఈపీఎఫ్ఓ లేదా మినహాయింపు ట్రస్ట్లో సభ్యుడిగా ఉండకూడదు.

2025 ఆగస్టు నుంచి లేదా ఆ తర్వాత ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ చేయాలి.

ఉద్యోగి నెలవారీ జీతం రూ.లక్ష లేదా అంతకంటే తక్కువ ఉండాలి.

కనీసం ఆరు నెలల పాటు ఒకే సంస్థలో నిరంతరం ఉద్యోగం చేయాలి.

పథకం వల్ల ప్రయోజనాలు

మొత్తం ప్రోత్సాహకం- రూ.15,000

మొదటి విడత 6 నెలల సర్వీస్ తర్వాత చెల్లిస్తారు.

రెండో విడత 12నెలల సర్వీస్ తర్వాత చెల్లిస్తారు.

దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహించడానికి రెండో విడత నగదును సేవింగ్స్ ఖాతాలో జమ చేస్తారు.

ఈ స్కీమ్ కింద ఏ కంపెనీలు దరఖాస్తు చేసుకోవచ్చు?

ఈపీఎఫ్ఓలో నమోదైన సంస్థలు

ఈపీఎఫ్ చట్టం కింద మినహాయింపు పొందిన యూనిట్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

ఇప్పటికే ఉన్న సిబ్బంది సంఖ్య కంటే ఎక్కువ కొత్త ఉద్యోగాలను సృష్టించే కంపెనీలు

సిబ్బంది 50 కంటే తక్కువ ఉంటే, కనీసం ఇద్దరు ఉద్యోగులను అదనంగా నియమించుకోవాలి

సిబ్బంది 50 కంటే ఎక్కువ లేదా సమానంగా ఉంటే, కనీసం ఐదుగురు ఉద్యోగులను అదనంగా నియమించుకోవాలి.

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన కింద యజమాని ప్రయోజనాలు

ఒక కంపెనీ అదనపు ఉద్యోగులను నియమించుకుంటే, ఒక్కో ఎంప్లాయికి రూ.3000 చొప్పున సంస్థకు ప్రభుత్వం ఇస్తుంది.

రెండు సంవత్సరాలు ప్రోత్సాహకాలు అందుతాయి. (తయారీ రంగానికి 4 సంవత్సరాలు)

ఈ రెండేళ్లలో నాలుగు విడతల్లో ప్రోత్సాహకాలను కంపెనీలు పొందుతాయి.

పాన్-లింక్డ్ బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ

ఈ స్కీమ్ కింద యజమాని ఎలా బెనిఫిట్స్ పొందొచ్చు?

శ్రమ్ సువిధ పోర్టల్ ద్వారా ఈపీఎఫ్ఓ కోడ్ను పొందాలి.

ఈపీఎఫ్ఓ యజమాని లాగిన్ పోర్టల్లో నమోదు చేసుకోవాలి.

నెలవారీ జీతం రూ.1 లక్షలోపు ఉన్న కొత్త ఉద్యోగులను నియమించుకోవాలి.



పీఎఫ్ కాంట్రిబ్యూషన్ ఉన్న వారి ఈసీఆర్ రిటర్నులను దాఖలు చేయాలి.

**ఒకప్పుడు తిండిగింజల కోసం :** "అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

**త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్లు :** "స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్లు మార్కెట్ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు :** ఇంధనం విషయంలోనూ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సి ఉందని మోదీ పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు దేశం నడవాల్సి ఉందన్నారు. అణుఇంధనం వైపు కూడా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అణు విద్యుత్లో ప్రైవేటు పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డీజిల్, పెట్రోల్ దిగుమతులపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొత్త ఇంధనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలనేది లక్ష్యమన్నారు. దిగుమతులు తగ్గితే స్వయంసమృద్ధి సాధ్యమని, నేడు ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతోందన్నారు.

**భారీ భద్రత**

ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 3 వేల మంది ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉన్నారు. మహానగరం యావత్తు కెమెరా నిఘాను పటిష్ఠం చేశారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీ వరుసగా 12వసారి ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేశారు. రెండు ఎంఐ 17 హెలికాప్టర్లు ఇక్కడ పూలవర్షం కురిపించాయి.

**ప్రసంగంలోనూ ప్రధాని రికార్డు :** స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరో రికార్డు సాధించారు. 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఏకధాటిగా 103 నిమిషాల (గంట 43 నిమిషాలు) పాటు ప్రసంగించారు. శుక్రవారం ఉదయం 7.34 గంటలకు తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, 9.17 గంటలకు ముగించారు. గత ఏడాది 98 నిమిషాల (1 గంట 38 నిమిషాలు)పాటు మాట్లాడిన మోదీ, ఇప్పుడు తన రికార్డును తానే అధిగమించారు.

ఈసారి 103 నిమిషాల పాటు మాట్లాడగా, ఇప్పటి వరకు స్వాతంత్ర్య భారత చరిత్రలో ఏ ప్రధాని కూడా ఇంత సుదీర్ఘంగా ప్రసంగించకపోవడం గమనార్హం. 1947లో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ (1 గంట 12 నిమిషాలు) 72 నిమిషాల పాటు ప్రసంగం చేశారు. ఆ తర్వాత దాన్ని మోదీ 2015లో 88 నిమిషాల (1 గంట 28 నిమిషాలు) ప్రసంగంతో బద్దలు కొట్టారు. 2016లో 96 నిమిషాలు ప్రసంగించారు. 2017లో 56 నిమిషాల్లో ముగించారు.

**ఇందిర రికార్డు బద్దలు**

మరోవైపు, ఇప్పటివరకు ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా 12 సార్లు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాలు చేశారు. దీంతో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రికార్డును బద్దలుకొట్టారు. మొత్తంగా ఇందిర ప్రధానమంత్రిగా 16 సార్లు ప్రసంగాలు చేశారు. ఇందిరా గాంధీ హత్య తర్వాత, రాజీవ్ గాంధీ ఐదుసార్లు ప్రధానమంత్రి ప్రసంగ గౌరవాన్ని అందుకున్నారు.వీపీ సింగ్ 1990లో ఒక్కసారి, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ఎర్రకోట నుంచి వరుసగా నాలుగు సంవత్సరాలు (1991 నుంచి 1995 వరకు) దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. హెచ్డీ దేవెగౌడ, ఇందర్ కుమార్ గుజ్రాలో వరుసగా 1996, 1997లో ఒకసారి చొప్పున మాట్లాడారు.మార్చి 1998 నుంచి మే 2004 వరకు దేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన అటల్ బిహారీ వాజ్పేయీ ఆరుసార్లు ప్రసంగించారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లపాటు మన్మోహన్ సింగ్ దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గత సంవత్సరం, ప్రధానమంత్రి మోదీ వరుసగా 11వ సారి జాతీయ జెండాను ఎగురవేసి మన్మోహన్ సింగ్ రికార్డును బద్దలు కొట్టారు. ఇప్పుడు 12వసారి త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

# జమ్ములో క్లౌడ్ బరస్ట్

**60కి చేరిన మరణాలు**



జమ్ము:జమ్ముకశ్మీర్ కొండల్లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) బీభత్సం సృష్టించిన ఘటనలో మృతుల సంఖ్య 60 మందికి చేరింది. 100 మందికిపైగా గాయపడ్డారు. ఈ మేరకు శ్రీనగర్లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. మరోవైపు, ప్రస్తుత పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరాతీశారు.కిశ్త్వాడ్ జిల్లాలోని చశోతీ గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఆకస్మిక వరదల సంభవించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళు_న్న యాత్రికులపై విరుచుకుపడింది. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. అయితే ఘటనాస్థలిలో సహాయక చర్యలు ఇంకా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందం చశోతీ గ్రామానికి ఇప్పటికే చేరుకుంది.అయితే చశోతీ గ్రామంలో పరిస్థితిపై మోదీ ఆరా తీశారు. అందుకుగాను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో మాట్లాడారు. అన్ని విధాలుగా కేంద్రప్రభుత్వం సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, చనిపోయిన వారిలో ఇప్పటి వరకు 21 మృతదేహాలను గుర్తించినట్లు జమ్ముకశ్మీర్ అధికారులు వెల్లడించారు.ఆకస్మిక వరద తర్వాత ప్రజలు, యాత్రికులకు సహాయం చేయడానికి చశోతీ గ్రామం నుంచి 15 కి.మీ దూరంలో ఉన్న పద్దర్లో కంట్రోల్ రూమ్-కమ్-హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేశారు అధికారు. అందుకుగాను ఐదుగురు అధికారులను విధుల్లో నియమించారు. విషాదం జరిగినప్పటి నుంచి హెల్ప్ డెస్క్కు అనేక కాల్లు వచ్చాయని అధికారులు తెలిపారు. 67 మంది తప్పిపోయినట్లు వాళ్ల కుటుంబసభ్యులు తెలిపారని చెప్పారు.

**ఏం జరిగిందంటే?**

ఏటా జరిగే మచైల్ మాతా యాత్ర చశోతీ గ్రామం మీదుగా సాగుతుంది. వాహనాల్లో అక్కడికి వచ్చిన భక్తులు, 9,500 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయానికి 8.5 కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్తారు. ఎప్పటిలాగే భారీగా భక్తులు గురువారం చశోతీకి చేరుకున్నారు. ఆ సమయంలో మధ్యాహ్నం 12, 1 గంటల మధ్య వరద ఒక్కసారిగా విరుచుకుపడింది.దీంతో సామూహిక వంటశాలతోపాటు సమీపంలోని దుకాణాలు, సెక్యూరిటీ అవుట్పోస్టు కొట్టుకుపోయాయి. బురద నీరు, సిల్ట్, శిథిలాలు కొండపై నుంచి వేగంగా కొట్టుకొచ్చాయి. క్షణాల్లో మొత్తం ధ్వంసమైంది. ఇళ్లు పేకమేడల్లా కొట్టుకుపోయాయి. పెద్ద బండరాళ్లు దిగువకు వచ్చి పడడంతో రోడ్లు మూసుకుపోయాయి. పెను విషాదం నేపథ్యంలో మచైల్ మాతా యాత్రను నిలిపేశారు. జులై 25న ప్రారంభమైన యాత్ర, సెప్టెంబరు 5న ముగియాల్సి ఉంది.

# పాక్, పీవోకేలో వర్ష బీభత్సం

**150 మందికి పైగా మృతి, ఇళ్లు ధ్వంసం!**



పెసావర్ : పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తోన్న వర్షాలకు భారీ ప్రాణ నష్టం సంభవించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో 154 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. అనేక మందికి గాయాలైనట్లు తెలిపారు. పీవోకేలోని గిల్గిత్- బాల్టిస్థాన్లో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్లోనే అధిక మరణాలు సంభవించినట్లు అధికారులు తెలిపారు.బునేర్ జిల్లాలో 75 మంది మృతి చెందగా.. మాన్సెహ్రా జిల్లాలో 17 మంది, బాజౌర్, బాటాగ్రామ్ జిల్లాల్లో 18 మంది చొప్పున మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్లో గురువారం రాత్రి నుంచి పలు ప్రాంతాల్లో మేఘ విస్ఫోటం, ఆకస్మిక వరదల ప్రభావంతో పలువురు చిన్నారులు సహా 125 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు, సైన్యం, స్థానికులు సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అనేకమంది గల్లంతైనందున మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ప్రతినిధి ఫైజీ మీడియాకు తెలిపారు.ఈ వరదల ధాటికి పదుల సంఖ్యలో ఇళ్లు ధ్వంసం కాగా.. వాహనాలు, స్కూళ్లు, ఆరోగ్య కేంద్రాలు కొట్టుకుపోయాయి. నీలమ్ వ్యాలీ వద్ద ఉన్న పర్యాటకులను సురక్షితంగా తరలించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు వంతెనలు సైతం కొట్టుకుపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంకా అనేక మంది తప్పిపోయినందున మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఫైజీ తెలిపారు.

# ఎస్‌యు-30 ఎస్ఎం ఫైటర్ జెట్ మిస్సింగ్

● ట్రంప్‌ను కలవడానికి ముందు పుతిన్‌కి దెబ్బ.
● జెట్ ధర దాదాపు 50 మిలియన్ డాలర్లు
● రియాజాన్‌లో మందుగుండు సామగ్రి కర్మాగారంలో భారీ పేలుడు



మాస్కో : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ను కలవడానికి ముందు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్కు పెద్ద దెబ్బ తగిలింది. రష్యా అత్యాధునిక ఎస్యు-30 ఎస్ఎం ఫైటర్ జెట్ నల్ల సముద్రం సమీపంలో అదృశ్యమైందని ఉక్రెయిన్ నేవీ పేర్కొంది. ఈ జెట్ ధర దాదాపు 50 మిలియన్ డాలర్లు (సుమారు 415 కోట్లు) ఉంటుందని చెబుతున్నారు. ఇది మాత్రమే కాకుండా రష్యాలోని రియాజాన్ ప్రాంతంలోని ఒక మందుగుండు సామగ్రి కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ సంఘటనలు అలాస్కా పర్యాటనకు ముందు పుతిన్కు పెద్ద ఎదురుదెబ్బ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ నేవీ ప్రకారం.. గురువారం స్నేక్ ఐలాండ్ (జ్మియిని ద్వీపం)కి ఆగ్నేయంగా ఒక మిషన్ కారణంగా రష్యాకు చెందిన ఎస్యు-30 ఎస్ ఎం ఫైటర్ జెట్ కూలిపోయింది. ఇది ట్విన్-ఇంజన్, రెండు సీట్ల మల్టీరోల్ ఫైటర్. తరువాత రష్యన్ నావికాదళం పైలట్ల కోసం అన్వేషణ, వారి రక్షణ కోసం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లో సముద్ర ఉపరితలంపై ఫైటర్ జెట్ శిథిలాలు కనిపించాయి.ఈ ఫైటర్ జెట్ గాలిలో శత్రువుపై ఆధిపత్యం చెలాయించడానికి అలాగే భూమిపై దాడులకు వినియోగిస్తున్నారు. ఉక్రేనియన్ నిఘా సంస్థలు రష్యన్ రేడియో సమాచార ప్రసారాలను అడ్డగించడంతో జెట్ విమానంతో సంబంధాలు తెగిపోయాయని పేర్కొన్నాయి. తరువాత రష్యన్ నావికాదళం పైలట్ల కోసం అన్వేషణ, వారి రక్షణ కోసం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లో సముద్ర ఉపరితలంపై ఫైటర్ జెట్ శిథిలాలు కనిపించాయి. ఇది రష్యా ఇర్కుట్ కార్పొరేషన్ అభివృద్ధి చేసిన 4ం తరం బహుళ యుద్ధ విమానం. ఈ ఫైటర్ జెట్లో థ్రస్ట్-వెక్టరింగ్ ఇంజిన్లు, దశలవారీ రాడార్, అధునాతన ఏవియానిక్స్తో రూపుద్దిదుకుంది. ఇది గాలి, భూమిపై రెండింటిలోనూ ఒకేసారి మిషన్లను నిర్వహించగలదు. భద్రత బాధ్యత, నిర్వహణ కంపెనీ యజమాని ఆధ్వర్యంలో ఉందని రష్యన్ పరిశ్రమ, వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.ఈరోజు పుతిన్, ట్రంప్ సమావేశం కానున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వైట్ హౌస్, క్రెమ్లిన్ రెండూ ధ్రువీకరించాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఈ సమావేశంలో పాల్గొనాలని అమెరికా కోరుకుంది, కానీ పుతిన్ దీనిపై అభ్యంతరం తెలిపినట్లు సమాచారం. 2018 హెల్సింకి శిఖరాగ్ర సమావేశం తర్వాత ఇద్దరు నాయకుల మధ్య జరుగుతున్న మొదటి అధికారిక సమావేశం.

# అణు యుద్ధానికి భారత్, పాక్- నేనే దాన్ని ఆపా'

● ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రధాన యుద్ధాలు ముగిసాయి ● మళ్లీ పాతపాటే పాడిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్



వాషింగ్టన్ : తనను తాను శాంతి దూతగా ప్రమోట్ చేసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా యుద్ధాలను తానే ఆపినట్లు పదే పదే సొంత డబ్బా కొట్టుకుంటున్నారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ యుద్ధంపై కూడా పదేపదే కామెంట్స్ చేస్తున్నారు. ఇరు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే నివారించానని మీడియా ముందు చెప్పిన ట్రంప్, తాజాగా మరోసారి అదే కామెంట్ చేశారు. భారత్- పాకిస్థాన్ మధ్య సంభవించబోయే అణు యుద్ధాన్ని తానే నివారించానని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో అలాస్కాలో జరగబోయే సమావేశం గురించి నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు.తన అధ్యక్ష పదవీకాలంలో ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రధాన యుద్ధాలు ముగిసాయని ట్రంప్ చెప్పారు. 37 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక యుద్ధం, 31 ఏళ్లుగా సాగుతున్న కాంగో%-%రువాండా ఘర్షణతో పాటు మరో నాలుగు యుద్ధాలను కేవలం ఆపడం మాత్రమే కాదు, శాంతిని కుదిర్చినట్లు తెలిపారు. భారత్-పాకిస్థాన్ మధ్య పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా ఉండగా, ఆరు, ఏడు విమానాలు కూలాయని, ఈ క్రమంలో ఇరు దేశాలూ అణుయుద్ధానికి సిద్ధమవగా తానే ఆపినట్లు ట్రంప్ గొప్పలకు పోయారు. పుతిన్తో జరగబోయే సమావేశానికి ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఖండించిన భారత్ :** ట్రంప్ వాదనలను గతంలోనే భారత్ ఖండించింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేదని, ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల భారత ఎయిర్ చీఫ్ మార్షల్ స్టాఫ్ అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్కు చెందిన ఐదు ఫైటర్ జెట్లతో పాటు మరో పెద్ద విమానాన్ని భారత్ కూల్చివేసిందని వెల్లడించారు. అయితే పాకిస్థాన్ ఈ వాదనను తిరస్కరించింది.

**అలాస్కా వేదికగా చర్చలు :** రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు పలికేందుకు ట్రంప్ శుక్రవారం అలాస్కాలో పుతిన్తో సమావేశం నిర్వహించారు. . ఈ భేటీ ఉక్రెయిన్లో శాంతికి దారి తీస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. పుతిన్తో జరగబోయే మొదటి సమావేశం కేవలం యుద్ధాన్ని ఆపడం కోసం రంగం సిద్ధం చేయడం కోసమే అన్నారు. ఆ తర్వాత జరిగే రెండో సమావేశంలోనే అసలు చర్చ ఉంటుందని చెప్పారు. ఈ రెండో సమావేశానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, కొన్ని యూరోపియన్ దేశాల నాయకులు కూడా హాజరుకావచ్చని ట్రంప్ తెలిపారు.ఉక్రెయిన్ యుద్ధం ఎటువంటి కారణం లేకుండా ప్రారంభమైందని ట్రంప్ అన్నారు. తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఈ యుద్ధం అసలు జరిగేదే కాదని నొక్కి చెప్పారు. ఇది జో బైడెన్ యుద్ధం అని మరోసారి పునరుద్ఘాటించారు. పుతిన్, జెలెన్స్కీ శాంతిని కోరుకుంటున్నారని, వాళ్లు కలిసి పనిచేస్తే అది చాలా గొప్ప విషయం అవుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

# హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు, తక్కువ కాదు

● రెండూ రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు ● ఒకదానికొకటి ఎక్కువ కాదు, తక్కువ కాదు ● స్పష్టం చేసిన సీజేఐ బీఆర్ గవాయ్

న్యూఢిల్లీ : మన రాజ్యాంగం ప్రకారం, హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఉన్నతమైనది కాదు, అలా అని తక్కువ కూడా కాదని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. కనుక ఒక న్యాయమూర్తి పదవికి, నిర్దిష్ట వ్యక్తి పేరు సిఫార్సు చేయమని హైకోర్టు కొలీజియంను, సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదని ఆయన స్పష్టం చేశారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్సీబీఏ) నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్సీబీఏ అధ్యక్షుడు వికాస్ సింగ్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. నిజానికి సదరు న్యాయవాదులు హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేయకపోయినప్పటికీ, వారిని న్యాయమూర్తుల పదవికి పరిగణించాలని కోరారు.అలా సిఫార్స్ చేయలేం దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, "ఫలానా వ్యక్తి పేరును న్యాయమూర్తి పదవికి సిఫార్స్ చేయమని హైకోర్టు కొలీజియంను సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదు. ఎందుకంటే, రాజ్యాంగం ప్రకారం, సుప్రీంకోర్టు- హైకోర్టు అలా అని తక్కువ కూడా కాదు. అందువల్ల న్యాయమూర్తుల నియామకంపై హైకోర్టు కొలీజియమే మొదటగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారు సిఫార్సు చేసిన పేర్లనే మేము పరిగణిస్తాం. 10-15 నిమిషాలు లేదా అరగంట పాటు అభ్యర్థులతో సంభాషించిన తరువాత, వారిలో న్యాయమూర్తి పదవికి ఎవరు అర్హులో తెలుసుకోవడానికి, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం ఈ సందర్భంగా 1855 నాటి ఝూర?ండ్లోని సంతాల్ (హుల్) తిరుగుబాటు నుంచి మహారాష్ట్రలోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వరకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని సీజేఐ గుర్తు చేసుకున్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, బీఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలాం



ఆజాద్ మాటలను ఉటంకించారు. స్వతంత్ర పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన ప్రజాస్వామ్య సమాజానికి పునాదిగా ఉండే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాలను ప్రోత్సహించడం, రక్షించడం న్యాయవాదుల, న్యాయమూర్తుల బాధ్యత అని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు.

# అత్యుత్తమ అధికారులకు అవార్డులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ ఎసిపి పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆయన 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు.

అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహోనత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డురావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**● దేశంలో ఆర్థిక సామాజిక అసమానతలు రూపుమాపాలి ● అందుకు యువత పోరాడాలి**

**● బీసీ భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పేదరికం, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత లేని దేశంగా, ఆకలి అజ్ఞానం ఆర్థిక సామాజిక – అసమానతలు, దోపిడి, పీడన వివక్ష , అణచివేతలు లేని దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దాలని అందుకు విద్యార్థులు యువకులు పోరాటం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలువునిచ్చారు. నేడు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కృష్ణయ్య జాతీయ జెండా ఎగురవేసి ప్రసంగించారు. కృష్ణయ్య అంబర్ పెట్ తో సహా 20 బి.సి కాలేజీ హాస్టల్ లలో, బి.సి కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరు వేశారు. భారతదేశాన్ని అగ్ర దేశంగా తీర్చిదిద్దడానికి విద్యార్థులు యువత తీవ్రంగా కృషి చేయాలని పిలువునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రదేశంగా రూపొందుతుంది. యువత చేతిలోనే దేశ భవితయుంది. 100% అక్షరాక్షత కలిగిన దేశంగా భారతదేశం అడుగుల వేయాలి. ఉన్నోడికి లేనోడికి ఒకే విద్య అందించాలని యువతకు రాజకీయాలకు రావాలని పిలువునిచ్చారు. భారతదేశం అగ్రదేశంగా మార్చేందుకు యువత మేధాశక్తి రూపొందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృషి చేయాలని తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఇంకా 48 శాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. అభివృద్ధి ఫలాలు ఈ వర్గాలకు అందడం లేదు. దేశ సంపద ఒక శాతం ప్రజల చేతుల్లోనే 95 శాతం సంపద కేంద్రీకృతం అయిఉంది. దీనిని వికేంద్రీకరణ చేసే విధానాలు కావాలి. ఒకరి ఇంట్లో వండిన అన్నం తినే వారు లేక పడేస్తున్నారు – ఇంకొకరి ఇంట్లో అన్నం లేక పస్తులు ఉంటున్నారు. ఒకరు కోట్ల రూ. బ్యాంకు బాలెన్సు తో ఏలా ఖర్చు పెట్టాలో తెలియని వర్గం ఇంకొక వైపు డబ్బులు లేక జీవితం సాఫీగా నడుపలేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకొనే వర్గం అలాగే ఒక పెద్ద బంగ్లాలో 40 రూములుంటే ఇద్దరు ముగ్గురు ఉన్నారు. ఇంకొక వైపు ఇళ్ళు లేక అద్దె ఇంట్లో ఒక రుములోనే ఆరు మంది గుడిసెలలో ఉన్న తీరు ఉంది. ఈ అసమానతలు తొలగిపోవాలి. అందుకోసం ప్రభుత్వ విధానాలు మార్చే వ్యవస్థ కోసం విధ్యార్థులు పోరాటాలు చేయాలని పిలువునిచ్చారు. ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ స్వాతంత్ర్య వస్తే భారతదేశంలో సామాన్యుడికి అవసరమైన విద్య, వైద్య, ఉద్యోగాలు, ఉపాది అవకాశాలు, వనరులపై సాధికారత సాధ్యమవుతుందని మన నేతలు కళలు కన్నారు. రాజ్యాంగం నిర్మాణంతో మన హక్కులు పరీక్ష సమానంగా ఇచ్చారు. కానీ నేటి భారతదేశ సమకాలీన, ఆర్థిక, రాజకీయ, సామాజిక, వాతావరణంలో భారత స్వతంత్ర మూల సిద్ధాంతం విస్మరించబడి ధనికులు ఇంకా ధనికులుగా మారుతూ లెక్కలేనంత సంపాదనతో, రాజకీయ అధికారంతో తులతూగుతూ ఉండగా, పేదవారు – మధ్య తరగతి వారు ఎండిన పేగులతో, మాడిన డొక్కలతో, రెక్కాడితేగాని – డొక్కా డని దుర్భర పరిస్థితిలో ఇంకా కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రపంచ దేశాలలో అఖండంగా వెలిగిపోతున్న భారతావని సాంకేతిక ఎదుగుదలతో అద్భుతాలను సృష్టిస్తూ, అంతరిక్షంలో చంద్రయాన్ లాంటి వినూత్న ఆవిష్కరణలతో ఐ.టిలో విప్లవంతో ప్రపంచానికే మార్గదర్శకంగా ముందుకు దుసుకుపోతున్నాము. ప్రధాన మోడి అవినీతిని అంతమొందించే దిశగా ప్రయాణం చేస్తున్నాం. అలాగే రైతులకు నిరంతర విద్యుత్, పెట్టుబడి సాహయం, వ్యాపారానికి అనుకూలమైన రవాణా, జాతీయ మార్గాలను విస్తరింప చేస్తూ స్వయం ఉపాధి, నిత్యావసరాల సమర్ధ పంపిణీతో ఆర్థిక వ్యవస్థను పరివృష్టి చేస్తున్నాం. అలాగే విదేశీ మారక ద్రవ్యాన్ని పెంపొందించుకుంటూ పలు సామాజిక ఈ పరిణామాలతో దేశం దూసుకెళ్తోంది. దేశ అంతర్గత భద్రతకు దృఢమైన నిర్ణయాలు తీసుకుంటూ శత్రు దేశాల పట్ల పటిష్ట వ్యూహ విధానాలు అవలంబిస్తూ, అంతర్జాతీయ సంబంధాలను పెంపొందించుకుంటూ, వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నాము.

భారతదేశం స్వాతంత్రానంతరం శాస్త్ర –సాంకేతిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించినా ధనిక–పేదల మధ్య ఇప్పటికే ఎంతో ఆంతర్యం కొనసాగుతూనే ఉంది. ఈ ఆర్థిక వ్యత్యాసాలు భారత స్వతంత్ర ఫలాలు అందుకోవడం సగటు భారతీయుల అభివృద్ధికి అవరోధంగా ఆటంకంగా ఉన్న విషయాన్ని రాజకీయ నాయకులు, మేధావులు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో కొన్ని వర్గాలు అధికారం చేజిక్కించుకోవడానికి పార్టీలను చేతుల్లో పెట్టుకోని, ధన బలం, అంగ బలం విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజల మధ్య వ్యత్యాసాలు తగ్గి ప్రజాస్వామ్య పద్ధతిలో మంచి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని వర్గాల మధ్య అంతరాలు తగ్గి భారత స్వతంత్ర అభీష్టము సిద్ధిస్తుంది. అగ్ర దేశంగా అభివృద్ధి చెందుతుంది. ఈ దేశంలో 56 శాతం జనాభా గల బి.సి.లకు విద్యా,ఉద్యోగ,రాజకీయ, సామాజిక రంగాలలో వాటా ఇవ్వడం లేదు. 79 సం.రాల తర్వాత కూడా భారత ప్రజలు ఓటు విలువ తెలుసుకోవడం లేదు. ఓటు అంటే ప్రధానమంత్రి ఓటు అంటే ముఖ్యమంత్రి పదవితో సమానం. మనం ఓటు వేస్తే గా గెలిచి ప్రధానమంత్రి అవుతున్నారు. అంటే మన ఓటు ప్రధానమంత్రి పదవితో సమానం కదాయని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలి. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకోవాలి. భారత దేశ సౌభాగ్యానికి పాటుపడే సరైన నాయకులను, రాజకీయ పార్టీలను ఎన్నుకొని మన బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించినప్పుడే భారతదేశ స్వతంత్ర లక్ష్యాలు నెరవేరుతాయి. శాసన వ్యవస్థ, పాలనా వ్యవస్థ, న్యాయవ్యవస్థతో పాటు ఎప్పట కప్పుడు ముందుకు వచ్చే వైజ్ఞానిక ఆవిష్కరణలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి చెంది సంక్షేమ రాజ్యంగా అభివృద్ధి చెందిన అగ్ర రాజ్యాంగ ఆవిర్భవిస్తుంది. దేశం సస్యశ్యామలం అవుతుంది. ఈ దిశగా ప్రభుత్వ విధానాలలో మార్పు, భారత రాజ్యాంగంలో పలు సవరణలు చేసి లకు దక్కవలిసిన వాటా దక్కలని కోరారు. భారతదేశంలో విస్తృతమైన సంపద ఉంది. సంపదను వినియోగించుకునే మేధాసంపత్తి ఉంది. కానీ దీనిని అందరికీ సమానంగా పంచే ప్రభుత్వ యంత్రాంగం లేదు, పాలనా విధానాలు లేవని కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. వ్యవస్థలో ఉన్న లోపభూయిష్టమైన, మౌలిక విధానాలు మార్చకుండా ఆశించిన ఫలితాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. జపాన్, జర్మనీ, చైనా, ఇంగ్లాండ్, యూరోపియన్ దేశాలలో వచ్చిన అభివృద్ధి వెనుక ఉన్న చరిత్రను చూసి మన పాలకులు విధానాలు మార్చుకోవాల్సి అవసరం ఉంది. రాజకీయ సంస్కరణలు, ఎన్నికల సంస్కరణలు, పాలన సంస్కరణలు తీసుకరావలిసిన అవసరం ఉంది. ప్రజలు కూడా ముఖ్యంగా ఉజ్వల భవిష్యత్తు గల యువకులు – విద్యార్థులు దేశభక్తి, జాతీయ భావాలు, శ్రమ, సంస్కృతి అలవర్చుకొని పటిష్టమైన జాతీయ నిర్మాణం కోసం పోరాటం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, పగిళ్ళ సతీష్, ప్రీతం, కోన సాయి మహేంద్ర, అభి గౌడ్ రుద్ర, శివ, నరేష్ గౌడ్, వంశీ, సాయి, ప్రభాకర్, మమత, సంగీత, సురేఖ, గోపి, అనుష, సునీత, హేమ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. హైదరాబాద్ బంజారాహిల్స్లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, రావుల చంద్రశేఖరరెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర తెలంగాణ భవన్లోని దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్లో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి.

### దేశభక్తిని చాటిచెప్పే నూతన గీతం ఆవిష్కరణ

## 'సదా అఖండ్ రహే మేరా భారత్'



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 'సదా అఖండ్ రహే మేరా భారత్' అనే శక్తివంతమైన దేశభక్తి గీతం శుక్రవారం ఆవిష్కరించబడింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గీతాన్ని విడుదల చేశారు. ఈ గీతాన్ని డాక్టర్ నాగార్జున ఎన్.వి.వి, డాక్టర్ తుంపాల వెంకటేశ్వర రావు సంయుక్తంగా రచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.వి.రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడు పి. సుదర్శన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, ఐక్యత, త్యాగం, జాతీయ స్ఫూర్తి వంటి ఆదర్శాలను చాటిచెప్పే ఈ గీతాన్ని రచించినందుకు రచయితలను ప్రశంసించారు. ఈ గీతం దేశ స్ఫూర్తికి నివాళి అని, యువతలో దేశభక్తిని పెంపొందించడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ప్రభావవంతమైన సాహిత్యం, స్ఫూర్తిదాయకమైన సంగీతంతో కూడిన ఈ గీతం యువతతో సహా అందరినీ ఆకట్టుకుని మాతృభూమిపై ప్రేమను పెంచుతుందని నిర్వాహకులు తెలిపారు. 'సదా అఖండ్ రహే మేరా భారత్' గీతం ఇప్పుడు అన్ని ప్రధాన మ్యూజిక్, డిజిటల్ ప్లాట్ఫామ్లలో అందుబాటులో ఉంది. దేశ ప్రజలందరూ ఈ గీతాన్ని విని, ఐక్యత సందేశాన్ని అందరికీ పంచాలని కోరారు.

## బిజెపి కార్యాలయంలో తిరంగ జెండా సందడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యాలయం నాంపల్లిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తిరంగు జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జాతీయ నాయకత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సందడి నెలకొంది బిజెపి సీనియర్ నాయకులు బీజేవైఎం మహిళా మోర్చా, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు జెండా ఆవిష్కరణ జరిపినారు. అలాగే ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ చెన్నమనేని స్రవంతి పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టీజెస్ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం, ప్రజాస్వామిక విలువల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలువునిచ్చారు. దేశంలో ఓటు హక్కును తొలగించే కుట్రలు జరుగుతున్నాయని ఇది అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఇలాంటి కుట్రలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు నిజ్జన రమేష్, పల్లె వినయ్ కుమార్ గౌడ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు… సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవికాంత్ రెడ్డి సూచించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, వనజ, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, ట్రెజరర్ రాజేష్, ఈసీ సభ్యులు రమాదేవి, వసంత్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవామూర్తులకు సన్మానం

### బస్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే సమాజ సేవ చేస్తున్న నలుగురు ఉద్యోగులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఖమ్మం డిపో కండక్టర్ ఏ.అనిత, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ స్టోర్ అటెండెంట్ పి.సత్యనారాయణ, బస్ భవన్లో డిప్యూటీ సూపరింటెడెంట్ బి.రాములు, కంటోన్మెంట్ డిపో డ్రైవర్ ఎం.రాములును ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ సత్కరించి.. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. హైదరాబాద్లోని బస్ భవన్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకున్నారు.

సంస్థ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. సంస్థ అధికారులు, సిబ్బందితో పాటు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తోన్న ప్రయాణికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ తదితర త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.

భారత స్వాతంత్ర్య పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారని, బస్ కా పయ్యా నహీ ఛలేగా అంటూ ఉద్యమంలో ముందుండి పోరాడారని గుర్తు చేశారు. విధి నిర్వహణలోనూ సిబ్బంది ఉద్యమ స్ఫూర్తిని కనబరుస్తున్నారని అన్నారు. సంస్థను తమ కుటుంబంలాగా భావిస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నో విజయాలు నమోదవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలోనే కాదు.. సమాజ సేవలోనూ ఆర్టీసీ సిబ్బంది ముందంజలో ఉండటం అభినందనీయని కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకుని సంస్థలో మరింతమంది సమాజ సేవకులుగా తయారయ్యాలనే ఉద్దేశంతోనే సేవా మూర్తులకు సన్మానం చేయాలనే సంప్రదాయానికి సంస్థ శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో ఈడీలు మునిశేఖర్, వెంకన్న, సీటీఎంలు శ్రీధర్, శ్రీదేవి, సీపీఎం ఉషాదేవి, సీసీవోఎస్ ప్రభులత, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని అణిచివేసేందుకు కృత్రిమ ఉద్యమాలు

**● మార్వాడీ గో బ్యాక్ ఒక కృత్రిమ ఉద్యమం ● మండల్ ఉద్యమ సమయంలో కమండల్ ఉద్యమం ● 2006లో రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం ● ఇప్పుడు మళ్లీ మార్వాడి గో బ్యాక్ పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నారు ● బీసీ ఉద్యమకారులను అణిచివేస్తున్నారు, దాడులకు కుట్రలు, బెదిరింపులు ● బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్న సమయంలో ఆ పోరాటాలను తప్పుదోవ పట్టించడానికి, ఉద్యమాలను అణిచివేయడానికి కత్రిమ ఉద్యమాలను తీసుకురావడం అగ్రవర్ణ పాలకులకు అలవాటైపోయిందని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో ఎప్పుడూ బీసీ ఉద్యమాలు హక్కుల సాధన పోరాటాలు రిజర్వేషన్ల పెంపు కోసం జరిగినప్పుడు వాటికి వ్యతిరేకంగా అనేక కృత్రిమ పోరాటాలను తయారు చేశారని 1990లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం 2006లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం బహాటంగా జరిగించారని, మండల్ హక్కుల సాధన కోసం మండల కమిషన్ సిఫారసులు అమలు సాధన కోసం ఉద్యమాలు జరుగుతున్న సమయంలో కమండల్ యాత్ర పేరుతో పోరాటాలను తప్పుదోవ పట్టించాలని మళ్లీ ఇప్పుడు రగులుతున్న బీసీ ఉద్యమాన్ని చల్లార్చడానికి తప్పుదోవ పట్టించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకమాడుతున్నాయని మార్వాడి గో బ్యాక్ పేరుతో ప్రజలలో చర్చను తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్నాయని అన్నారు, కానీ బీసీల పోరాటం న్యాయబద్ధమైన పోరాటం అని ఇది ప్రజల లోపల నుంచి వుట్టిన ఉద్యమం కనుక జనాభా ప్రతిపాదికన హక్కులు సాధించేవరకు బీసీల యొక్క అభివృద్ధి సాధికారత అధికారం సాధించేవరకు పోరాటాలు ఆపబోమని ఎలాంటి ఆటంకాలు ఎదురైనా ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఉద్యమాలను సజీవంగా ముందుకు తీసుకుపోయి మహాత్ములు కలలు కన్నా రాజ్య సాధన కోసం సమాజ స్థాపన కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బీసీల పోరాటం ఆకలి పోరాటమని, పేద ప్రజల కడుపు మంటల్లోంచి వుట్టిన పోరాటమని, అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకుంటున్న నేతన్నల గోసల్లో నుంచి వుట్టిన పోరాటమని, తాడి చెట్లపై నుంచి పడిపోయి ప్రాణాలు కోల్పోయిన గౌడన్నల కుటుంబాల నుంచి మొదలైన పోరాటమని, చాపలుబట్టే వలలు వేసి చెరువులలో పడి చనిపోయిన ముదిరాజుల ఆర్త నాదాలలో నుంచి వచ్చిన పోరాటమని, ఆకలి కోసం ఆర్తనాదాలు పెట్టే గంగిరెడ్డుల నుంచి వచ్చిన పోరాటమని, చాకిరేవు దెబ్బతో మొదలైన పోరాటమని, ప్రాణాలను




పరంగా పెట్టి ఒక్కడు భూ కోసం ఆరాట పడే బీసీల బతుకులు మారని రోజులు ఈ దేశం వెనుకబడిన దేశం గానే ఉంటుందని ఈ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో హక్కులు సాధించినప్పుడే వాటాలు అందించినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని ప్రతి పౌరుడు అభివృద్ధి దేశాభివృద్ధి గనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించడానికి కాకుండా ఉద్యమం యొక్క డిమాండ్లను సాధన చేయడానికి అమలు చేయడానికి చిత్త శుద్ధితో పనిచేయాలని లేనిపక్షంలో తగిన బుద్ధి బీసీలు చెబుతారని గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి బీసీల హక్కుల కోసం పోరాడుతున్నామని తమను అనేక బెదిరింపులకు గురిచేస్తూ ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, బీసీ ఉద్యమకారుల జోలికి వస్తే మా తడకెంతో చూపిస్తామని హెచ్చరించారు.

### మరో 13 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు

# సిద్ధం చేస్తున్న హైడ్రా

### బతుకమ్మ కుంట మాదిరిగా అభివృద్ధి చేయాలని నిర్ణయం



ఎఫ్టీఎల్ విషయంలో కూడా హెచ్వైడీఆర్ఏ స్పష్టత ఇచ్చింది. హెచ్ఎండీఏ 2014లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ ద్వారా.. 2016లో ఫైనల్ నోటిఫికేషన్ ద్వారా తమ్మిడికుంట ఎఫ్టీఎల్ను 29.26 ఎకరాలుగా నిర్ధారించింది.

ఈ పరిధిలోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగార్జున స్వచ్ఛందంగా భూమిని అప్పగించి, చట్టపరంగా పరిహారం తీసుకున్నారు. అయితే.. ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసిన కొందరు వ్యక్తులు, హెచ్వైడీఆర్ఏ కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ.. హెచ్వైడీఆర్ఏ ఎల్లప్పుడూ చట్టబద్ధంగానే వ్యవహరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

హైదరాబాద్: హైదరాబాద్లో హైడ్రా ఇప్పటికే 6 చెరువుల అభివృద్ధి చేపట్టింది. అందులో భాగంగానే అంబర్పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించి.. అక్కడ ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు అక్కడే జరగనున్నాయి. కేంద్ర బృందాలు పలుమార్లు సందర్శించి అక్కడ హైడ్రా చర్యలను అభినందించాయి. మరో 13 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు హైడ్రా ప్రకటించింది. వీటిని కూడా బతుకమ్మ కుంట మాదిరిగా అభివృద్ధి చేయనున్నారు. హైదరాబాద్ డెవలప్మెంట్ అండ్ రీకన్స్ట్రక్షన్ అథారిటీ తన కార్యకలాపాలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించింది. పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న హెచ్వైడీఆర్ఏ , ఇప్పటికే ఆరు చెరువులను అభివృద్ధి చేయగా.. మరో 13 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులు విశేష ప్రశంసలు అందుకున్నాయి. అయినప్పటికీ.. కొన్ని సామాజిక మాధ్యమాలు, స్వార్థ ప్రయోజనాలతో పనికట్టుకుని హెచ్వైడీఆర్ఏ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని హెచ్వైడీఆర్ఏ అధికారులు పేర్కొన్నారు.

**తమ్మిడికుంట చెరువుపై ఆరోపణలు, వాస్తవాలు..**

గతంలో మాదాపూర్లోని శిల్పారామం ముందు వర్షపు నీరు నిలిచి ట్రాఫిక్ సమస్యలు సృష్టించేవి. దీనికి పరిష్కారంగా, ఆరు చెరువుల పునరుద్ధరణలో భాగంగా తమ్మిడికుంట చెరువును హెచ్వైడీఆర్ఏ పునరుద్ధరించింది. చెరువులో పూడిక తీసి, వరద కాలువను మళ్లించడం వల్ల ఇప్పుడు అక్కడ నీరు నిలవడం లేదు. ఈ చెరువు

**గతంలో ఈవీడీఎం రంగులే.. అసహజ రంగులు లేవు..**

గతంలో జీహెచ్ఎంసీలో భాగంగా ఉన్న ఈవీడీఎం వాహనాలకు వాడే రంగులే కొనసాగుతున్నాయి. 7 ఏళ్లుగా ఇవే రంగులు కొనసాగుతున్నాయనే విషయం మీడియా గుర్తించాలి. గతంలో ఈవీడీఎం అని ఉంటే.. ఇప్పుడు హైడ్రా పేరుతో ఉన్నాయి. అక్షరాలు మారాయి, లోగో మారింది తప్ప రంగు మారలేదు. అసహజ రంగులు ఎక్కడా లేవని పేర్కొంది. కానీ కొన్ని సామాజిక మాధ్యమాల్లో అసహజ రంగులాంటూ వార్తలు రావడం పట్ల విచారం వ్యక్తం చేసింది.

**హైడ్రాకు సంబంధం లేకపోయినా..**

కూకట్పల్లి – హైటెక్ సిటీ వంతెన వద్ద వర్షం నీరు నిలిచిపోతే ట్రాఫిక్, గ్రేటర్అధికారులు కలిసి వంతెన పారాపెట్ వాల్ కి రంధ్రం చేసి నీటిని బయటకు పంపారు. ఇక్కడ వంతెన స్ట్రక్చర్ దెబ్బతినకుండా జాగ్రత్త పడ్డారు. ఈ విషయాన్ని స్ట్రక్చరల్ ఇంజనీర్స్ కూడా ధృవీకరించారు. సదుద్దేశంతో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చేసిన పనికి లేనిపోని దురుద్దేశాలు ఆపాదించడం తగదు. ఈ పనితో హైడ్రాకు ఎలాంటి సంబంధం లేకపోయినా హైడ్రాకు అంటకట్టి ఒక పద్ధతి ప్రకారం కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలోనూ అనేక అంశాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ప్రజలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలని, వాస్తవాలను గ్రహించాలని హైడ్రా విజ్ఞప్తి చేస్తోంది.

## పార్టీ మారుతున్నట్లు వస్తున్నవార్తలను ఖండిస్తున్నా

**● బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరినీ నమ్మవద్దు ● వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు ● బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఖండించారు. గువ్వల బాలరాజును తానే బీజేపీలోకి పంపినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఇంకా కొంతమంది బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తీసుకొని బీజేపీలోకి తాను వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు హాస్యాస్పదం అని పేర్కొన్నారు. సొంత పనుల మీద అమెరికా వచ్చానని, త్వరలోనే తాండూరు వస్తా అని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలను గెలిపించుకుంటా అని గువ్వల బాలరాజు తెలిపారు. ఈ మేరకు అమెరికా నుంచి రోహిత్ రెడ్డి వీడియో విడుదల చేశారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండిస్తున్నా. గువ్వల బాలరాజును నేనే బీజేపీలోకి పంపినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. ఇంకా కొంత మంది బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తీసుకొని బీజేపీలోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు హాస్యాస్పదంగా ఉన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరినీ నమ్మవద్దు. బీజేపీ వేల కోట్ల కాంట్రాక్టులు ఇస్తామని, ఉన్నత పదవుల ఆశ చూపింది. తెలంగాణకు అన్యాయం చేయవద్దని బీఆర్ఎస్ కంకణబద్ధుడిగా, కేసీఆర్ మానసపుత్రుడిగా నేను సాహసం చేశాను. సొంతలాభం ముఖ్యం కాదని, తాండూరు అభివృద్ధి ముఖ్యమని భావించాను. కొంతమంది బీజేపీ నుంచి వచ్చిన వాళ్లను బహిరంగంగా ఆ రోజు ప్రపంచానికి పట్టించాను. ధైర్యసాహసాలు చేసిన ఈ తాండూరు బిడ్డ.. వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు అని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీతోనే వెళ్తా. ఇతర పార్టీలకు తొత్తులుగా మారిన మీడియాను హెచ్చరిస్తున్నా.. తప్పుడు ప్రచారం చేయవద్దని కోరుతున్నా. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా. బీఆర్ఎస్ కార్యకర్తలకు పూర్తి క్లారిటీ ఉంది. బీఆర్ఎస్ లోకల్ బాడీ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించుకున్నాం. సొంత పనుల మీద అమెరికా వచ్చాను.. త్వరలోనే వస్తా. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలను గెలిపించుకుంటా. పార్టీ మార్పుపై ఎటువంటి ఆలోచన లేదు. త్వరలోనే తాండూరుకు వస్తా అని రోహిత్ రెడ్డి తెలిపారు.



## ముద్దుగారే యశోద

# ముంగిట ముత్యము వీడు

### "దేవకి నందన వాసుదేవుడు - యశోదా కృష్ణుడు"



**శ్రీకృష్ణుని జననం, జీవితం అన్నీ కూడా ఓ అద్భుతమే. యుగ యుగాలుగా, తరతరాలుగా శ్రీకృష్ణుడి జీవితం సమస్త మానవాళిని ఎంతో ప్రభావితం చేస్తోంది. అయితే.. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో శ్రీకృష్ణుడు జన్మించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి. మధురలో ఉగ్రసేనుడు అనే యాదవ మహారాజు ఉండేవాడట. ఈ మహారాజుకి కంసుడు అనే కొడుకు, దేవకి అనే కూతురు ఉండేవారు. అయితే ఉగ్రసేనుడు వృద్ధుడు కావడం వల్ల అత్యాశపరుడు, పరమ రాక్షసుడు అయిన అతని కొడుకు కంసుడు తండ్రి అయిన ఉగ్రసేనుడిని కారాగారంలో పెట్టి అధికారాన్ని సొంతం చేసుకుంటాడు. శ్రీకృష్ణుని జననం ఎలా జరిగింది, ఎలా గోకులానికి చేరుకుంటాడు వంటి విషయాలు తెలుసుకుందాం..**

దేవకి నందన (దేవకి కుమారుడు) మరియు వాసుదేవ పుత్ర (వాసుదేవుడి కుమారుడు) అని పిలువబడే శ్రీకృష్ణుడు హిందూ పురాణాలలో కేంద్ర వ్యక్తి. కృష్ణుడి కథ దైవిక ప్రేమ, ఉల్లాసం మరియు బోధనలతో కూడుకున్నది. మధురలో జన్మించిన ఆయన గోకులంలో యశోద మరియు నందులచే పెరిగారు. ఆయన జీవితం జన్మాష్టమి సందర్భంగా జరుపుకుంటారు. కృష్ణుడి జననం ప్రవచనం మరియు దైవిక జోక్యం యొక్క కథ. దేవకి మరియు వాసుదేవుడు కృష్ణుడి తల్లిదండ్రులు. యశోద మరియు నందుడు కృష్ణుడి పెంపకంలో కీలక పాత్ర పోషించారు. కృష్ణుడి జీవితం మానవ మరియ : దైవిక అంశాల పరస్పర చర్యను సూచిస్తుంది. భగవద్గీతలో ఆయన బోధనలు కాలాతీతమైనవి. కృష్ణుడిని దేవుడు మరియు గురువుగా గౌరవిస్తారు. ఆయన బాల్య లీలలు ప్రియమైన కథలు. జన్మాష్టమి కృష్ణుడి జననాన్ని ఉత్సాహంగా జరుపుకుంటుంది. కృష్ణుడి ప్రాముఖ్యత హిందూ తత్వశాస్త్రం మరియు సంస్కృతిలో విస్తరించి ఉంది. ఆయన కథలు మహాభారతం వంటి హిందూ ఇతిహాసాలలో భాగం. కృష్ణుడి దైవిక స్వభావం ఒక ఇతివృత్తం అతని కథలు. యశోదకు కృష్ణుడిపై ఉన్న ప్రేమ భక్తికి చిహ్నం. కృష్ణుడి జీవితం విధి మరియు ఆటల సమతుల్యతను చూపుతుంది. అతని బోధనలు కర్మ, భక్తి వంటి యోగ మార్గాలపై మార్గనిర్దేశం చేస్తాయి. హిందూ సంప్రదాయంపై కృష్ణుడి ప్రభావం లోతైనది. ఆయన ప్రేమ మరియు ధర్మానికి చిహ్నం. కృష్ణుడి కథలను వివిధ రూపాల్లో చెప్పబడతాయి మరియు తిరిగి చెబుతారు. ఆయన జననం మానవ రూపంలో ఉన్న దైవిక వేడుక. జన్మాష్టమిని ఆచారాలు మరియు ఆనందంతో జరుపుకుంటారు. భక్తులతో కృష్ణుడి సంబంధం ప్రేమ మరియు భక్తి ద్వారా ఉంటుంది. ఆయన జీవిత సంఘటనలు హిందూ పురాణాలలో భాగం. కృష్ణుడి బోధనలు ధర్మాన్ని నొక్కి చెబుతాయి. కృష్ణుడి కథ పురాణాలు మరియు తత్వశాస్త్రం యొక్క మిశ్రమం.

**జననం మరియు ప్రారంభ జీవితం :** కృష్ణుడు మధురలోని జైలు గదిలో దేవకి మరియు వాసుదేవులకు జన్మించాడు. కృష్ణుడు కంసుడిని ఓడించే ప్రవచనం కంసుడిని చంపడానికి ప్రయత్నించడానికి దారితీసింది. వాసుదేవుడు కృష్ణుడిని రక్షించడానికి గోకులానికి తీసుకెళ్లాడు. యశోద మరియు నందులు కృష్ణుడిని గోకులంలో పెంచారు. కృష్ణుడి జననం అర్ధరాత్రి. వాసుదేవుడు కృష్ణుడితో యమునా నదిని దాటాడు. కృష్ణుడి ప్రారంభ జీవితం బృందావనం. అతని బాల్యం ఉల్లాసభరితమైన లీలలతో నిండి ఉండేది. కృష్ణుడి దైవత్వం కొన్నిసార్లు బయటపడేది. యశోదకు కృష్ణుడి దైవిక స్వభావం గురించి మొదట్లో తెలియదు. కృష్ణుడితో యశోదఎంతో ప్రేమగా ఉండేది. బృందావనంలో కృష్ణుడు స్నేహితులతో ఆడుకున్నాడు. అతని చిలిపి పనులు చిన్ననాటి కథలలో భాగంగా ఉండేవి. జంతువులతో కృష్ణుడి బంధం గుర్తించదగినది. అతను కాళియుడి వంటి జంతువులను మచ్చిక చేసుకున్నాడు. బృందావనంలో కృష్ణుడి కీర్తి పెరిగింది. అతని లీలలు ఉల్లాసభరితమైనవి మరియు దైవికమైనవి. కృష్ణుడి బాల్య కథలు హిందూ పురాణాలలో భాగం. యశోద కృష్ణుడిని ఉల్లాసంగా క్రమశిక్షణలో పెట్టింది. కృష్ణుడి ప్రారంభ జీవితం అతని తరువాతి పాత్రకు వేదికగా నిలిచింది. బృందావనంలో అతని కథలు జరుపుకుంటారు. కృష్ణుడి ప్రకృతితో సంబంధం అతని లీలలలో భాగం. అతని బాల్యం దైవిక మరియు మానవ లక్షణాలను చూపించింది. గోకులంలో కృష్ణుడి పెంపకం ముఖ్యమైనది.



**యశోద మరియు కృష్ణుడ్ని బంధం :** కృష్ణుడి పట్ల యశోద ప్రేమ షరతులు లేనిది మరియు స్వచ్ఛమైనది. ఆమె తో కృష్ణుని బంధం ప్రేమ మరియు ఆటతో నిండి ఉంది. యశోద కొన్నిసార్లు కృష్ణుడిని అల్లరికి కోప్పడింది. యశోదతో కృష్ణుడి పరస్పర చర్యలు ప్రేమపూర్వకంగా తల్లి బిడ్డల మమకారం తో సంపూర్ణం గా ఉండేవి. యశోద కృష్ణుడి దైవిక స్వభావాన్ని క్షణాల్లో చూసింది. వారి సంబంధం భక్తురాలు మరియు దైవిక బంధాన్ని సూచిస్తుంది. కృష్ణుడి పట్ల యశోదకు ఉన్న శ్రద్ధ తల్లిలాంటిది. కృష్ణుడి లీలలు తరచుగా యశోదమ్మ తో ముడిపడి ఉన్నాయి. కృష్ణుడి పట్ల యశోదకు ఉన్న భక్తి లోతైనది. వారి కథలు హిందూ సంప్రదాయంలో భాగం. యశోద ప్రేమ అంచనాలు లేకుండా ఉండేది. యశోదతో కృష్ణుడి బంధం ప్రత్యేకమైనది. అనేక కృష్ణ కథలలో యశోద కనిపిస్తుంది. వారి సంబంధం ఉల్లాసభరితమైనది మరియు ప్రేమగలది. యశోదతో కృష్ణుడి బాల్యం చిరస్మరణీయమైనది. కృష్ణుడి కథలలో యశోద ప్రాముఖ్యత అత్యధికం ఉంది. వారి బంధం స్వచ్ఛమైన ప్రేమకు చిహ్నం. యశోదతో కృష్ణుడి పరస్పర చర్యలు దైవికమైనవి అయినప్పటికీ మానవీయమైనవి. కృష్ణుడి జీవితంలో యశోద పాత్ర చాలా ముఖ్యమైనది. వారి కథలు జన్మాష్టమిలో జరుపుకుంటారు. కృష్ణుడిపై యశోద ప్రేమ కలకాలం ఉంటుంది. వారి మధ్య బంధం గౌరవించబడుతుంది. యశోదమ్మ తో చిన్ని కృష్ణుడి లీలలు ప్రియమైనవి.

**బృందావనంలో కృష్ణుడ్ని లీలలు** బృందావనంలో కృష్ణుడి లీలలు ఉల్లాసభరితంగా మరియు దివ్యంగా ఉండేవి. అతను ఇళ్ల నుండి వెన్న దొంగిలించాడు. కృష్ణుడు గోపికలు మరియు స్నేహితులతో ఆడుకున్నాడు. అతని చిలిపి పనులు బృందావన కథలలో భాగంగా ఉన్నాయి. కృష్ణుడి లీలలు అతని దైవిక స్వభావాన్ని చూపించాయి. అతను గోవర్ధన కొండను ఎత్తాడు. గోపికలతో కృష్ణుడి పరస్పర చర్యలు లీలలలో భాగంగా ఉన్నాయి. బృందావనంలో అతని కథలు జరుపుకుంటారు

**కృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యత :**
కృష్ణ జన్మాష్టమి కృష్ణుడి జన్మదినాన్ని జరుపుకుంటుంది. దీనిని భాద్ర ప దంలో కృష్ణ పక్ష ఎనిమిదవ రోజున జరుపుకుంటారు. ఈ పండుగ ఉపవాసం మరియు అర్ధరాత్రి పూజ ద్వారా గుర్తించబడుతుంది. భక్తులు భజనలు మరియు కృష్ణుడి స్తుతులు పాడతారు. హిందూ సంప్రదాయంలో జన్మాష్టమి ఒక ప్రధాన పండుగ. కృష్ణుడి జననం దైవిక జోక్యానికి సంబంధించిన కథ. ఈ పండుగ కృష్ణుడి జీవితం మరియు బోధనలను హైలైట్ చేస్తుంది. దహి హండి పోటీలు కొన్ని ప్రాంతాలలో వేడుకలలో భాగం. మధురలో కృష్ణుడి జననాన్ని స్మరిస్తారు. భక్తులు కృష్ణుడి విగ్రహాలను అలంకరిస్తారు. కృష్ణుడి జన్మ సమయంగా అర్ధరాత్రి ముఖ్యమైనది. దేవాలయాలలో జన్మాష్టమిని ఉత్సాహంగా జరుపుకుంటారు. కృష్ణుడి లీలలను తిరిగి ప్రదర్శిస్తారు. ఈ పండుగ ఆనందం మరియు భక్తిని సూచిస్తుంది. కృష్ణుడి బోధనలను గుర్తుంచుకుంటారు. జన్మాష్టమి ఆధ్యాత్మిక ప్రతిబింబం కోసం ఒక సమయం. భక్తులు అర్ధరాత్రి వరకు ఉపవాసం తో కృష్ణుడి కథలు వింటూ వేడుకలలో భాగం చేసుకుంటారు. ఈ పండుగ సమాజాలను ఒకచోట చేర్చుతుంది. జన్మాష్టమి కృష్ణుడి దైవిక స్వభావాన్ని హైలైట్ చేస్తుంది. హిందూ సంప్రదాయంపై కృష్ణుడి ప్రభావాన్ని జరుపుకుంటారు. ఈ పండుగలో అర్ధరాత్రి కృష్ణుడి జననం దైవిక ప్రేమకు చిహ్నం.అయితే జన్మాష్టమి ఆచారం ప్రాంతీయంగా మారుతుంది.

**వేడుకలు మరియు సంప్రదాయాలు :** జన్మాష్టమి వేడుకలలో అర్ధరాత్రి పూజలు ఉంటాయి. భక్తులు కృష్ణుడికి పూలు, స్వీట్లు సమర్పిస్తారు. భజనలు మరియు కీర్తనలు పాడతారు. ముంబై వంటి ప్రదేశాలలో దహి హండి ఒక ముఖ్యాంశం. కృష్ణుడి బాల్య కథలు వేడుకలలో భాగం. దేవాలయాలు కృష్ణుడి విగ్రహాలను అలంకరిస్తాయి. భక్తులు కృష్ణుడి కథలను చదువుతారు. జన్మాష్టమి ఒక సమాజ పండుగ. సాంప్రదాయ ఆహారాలు వేడుకలలో భాగం. కృష్ణుడి లీలలు నాటకీయంగా ఉంటాయి. పండుగ వాతావరణం ఆనందంగా ఉంటుంది. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరిస్తారు. కృష్ణుడి జననాన్ని శంఖంతో ప్రకటిస్తారు. అర్ధరాత్రి వేడుకలు ముఖ్యమైనవి. అటు తర్వాత, భక్తులు ఉపవాసం విరమిస్తారు. లడ్డూలు వంటి స్వీట్లు నైవేద్యంగా పెడతారు. జన్మాష్టమి సంప్రదాయాలు ప్రాంతాలవారీగా మారుతూ ఉంటాయి. కృష్ణుడి బోధనలు ప్రతిబింబిస్తాయి. ప్రసాదం పంపిణీతో పండుగ ముగుస్తుంది. భక్తులు దేవాలయాలను సందర్శిస్తారు. కృష్ణుడి కథలు చెప్పబడతాయి.

**యశోద భక్తి :** కృష్ణుడి పట్ల యశోదమ్మ కు ఉన్న భక్తి తల్లి ప్రేమ. ఆమె కృష్ణుడిని జాగ్రత్తగా పెంచింది. యశోదకు కృష్ణుడితో ఉన్న బంధం మమకారం వత్యాల్యం లోతైనది. ఆమె ప్రేమ షరతులు లేనిది. యశోద కృష్ణుడి దైవిక స్వభావాన్ని చూసింది. ఆమె కృష్ణుడి బాల్య కథలలో భాగం. యశోద ప్రాముఖ్యత కృష్ణుడి లీలలలో ఉంది. ఆమె భక్తి స్వచ్ఛమైన ప్రేమను సూచిస్తుంది. యశోద కృష్ణుడిని సరదాగా క్రమశిక్షణ చేసింది. కృష్ణుడి జీవితంలో యశోద పాత్ర కీలకమైనది. కృష్ణుడితో ఆమె కథలు ప్రియమైనవి. కృష్ణుడితో యశోద బంధం ప్రత్యేకమైనది. అనేక కృష్ణ కథలలో యశోద కనిపిస్తుంది. వారి సంబంధం ఉల్లాసభరితమైనది మరియు ప్రేమగా ఉండేది. హిందూ సంప్రదాయంలో యశోద భక్తి ఒక చిహ్నం. యశోదతో కృష్ణుడి బాల్యం చిరస్మరణీయమైనది.వారి బంధం హిందూ పురాణాలలో గౌరవించబడుతుంది.

**సాంస్కృతిక ప్రభావం :** కృష్ణుడి కథలు హిందూ సంస్కృతిని లోతుగా ప్రభావితం చేస్తాయి. ఆయన లీలలు కళ, సాహిత్యంలో భాగం. కృష్ణుడి కథలు శాస్త్రీయ నృత్యాలలో ఉన్నాయి. జన్మాష్టమి ప్రపంచవ్యాప్తంగా భక్తులను ఏకం చేస్తాయి. జన్మాష్టమి కృష్ణుడి జననాన్ని ఉత్సాహంగా జరుపుకుంటుంది. కృష్ణుడి లీలలు హిందూ సిద్ధాంతంలో భాగం. యోగ మార్గాలపై ఆయన బోధనలు గుర్తించదగినవి. కృష్ణుడి దైవత్వం క్షణాల్లో వెల్లడైంది. యశోద కృష్ణుడి ప్రేమ కాలాతీతమైనది. కృష్ణుడి కథలు కళ మరియు సాహిత్యంలో ఉన్నాయి. భారతీయ సంస్కృతిపై ఆయన ప్రభావం గణనీయంగా ఉంది. కృష్ణుడి బోధనలు సార్వత్రిక సందేశాలు. ఆయన కథలు మంచి విజయాన్ని సూచిస్తాయి. ప్రకృతితో కృష్ణుడి బంధం లీలలో భాగం. ఆయన బాల్య కథలు ఎంతో విలువైనవి. మహాభారతంలో కృష్ణుడి పాత్ర కీలకం. గీతలో ఆయన బోధనలు గౌరవించబడతాయి. కృష్ణుడి ప్రాముఖ్యత భక్తి మరియు తత్వశాస్త్రంలో ఉంది. ఆయన కథలు ప్రపంచవ్యాప్తంగా చెప్పబడతాయి మరియు తిరిగి చెప్పబడతాయి. కృష్ణుడి చిత్రం హిందూ ఆరాధనలో ఉంది. ఆయన జననం దైవిక ఆనందానికి చిహ్నం. కృష్ణుడి బోధనలు అంతర్గత శాంతికి దారితీస్తాయి. ఆయన కథలు దైవిక ఉల్లాసాన్ని చూపుతాయి. కృష్ణుడి శాశ్వత ప్రాముఖ్యత హిందూ సంప్రదాయంలో ఉంది.భక్తి మార్గం విముక్తికి దారితీస్తుంది. కృష్ణుడి బోధనలు భక్తిని నొక్కి చెబుతాయి. భక్తి శాంతి, ఆనందం మరియు విముక్తిని తెస్తుంది. ప్రేమ మరియు భక్తి యోగం ద్వారా, ఒకరు దైవంతో కనెక్ట్ అవుతారు. కృష్ణుడి కథ భక్తి శక్తిని సూచిస్తుంది.

## కృష్ణుడి బోధనలు



భగవద్గీతలో కృష్ణుడి బోధనలు కలకాలం ఉంటాయి. ఆయన కర్మ, భక్తి, జ్ఞాన యోగం గురించి మాట్లాడారు. కృష్ణుడు అనుబంధం లేకుండా కర్తవ్యాన్ని నొక్కి చెప్పాడు. ఆయన బోధనలు ధర్మంపై మార్గనిర్దేశం చేశాయి. కృష్ణుడు మహాభారతంలో అర్జునుడికి బోధించాడు. ఆయన మాటలు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం. కృష్ణుడి బోధనలు హిందూ తత్వశాస్త్రంలో భాగం. ఆయన ఆత్మ అమరత్వం గురించి మాట్లాడారు. కృష్ణుడు దేవుని పట్ల భక్తిని నొక్కి చెప్పాడు. ఆయన బోధనలు ఆధ్యాత్మిక అన్వేషకుల కోసం. కృష్ణుడు స్వీయ-సాక్షాత్కారానికి మార్గాలను చూపించాడు. గీతలోని ఆయన మాటలు గౌరవించబడతాయి. కృష్ణుడి బోధనలు విధి బాధ్యత మరియు ఆధ్యాత్మికతను సమతుల్యం చేస్తాయి. ఆయన నీతిమంతమైన జీవనంపై మార్గనిర్దేశం చేశాడు. కృష్ణుడి సందేశం సార్వత్రికమైనది. ఆయన బోధనలు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనం చేయబడతాయి. కృష్ణుడు దేవుని సర్వవ్యాప్తి గురించి మాట్లాడాడు. ఆయన బోధనలు అంతర్గత శాంతికి దారితీస్తాయి.ముఖ్యంగా భగవద్గీతలో ఆయన చేసిన లోతైన బోధనలు మరియు ఉద్ధవ్గీత సూచనల కారణంగా హిందూ సంప్రదాయంలో శ్రీకృష్ణుడిని జగత్ గురువు గా పరిగణిస్తారు. భగవద్గీతలో కృష్ణుడి బోధనలు కాలాతీతమైనవి మరియు సార్వత్రికమైనవిగా పరిగణించబడతాయి, విధి (ధర్మం), భక్తి (భక్తి), జ్ఞానం (జ్ఞానం) మరియు యోగా మార్గాలపై మార్గనిర్దేశం చేస్తాయి.కృష్ణుడు జగత్ గురువుగా ఉండటానికి ముఖ్య కారణాలు

- భగవద్గీతలో సార్వత్రిక బోధనలు: భగవద్గీతలో అర్జునుడితో కృష్ణుడి సంభాషణ జీవితం, విధి మరియు ఆధ్యాత్మికతపై ప్రాథమిక ప్రశ్నలను ప్రస్తావిస్తుంది.
- వివిధ మార్గాలపై మార్గదర్శకత్వం: కృష్ణుడు కర్మ యోగం, భక్తి యోగం మరియు జ్ఞాన యోగం గురించి మాట్లాడాడు, అతని బోధనలను వివిధ అన్వేషకులకు వర్తింపజేసాడు.
- కాలాతీత జ్ఞానం: కృష్ణుడి సందేశాలు సమయం మరియు సంస్కృతిని అధిగమించి, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.
- దైవికమైన కానీ సాపేక్షమైనవి: కృష్ణుడి జీవితం మరియు బోధనలు మానవ సాపేక్షతతో దైవత్వాన్ని సమతుల్యం చేస్తాయి.

భగవద్గీత మరియు ఉద్ధగీత యొక్క ప్రాముఖ్యత

- భగవద్గీత: కృష్ణుడి కర్తవ్యం మరియు ఆధ్యాత్మికతపై బోధనలతో కూడిన కీలకమైన హిందూ గ్రంథం

.- ఉద్ధవగీత: భాగవత పురాణంలో భాగం, భక్తి మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని నొక్కి చెబుతుంది.

## శ్రీకృష్ణుడి శాశ్వత ప్రాముఖ్యత

: హిందూ సంప్రదాయంలో కృష్ణుడి ప్రాముఖ్యత శాశ్వతమైనది. ఆయన కథలు దైవిక ప్రేమ మరియు ఆటను సూచిస్తాయి. భగవద్గీతలో కృష్ణుడి బోధనలు అశాశ్వతమైనవి. ఆయన విధి, యోగ మరియు భక్తి మార్గాల గురించి మాట్లాడారు. కృష్ణుడి జననాన్ని జన్మాష్టమిగా జరుపుకుంటారు. బృందావనంలో ఆయన లీలలు ప్రియమైన కథలు. యశోదతో కృష్ణుడి బంధం స్వచ్ఛమైన ప్రేమను సూచిస్తుంది. భక్తులతో ఆయన సంబంధం ప్రేమ మరియు భక్తి ద్వారా ఉంటుంది. కృష్ణుడి దైవత్వం ఆయన కథలలో ఒక ఇతివృత్తం. ఆయన జీవితంలో దైవిక మరియు మానవ లక్షణాలను చూపించాడు. హిందూ తత్వశాస్త్రంపై కృష్ణుడి ప్రభావం లోతైనది. ఆయన బోధనలు ధర్మం మరియు ఆధ్యాత్మికతపై మార్గనిర్దేశం చేస్తాయి. కృష్ణుడి కథలు హిందూ ఇతిహాసాలలో భాగం. ఆయన చిత్రం దైవిక ప్రేమ మరియు ఆనందాన్ని సూచిస్తుంది. కృష్ణుడి ప్రాముఖ్యత సంస్కృతి మరియు ఆధ్యాత్మికతను విస్తరించింది. ఆయన జనన కథ దైవిక జోక్యం. కృష్ణుడి జీవితం కర్తవ్యం మరియు ఆటల సమతుల్యతను చూపిస్తుంది. ఆయన బోధనలు ఆధ్యాత్మిక అన్వేషకుల కోసం. కృష్ణుడి కథలు ప్రపంచవ్యాప్తంగా



జరుపుకుంటారు. కృష్ణుడి చిత్రం హిందూ కళలో ఉంది. ఆయన బోధనలు హిందూ తత్వశాస్త్రాన్ని ప్రభావితం చేస్తాయి. కృష్ణుడి కథలు వివిధ మాధ్యమాలలో చెప్పబడ్డాయి. భారతీయ సంస్కృతిపై ఆయన ప్రభావం ముఖ్యమైనది. కృష్ణుడి లీలలు నాటకీయంగా ఉంటాయి. ఆయన జననం ఒక సాంస్కృతిక వేడుక. కృష్ణుడి కథలు భక్తులను ఏకం చేస్తాయి. ఆయన బోధనలు హిందూ సంప్రదాయంలో భాగం. కృష్ణుడి ప్రభావం సంగీతం, నృత్యంలో ఉంటుంది. జన్మాష్టమి వేడుకలు సాంస్కృతిక గొప్పతనాన్ని చూపుతాయి. కృష్ణుడి కథలు సంస్కృతిలో అశాశ్వతమైనవి. ఆయన ప్రభావం పండుగలలో కనిపిస్తుంది. కృష్ణుడి చిత్రం దైవిక ప్రేమను సూచిస్తుంది.

**డా. ఈడ్పుగంటి పద్మజార్యాణి**

# శుభ్‌మన్ గిల్ సారథ్యంపై ప్రశంసల వర్షం



భారత టెస్టు కెప్టెన్ శుబ్మన్ గిల్ పై టీమిండియా మాజీ హెడ్కోచ్ రవిశాస్త్రి ప్రశంసలు కురిపించాడు. సారథిగా తన ఆగమనాన్ని ఘనంగా చాటాడని.. సుదీర్ఘ కాలం పాటు భారత క్రికెట్ను ఏలే సత్తా అతడికి ఉందని పేర్కొన్నాడు. కాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి దిగ్గజాల రిటైర్మెంట్ తర్వాత గిల్ టీమిండియా టెస్టు కెప్టెన్గా నియమితుడయ్యాడు. ఇంగ్లండ్ పర్యటన రూపంలో తొలి ప్రయత్నంలోనే గట్టి సవాలును ఎదుర్కొన్నాడు. అయితే, సారథిగా అనుభవం లేకపోయినా ఇంగ్లండ్ గడ్డపై గిల్ మెరుగైన ఫలితాన్నే అందుకున్నాడు. ఇంగ్లండ్తో ఐదు మ్యాచ్ల ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీని 2-2తో సమం చేసుకున్నాడు.

**డబుల్ సెంచరీతో :** అంతేకాదు.. బ్యాటర్గానూ మునుపెన్నడూ లేని విధంగా అద్భుత రీతిలో రాణించిన గిల్.. ఇంగ్లండ్ గడ్డ మీద రికార్డుల మోత మోగించాడు. ముఖ్యంగా ఎడ్జ్బాస్టన్ మైదానంలో డబుల్ సెంచరీ (269), సెంచరీ (161) సాధించి.. ఈ మైదానంలో టీమిండియాకు తొలి గెలుపు అందించాడు. మొత్తంగా.. 754 పరుగులు సాధించి సిరీస్ టాప్ రన్ స్కోరర్గా నిలిచాడు.

**సుదీర్ఘకాలం భారత క్రికెట్ను ఏలుతాడు :** తద్వారా తనపై విమర్శలు చేసిన వాళ్ల నోళ్లు మూతపడేలా చేశాడు. ఈ నేపథ్యంలో రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇక్కడ.. ఇంగ్లండ్లో ఇలాంటి సిరీస్ ఆడిన తర్వాత.. అతడి స్థానం తప్పక సుస్థిరమవుతుంది. సుదీర్ఘకాలం పాటు భారత క్రికెట్లో భాగంగా ఉంటాడు.అతడికి ఇప్పుడు 25 ఏళ్లే. ఇంకా మెరుగుపడతాడు. ఇంగ్లండ్తో సిరీస్లో అతడి టెంపర్మెంట్ బాగుంది. నిజమైన నాయకుడిలా.. యుద్ధానికి సైన్యాన్ని సిద్ధం చేసే రాజులా పరిణతి చూపిస్తూనే.. దూకుడు ప్రదర్శించాడు. పట్టుదలగా నిలబడి సుదీర్ఘ ఇన్నింగ్స్ ఆడాడు" అంటూ రవిశాస్త్రి స్కై స్పోర్ట్స్తో వ్యాఖ్యానించాడు.

**గొప్పగా నడిపించాడు:** యువీ మరోవైపు.. ఇంగ్లండ్తో జరిగిన టెస్టు సిరీస్లో శుబ్మన్ గిల్ కెప్టెన్గా భారత జట్టును నడిపించిన తీరుపై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. ఈ సిరీస్కు ముందు తనపై వచ్చిన విమర్శలన్నింటికీ ఒకేసారి జవాబిస్తున్నట్లుగా అతని సారథ్యం కనిపించిందని యువీ అన్నాడు. గిల్ కెప్టెన్సీ నమ్మశక్యంగా అనిపించలేదని కితాబిచ్చాడు. కెరీర్ ఆరంభంలో స్వయంగా యువీనే మెంటార్గా గిల్కు మార్గనిర్దేశనం చేశాడు.'విదేశాల్లో గిల్ రికార్డును చాలా మంది ప్రశ్నించారు కానీ అతను కెప్టెన్ కావడంతోనే నాలుగు సెంచరీలు బాదాడు. బాధ్యతను అప్పగిస్తే దానిని మరింత సమర్థంగా నిర్వర్తించిన తీరు నమ్మశక్యం కాని రీతిలో ఉంది. భారత జట్టును చూస్తే గర్వంగా అనిపించింది. పేరుకు సిరీస్ 'డ్రా' అయినా నా దృష్టిలో ఇది మనం గెలిచినట్లే. పెద్దగా అనుభవం లేని జట్టు ఇంగ్లండ్కు వెళ్లి ఇంగ్లండ్ గడ్డపై సత్తా చాటడం అంత సులువు కాదు' అని యువరాజ్ అభిప్రాయ పడ్డాడు. కోహ్లి, రోహిత్లు లేకపోవడాన్ని ఒక సవాల్గా తీసుకొని మన కుర్రాళ్లు సత్తా చాటారని యువీ అన్నాడు.'సాధారణంగా యువ ఆటగాళ్లు ఇంగ్లండ్కు వెళ్లినప్పుడు వారిపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కోహ్లి, రోహిత్లాంటి ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేయడం అంత సులువు కాదు. కానీ కుర్రాళ్లు తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించారు. నా దృష్టిలో జడేజా, సుందర్ సెంచరీలతో మాంచెస్టర్ టెస్టును 'డ్రా' చేసుకోవడం కీలక మలుపు. ఇలాంటిది చాలా కాలంగా నేను చూడలేదు. ఇది మన జట్టు స్థాయి ఏంటో చూపించింది. జడేజాకు అంటే చాలా అనుభవం ఉంది. కానీ యువ ఆటగాడు సుందర్ ప్రదర్శనను మాత్రం ఎంత ప్రశంసించినా తక్కువే అవుతుంది' అని యువరాజ్ విశ్లేషించాడు.

# ప్రారంభమైన కొత్త ప్రీమియర్ లీగ్ సీజన్



ఫ్లోరియన్ విర్ట్జ్ అండ్ కో పై అందరి దృష్టి లివర్పూల్ టైటిల్ డిఫెన్స్ బోర్న్మౌత్ ప్రారంభం ప్రస్తుత ఛాంపియన్స్ లివర్పూల్ శుక్రవారం ప్రీమియర్ లీగ్ సీజన్ను ప్రారంభించింది, యూరప్లోని అత్యంత ధనిక లీగ్˜2 బిలియన్ (2.7 బిలియన్) ఖర్చుతో బలోపేతం చేయబడింది. లివర్పూల్˜100 మిలియన్ల మిడ్ఫీల్డ్ సైనింగ్ ఫ్లోరియన్ విర్ట్జ్ మరియు కొత్త ఫార్వర్డ్ హ్యూగో ఎకిటికేలను ఆన్ఫీల్డ్లో బోర్న్మౌత్తో తలపడే వారి జట్టులో కలిగి ఉంటుంది, వీరిలో కొంతమంది కొత్త రిక్రూట్మెంట్లలో ఉన్నారు. వారు తమ కిరీటాన్ని నిలుపుకోవడానికి ఇష్టమైనవారు కానీ తెలియని అంశం ఏమిటంటే జూలైలో స్పెయిన్లో జరిగిన కారు ప్రమాదంలో పోర్చుగీస్ ఫార్వర్డ్ డియోగో జోటా విషాదకరమైన మరణం యొక్క సంభావ్య ప్రభావం.లివర్పూల్ను పడగొట్టాలని ఆశిస్తున్న ఒక క్లబ్, ఆదివారం పునరుద్ధరించబడిన మాంచెస్టర్ యునైటెడ్తో వారి టైటిల్ ఆధారాల తక్షణ పరీక్షను ఎదుర్కొంటుంది.
ఆస్టన్ విల్లాకు కఠినమైన పర్యటన కోసం న్యూకాజిల్లో అస్థిర స్టార్ స్ట్రైకర్ అలెగ్జాండర్ ఇసాక్ లేకుండానే ఉంది - స్వీడన్ను లివర్పూల్ కోరుతోంది. ప్రారంభ వారాంతంలో చూడవలసిన అనేక అంశాలు ఇక్కడ ఉన్నాయి ఎక్కువ ఖర్చుతో కూడిన లివర్పూల్ సామరస్యాన్ని కోరుకుంటుంది లివర్పూల్ వారి జాగ్రత్తగా షాపింగ్ అలవాట్లను మార్చుకుంది మరియు అకస్మాత్తుగా వారి ప్రత్యర్థులను అధిగమించింది, లీగ్ను గెలుచుకోకుండా కొత్తగా వచ్చిన జట్టును సరిచేసింది.2007 నుండి, 2019లో మాంచెస్టర్ సిటీ అలా చేసినప్పటి నుండి, ప్రీమియర్ లీగ్ ఛాంపియన్లు మార్కెట్లో అత్యధికంగా ఖర్చు చేసే ఇంగ్లీష్ క్లబ్గా నిలిచారు.లివర్పూల్ యొక్క %ఖు% యజమానులు విర్ట్జ్, ఎకిటికే మరియు డిఫెండర్లు జెరెమీ ఫ్రింపాంగ్ మరియు మిలోస్ కెర్కెజ్లపై ˜260 మిలియన్లను ఆమోదించిన ఒక విహారయాత్ర, ఇసాక్ మరియు క్రిస్టల్ ప్యాలెస్ కెప్టెన్ మార్క్ గుయెహి ఆన్ఫీల్డ్కు తరలింపులతో సంబంధం కలిగి ఉండటంతో ఇంకా పూర్తి కాలేదు.ట్రెంట్ అలెగ్జాండర్-ఆర్నాల్డ్, లూయిస్ డియాజ్ మరియు డార్విన్ నూనెజ్ అమ్ముడయ్యారు.ఈ పరివర్తన ప్రీ-సీజన్లో దంతాల సమస్యలను చూపించింది, పోరస్ డిఫెన్స్ ద్వారా సున్నితమైన దాడి విఫలమైంది.1984 తర్వాత తొలిసారి టైటిల్ను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నందున తన జట్టు సిద్ధంగా ఉందని మేనేజర్ ఆర్నే స్లాట్ నమ్మకంగా ఉన్నాడు.గత సీజన్లో మా కోసం చాలా నిమిషాలు ఆడిన ఐదు నుండి ఆరుగురు ఆటగాళ్లను మేము కోల్పోయామని నేను భావిస్తున్నాను మరియు మేము నలుగురు కొత్త ఆటగాళ్లను తీసుకువచ్చాము, కాబట్టి కొంచెం అనుకూలత ఉండటం సాధారణం" అని స్లాట్ అన్నాడు.కానీ లీగ్ ప్రారంభించడానికి మేము ఖచ్చితంగా సిద్ధంగా ఉన్నాము.సెస్కో మరియు గ్యోకెరెస్ స్కోరింగ్ ప్రారంభాన్ని కోరుకుంటున్నారు ఆదివారం వేసవి తర్వాత బెంజమిన్ సెస్కో మరియు విక్టర్ గ్యోకెరెస్ వరుసగా ఓల్డ్ ట్రాఫోర్డ్లో యునైటెడ్ మరియు ఆర్సెనల్ తరపున తమ ప్రీమియర్ లీగ్ అరంగేట్రం చేయనున్నారు.2004 తర్వాత తమ మొదటి ప్రీమియర్ లీగ్ టైటిల్ను గెలిపించిన వ్యక్తిగా గ్యోకెరెస్పై పందెం వేయడానికి ముందు ఆర్సెనల్ ఒక సంవత్సరం పాటు సెస్కోకు వెళ్లడానికి లింక్ చేయబడింది, దీని ధర˜66 మిలియన్లకు పెరగవచ్చు.గన్నర్స్ గత మూడు సీజన్లలో రెండవ స్థానంలో నిలిచింది, ఛాంపియన్లుగా నిలిచేందుకు చివరి అడుగు వేయడానికి క్లినికల్ ఫినిషర్ లేకపోవడంతో స్పోర్టింగ్ లిస్బన్లో రెండు సంవత్సరాలలో 102 ఆటల్లో గ్యోకెరెస్ 97 సార్లు అద్భుతంగా గోల్ చేశాడు, వీటిలో ఎక్కువ భాగం యునైటెడ్ యొక్క ప్రస్తుత మేనేజర్ రూబెన్ అమోరిమ్ ఆధ్వర్యంలో జరిగాయి.స్వీడన్తో తిరిగి కలవడానికి బదులుగా, అమోరిమ్ సెస్కో, బ్రయాన్ ఎంబెయుమో మరియు మాథ్యూస్ కున్హాల సంతకాలతో తన దాడిని సరిదిద్దుకున్నాడు, మొత్తం ˜200 మిలియన్లకు పైగా ఖర్చు చేశారు.ప్రపంచంలోని అత్యంత ధనిక క్లబ్లలో ఒకటైన యునైటెడ్, 1974లో బహిష్కరించబడినప్పటి నుండి వారి చెత్త సీజన్ తర్వాత పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చింది.అమోరిమ్ బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలో, రెడ్ డెవిల్స్ ప్రీమియర్ లీగ్లో 15వ స్థానంలో నిలిచింది మరియు యూరప్కు అర్హత సాధించడంలో విఫలమై యూరప్ లీగ్ ఫైనల్లో ఓడిపోయింది.రెండు క్లబ్లకు వేగవంతమైన ప్రారంభం అవసరం మరియు రెండు కొత్త నంబర్ తొమ్మిది మంది ఆటగాళ్ల మధ్య పోరాటం ఫలితాన్ని నిర్ణయించడంలో చాలా దూరం వెళుతుంది.విల్లా మరియు న్యూకాజిల్ 'బిగ్ సిక్స్'ను వెంబడించాయి ప్రీమియర్ లీగ్ యొక్క సాంప్రదాయ "బిగ్ సిక్స్" లివర్పూల్, మాంచెస్టర్ సిటీ, యునైటెడ్, ఆర్సెనల్, చెల్సియా మరియు టోటెన్హామ్ బదిలీ మార్కెట్లో తమ ఆర్థిక బలాన్ని పెంచుకున్నందున, విల్లా మరియు న్యూకాజిల్లను తగ్గించారు.ఆర్థిక స్థిరత్వ నియమాలను పాటించాల్సిన అవసరంతో, విల్లా యొక్క ఏకైక ప్రధాన సంతకం ఐవోరియన్ స్ట్రైకర్ ఇవాన్ గెస్ మరియు నైస్ నుండి.లివర్పూల్కు వెళ్లడానికి బలవంతంగా ప్రీ-సీజన్ సన్నాహాల్లో ఉన్న ఇసాక్ గురించి న్యూకాజిల్ బాస్ ఎడ్డీ హోవే నిరంతరం ప్రశ్నలు అడగాల్సి వచ్చింది.సౌదీ యజమానులు ఉన్నప్పటికీ, స్వీడన్ను భర్తీ చేయడానికి మాగ్పీస్ చేసిన ప్రయత్నాలు పదేపదే విఫలమయ్యాయి, వారి లక్ష్యాలు చాలా వరకు వేరే చోటికి వెళ్తున్నాయి.కానీ విల్లా మరియు న్యూకాజిల్ రెండూ ఇటీవలి సీజన్లలో కొన్ని "బిగ్ సిక్స్"లను స్థిరంగా అధిగమించాయి మరియు ఈ సీజన్లో మళ్ళీ ఛాంపియన్స్ లీగ్ అర్హతను లక్ష్యంగా చేసుకుంటాయి.

# 45 ఏళ్ల వయసులో యూఎస్ ఓపెన్ బరిలోకి దిగనున్న వీనస్ విలియమ్స్



న్యూయార్క్: అమెరికా టెన్నిస్ దిగ్గజం వీనస్ విలియమ్స్ 45 ఏళ్ల వయసులో గ్రాండ్స్లామ్ టోర్నమెంట్లో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న సీజన్ చివరి గ్రాండ్స్లామ్ టోర్నీ యూఓస్ ఓపెన్లో వీనస్ పోటీ పడనుంది. మహిళల సింగిల్స్, మిక్స్డ్ డబుల్స్లో వీనస్కు 'వైల్డ్ కార్డ్' ప్రవేశం లభించింది. దీంతో రెనీ రిచర్డ్స్ (1981లోబీ 47 ఏళ్ల వయసులో) తర్వాత యూఎస్ ఓపెన్ బరిలోకి దిగనున్న అత్యంత పెద్ద వయస్కురాలిగా నిలవనుంది. కెరీర్లో 7 సింగిల్స్ గ్రాండ్స్లామ్ టైటిళ్లు నెగ్గిన వీనస్... మహిళల డబుల్స్లో 14, మిక్స్డ్ డబుల్స్లో రెండు టైటిల్స్ ఖాతాలో వేసుకుంది. ఒలింపిక్స్లో నాలుగు స్వర్ణాలు సహా మొత్తం 5 పతకాలు ఖాతాలో వేసుకుంది. ఆమె కెరీర్లోని ప్రధానాంశాలను ఓసారి పరిశీలిస్తే...

'1994లో ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించిన వీనస్... 14 ఏళ్ల వయసులో ఆక్లాండ్ ఓపెన్ డబ్ల్యూటీఏ టోర్నీలో పాల్గొంది.

'1997 ఫ్రెంచ్ ఓపెన్ ద్వారా వీనస్ గ్రాండ్స్లామ్ అరంగేట్రం చేసింది. తొలి రౌండ్లో గెలిచిన వీనస్... రెండో రౌండ్లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

'అదే ఏడాది యూఎస్ ఓపెన్లో నిలకడైన ప్రదర్శన కనబర్చిన వీనస్... ఫైనల్ వరకు చేరింది. తుది సమరంలో మార్టినా హింగిస్ (స్విట్జర్లాండ్) చేతిలో ఓడి రన్నరప్తో సరిపెట్టుకుంది.

'1998 ఆస్ట్రేలియన్ ఓపెన్లో తొలిసారి సోదరి సెరెనా విలియమ్స్తో వీనస్ విలియమ్స్ తలపడింది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య 31 మ్యాచ్లు జరగగా... అందులో 19 మ్యాచ్లో సెరెనా విజయం సాధించింది. 12 మ్యాచ్లో వీనస్ నెగ్గింది. గ్రాండ్స్లామ్ టోర్నీల్లో సెరెనా 11-5తో వీనస్పై పైచేయి కనబర్చింది.

' సెరెనాతో కలిసి వీనస్ 1999లో ఫ్రెంచ్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్ గెలిచింది. అదే సంవత్సరం ఈ అక్కాచెల్లెళ్లు యూఎస్ ఓపెన్లో సైతం విజేతలుగా నిలిచారు.

20 ఏళ్ల వయసులో వీనస్ తొలి గ్రాండ్స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలిచింది. 2000 వింబుల్డన్ టోర్నీలో వీనస్ విజేతగా నిలిచింది. తద్వారా గిబ్సన్ (1950లో) తర్వాత వింబుల్డన్ టైటిల్ నెగ్గిన నల్లజాతి ప్లేయర్గా వీనస్ రికార్డుల్లోకెక్కింది. అంతకుముందే 1999 యూఎస్ ఓపెన్లో సెరెనా విలియమ్స్ తొలి టైటిల్ గెలవడంతో... టెన్నిస్ చరిత్రలో గ్రాండ్స్లామ్ సింగిల్స్ టైటిల్స్ గెలిచిన మొదటి సోదరీమణులుగా సెరెనా, వీనస్ రికార్డుల్లోకెక్కారు.

వీనస్ సుదీర్ఘ కెరీర్లో ఐదుసార్లు (2000, 2001, 2005, 2007, 2008లో) వింబుల్డన్ సింగిల్స్ టైటిల్ గెలిచింది. 2000, 2001లో యూఎస్ ఓపెన్లో విజేతగా నిలిచింది.

2000 సిడ్నీ ఒలింపిక్స్లో వీనస్ విలియమ్స్ 'డబుల్ ధమాకా' మోగించింది. సింగిల్స్లో స్వర్ణం గెలిచిన ఈ అమెరికా ప్లేయర్... మహిళల డబుల్స్లో సోదరి సెరెనాతో కలిసి పసిడి పతకం ఖాతాలో వేసుకుంది.

2008 బీజింగ్ ఒలింపిక్స్, 2012 లండన్ ఒలింపిక్స్ మహిళల సింగిల్స్లో బంగారు పతకాలు నెగ్గిన వీనస్... 2016 రియో విశ్వక్రీడల్లో మిక్స్డ్ డబుల్స్లో రజతం కైవసం చేసుకుంది.

2002 నుంచి 2003 వరకు వరుసగా నాలుగు గ్రాండ్స్లామ్ ఫైనల్స్లో సెరెనా, వీనస్ మధ్య హొరాహోరీ సమరాలు జరిగాయి. అందులో నాలుగింట సెరెనానే విజయం సాధించింది. 1884 వింబుల్డన్లో మౌడ్ వాట్సన్, లిలియన్ వాట్సన్ తర్వాత గ్రాండ్స్లామ్ ఫైనల్లో తలపడ్డ అక్కాచెల్లెళ్లు సెరెనా, వీనస్ కావడం విశేషం.

2002 ఫిబ్రవరిలో వీనస్ విలియమ్స్ తొలిసారి డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్లో అగ్రస్థానానికి చేరింది. మొత్తంగా ఆమె 11 వారాల పాటు 'టాప్'లో కొనసాగింది. సెరెనా 319 వారాల పాటు అగ్రస్థానంలో నిలవడం విశేషం.

' 2011 యూఎస్ ఓపెన్ రెండో రౌండ్ మ్యాచ్కు ముందు వీనస్ తనకు స్జోగ్రెన్స్ సిండ్రోమ్ ఉన్నట్లు వెల్లడించింది. కీళ్ల నొప్పుల కారణంగా టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు పేర్కొంది.

' గాయాల నుంచి కోలుకున్న అనంతరం తిరిగి కోర్టులో అడుగుపెట్టిన వీనస్... 2016%-%17లో అదరగొట్టింది. ఆ ఏడాది ఆస్ట్రేలియా, ఓపెన్ వింబుల్డన్లో ఫైనల్కు చేరి అదుర్స్ అనిపించుకుంది. మరో రెండు గ్రాండ్స్లామ్లలో సెమీఫైనల్స్ ఆడింది.

' ఆ తర్వాత పెద్దగా ఆకట్టుకోలేకపోయిన వీనస్ విలియమ్స్... వరుసగా 10 గ్రాండ్స్లామ్ టోర్నీల్లో తొలి రెండు రౌండ్లలోనే నిష్క్రమించింది. అందులో 2023 యూఎస్ ఓపెన్ కూడా ఉంది. ఆ తర్వాత రాకెట్ పక్కన పెట్టిన వీనస్... శస్త్రచికిత్సల అనంతరం గత నెల డీసీ సిటీ ఓపెన్ ద్వారా తిరిగి మైదానంలో అడుగు పెట్టింది. ఇప్పుడు

సొంతగడ్డపై జరుగుతున్న యూఎస్ ఓపెన్ గ్రాండ్స్లామ్లో లేటు వయసులోనూ తనదైన ముద్ర వేయాలని భావిస్తోంది.

# ఒలింపిక్ పతక విజేత, స్పోర్ట్స్ డాక్టర్ వీస్ పేస్ కన్నుమూత

కోల్కతా: క్రీడాకారుడు, క్రీడలకు సంబంధించిన వివిధ రంగాల్లో నైపుణ్యం... స్వయంగా ఒలింపిక్ పతకం గెలిచిన జట్టులో సభ్యుడు, మరో ఒలింపిక్ మెడలిస్టు తండ్రి... వైద్యుడిగా వేర్వేరు క్రీడాంశాల్లో ప్రత్యేక గుర్తింపు... బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ వీస్ పేస్ బయోడేటా ఇది. 80 ఏళ్ల వీస్ పేస్ గురువారం అనారోగ్య కారణాలతో కోల్కతాలో కన్ను మూశారు. చికిత్స కోసం మంగళవారం ఆయనను ఆస్పత్రిలో చేర్చించగా ఆపై కోలుకోలేకపోయారు. గత కొంత కాలంగా వీస్ పేస్ పార్కిన్సన్ వ్యాధితో కూడా బాధపడుతున్నారు. భారత మహిళల బాస్కెట్బాల్ జట్టు మాజీ కెప్టెన్ జెన్నిఫర్ను వివాహమాడిన వీస్కు కుమారుడు లియాండర్తో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విదేశాల్లో ఉన్న వారిద్దరు తిరిగొచ్చిన తర్వాత అంత్యక్రియలు జరుగుతాయి.

**ప్లేయర్గా మొదలై...**

1945లో గోవాలో పుట్టిన వీస్ పేస్ మొదటి నుంచి అటు క్రీడల్లోనూ, ఇటు క్రీడా వైద్యంలోనూ చురుగ్గా ఉండేవారు. ఫుట్బాల్, క్రికెట్, రగ్బీ వంటి ఆటల తర్వాత ఆయన హాకీని పూర్తి స్థాయిలో ఎంచుకొని సత్తా చాటారు. మిడ్ ఫీల్డర్గా భారత హాకీ జట్టు తరఫున రాణించిన వీస్కు 1968 మెక్సికో ఒలింపిక్స్లో పాల్గొనే భారత జట్టులో ఆడే అవకాశం త్రుటిలో చేజారింది. అయితే ఆ తర్వాత టీమ్లో తన స్థానం సుస్థిరం చేసుకున్నారు.

1971 హాకీ వరల్డ్ కప్లో మూడో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆయన సభ్యుడిగా ఉన్నారు. తర్వాతి ఏడాదే మరో కీలక విజయంలో ఆయన భాగమయ్యారు. 1972 మ్యూనిక్ ఒలింపిక్స్లో కాంస్యం గెలిచిన జట్టులో కూడా వీస్ కీలక పాత్ర పోషించారు. ఆటగాడిగా గుర్తింపు పొందక ముందే 1964-65లో ఆయన కోల్కతా ప్రెసిడెన్సీ కాలేజీ నుంచి ప్రి మెడికల్ కోర్సు పూర్తి చేశారు.

**స్పోర్ట్స్ డాక్టర్గా...**

హాకీ నుంచి తప్పుకోగానే వీస్ పేస్ పూర్తి స్థాయిలో క్రీడా వైద్యంపై దృష్టి పెట్టారు. నాటి రోజుల్లో మన దేశంలో స్పోర్ట్స్ మెడిసిన్పై పెద్దగా అవగాహన, గుర్తింపు రాని రోజుల్లోనే వీస్ ఆధునిక వైద్య విధానాలతో భిన్న క్రీడాంశాల్లో ఆటగాళ్లకు మార్గనిర్దేశనం చేశారు. దశాబ్దకాలం పాటు భారత డేవిస్ కప్ జట్టుతో పాటు ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్స్లో పాల్గొన్న టీమ్లకు కూడా ఆయన టీమ్ డాక్టర్గా పని చేశారు.

స్పోర్ట్స్ మెడిసిన్ ద్వారా పలువురు భారత ఆటగాళ్లు గాయాల నుంచి కోలుకోవడంలో వీస్ సహకరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్, బీసీసీఐకి కూడా ఆయన సుదీర్ఘకాలం కన్సల్టెంట్గా పని చేశారు. ముఖ్యంగా బీసీసీఐ యాంటీ డోపింగ్ ప్రోగ్రామ్లో ఆయన కీలక పాత్ర పోషిస్తూ బోర్డుకు సహకరించారు.

**కొడుకును తీర్చిదిద్ది...**

తండ్రీ కొడుకులు ఒలింపిక్ పతక విజేతలు కావడం ప్రపంచ క్రీడల్లో చాలా అరుదు. అలాంటి ఘనతను పేస్ కుటుంబం సాధించింది. తండ్రి ప్రోత్సాహంతో క్రీడాకారుడిగా మారిన లియాండర్ తర్వాతి కాలంలో భారత టెన్నిస్ దిగ్గజంగా తన పేరును లిఖించుకున్నాడు. లియాండర్ కెరీర్ను తీర్చిదిద్దడంతో తండ్రిగా, మేనేజర్గా, మెంటార్గా వీస్ పాత్ర చాలా పెద్దది.



18 గ్రాండ్స్లామ్ టైటిల్స్తో పాటు 1996 అట్లాంటా ఒలింపిక్స్లో కాంస్యం సాధించిన లియాండర్ తండ్రి అంచనాలను అందుకోగలిగాడు. వీస్ పేస్ మృతి పట్ల హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తిర్కీతో పాటు మాజీ ఆటగాళ్లు అజిత్పాల్ సింగ్, వీరెన్ రస్కిన్హా, బీపీ గోవింద, హర్బీందర్ సింగ్ సంతాపం వ్యక్తం చేశారు. భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా కూడా 'వీస్ అంకుల్తో నాకు దాదాపు పాతికేళ్ల అనుబంధం ఉంది.

2002 బుసాన్ ఆసియా క్రీడల నుంచి ఆయన ఎన్నోసార్లు మాతో కలిసి పని చేశారు. స్వయంగా ఆటగాడు కావడంతో ఆయనకు క్రీడాకారుల మానసిక స్థితిపై కూడా సరైన అవగాహన ఉండేది. దాని ప్రకారమే ఆయన వైద్యం చేసేవారు. భారత క్రీడారంగానికి ఆయన లోటు తీరనిది' అని నివాళి అర్పించింది.

# 2028 ఒలింపిక్స్‌లో ఆడాలని స్టీవ్ స్మిత్ లక్ష్యం



లాస్ఏంజెలెస్ ఒలింపిక్స్ 2028లో పాల్గొనే ఆస్ట్రేలియా టీ20 జట్టులో తాను చోటు దక్కించుకోవడం చాలా కష్టమని స్టీవ్ స్మిత్ అంటున్నాడు. కానీ, ప్రయత్నిస్తానని పేర్కొన్నాడు. దాదాపు 128 సంవత్సరాల తర్వాత తిరిగి ఒలింపిక్స్లో క్రికెట్ స్థానం సంపాదించుకోనుంది. ఒలింపిక్స్లో చివరిసారి 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్లో క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఆ సమయానికి స్మిత్ వయసు 39 సంవత్సరాలకు చేరుకుంటుంది. '2028 ఒలింపిక్స్ జట్టులో నాకు స్థానం సంపాదించుకోవాలనుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ టీ20 జట్టు అద్భుతంగా ఆడుతోంది. ఈ నేపథ్యంలో నాకు స్థానం దక్కడం అంత తేలిక కాదు. అయినా నేను ప్రయత్నిస్తూనే ఉంటా. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు' అని స్మిత్ అన్నాడు.

ఈ సందర్భంగా స్మిత్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. 'నేను పిల్లాడిగా ఉన్నప్పటి నుంచి చాలా ఒలింపిక్స్ చూశాను. ఆస్ట్రేలియన్ అథ్లెట్లు పోటీ పడుతుంటే వీక్షించడం నాకు బాగా నచ్చేది. క్రికెట్ కూడా ఒలింపిక్స్లో భాగం కానుందని తెలిసి.. నేను చాలా ఆనందించాను' అని అతడు వివరించాడు.

అలాగే వరల్డ్ కప్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్, యాషెస్ సిరీస్లో తన ప్రాతినిధ్యం గురించి స్టీవ్స్మిత్ మాట్లాడాడు. 'నేను చాలా వరల్డ్ కప్లు ఆడాను. అలాగే యాషెస్, బోర్డర్ గావస్కర్ ట్రోఫీల్లో పాల్గొన్నా. ప్రపంచ యవనికపై దేశం తరఫున ఆడటం బాగుంటుంది. ఒలింపిక్స్ అనేది మరో అవకాశం. దానిలో భాగం కావాలని నాకూ ఉంది. అయినా దానికి ఇంకా చాలా సమయం ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం' అని స్మిత్ అన్నాడు.

కొన్ని నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియాతో జరిగిన మ్యాచ్లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో స్టీవ్ స్మిత్ వన్డే క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు టెస్ట్, టీ 20 ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్నాడు. చివరిసారిగా ఆస్ట్రేలియా తరఫున ఫిబ్రవరి 2024లో టీ20 మ్యాచ్లో పాల్గొన్నాడు. 2026లో భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ టోర్నీలో స్మిత్ భాగమవుతాడో.. లేదో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి.

# క్రీడా ప్రముఖుల నుండి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు





భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ కుమార్తె సారా టెండుల్కర్ వ్యాపార రంగంలో అడుగుపెట్టింది. ఇప్పటికే మోడల్గా గుర్తింపు పొందిన సారా.. తాజాగా వెల్నెస్ సెంటర్ను ఆరంభించింది. ముంబైలోని అంధేరి ప్రాంతంలో తన పేరిట పైలేట్స్ అకాడమీ ని నెలకొల్పింది. తల్లిదండ్రులు సచిన్- అంజలిలతో కలిసి సారా తన అకాడమీ పూజా కార్యక్రమంలో పాల్గొంది. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే, ఈ వీడియోలో అర్జున్ టెండుల్కర్కు కాబోయే భార్య సానియా చందోక్ హైలైట్గా నిలిచింది.

**అర్జున్తో ఎంగేజ్మెంట్!**

కాబోయే అత్తా- మామలు, వదినతో కలిసి సానియా ఈ పూజా కార్యక్రమాల్లో భాగమైంది. సచిన్ టెండూల్కర్ తనయుడు తనయుడు అర్జున్ వివాహ నిశ్చితార్థం జరిగినట్లు గురువారం వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కేవలం కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, మిత్రుల మధ్య బుధవారం ఈ వేడుకను నిర్వహించినట్లు తెలిసింది. సానియా చందోక్తో అర్జున్ టెండూల్కర్ ఎంగేజ్మెంట్ జరిగింది.

**బ్యాక్గ్రౌండ్ పెద్దదే**

కాగా ముంబైకి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త రవి ఘయ్ మనువరాలు సానియా. గ్రావిస్ గ్రూప్ చైర్మన్ రవి ఘయ్. ఫుడ్, హాస్పిటాలిటీ సెక్టార్లో ఈ గ్రూప్ పేరుగడించింది. ముంబైలోని ఇంటర్ కాంటినెంటల్ హోటల్, బ్రూక్లిన్ క్రీమరీ ఐస్ క్రీమ్ బ్రాండ్ వీరిదే. హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో 'బాస్కిన్ అండ్ రాబిన్స్' బ్రాండ్తో ఉన్న ప్రీమియం చైన్ ఐస్క్రీమ్ పార్లర్లు బ్రూక్లిన్ క్రీమరి సంస్థకు చెందినవే. క్వాలిటీ ఐస్ క్రీమ్స్ కూడా ఆ సంస్థ ఉత్పత్తులే!

ఇక పరిమిత సంఖ్యలో, కేవలం ఆత్మీయుల మధ్యే జరిగిన ఎంగేజ్మెంట్పై ఇరు కుటుంబసభ్యులు గోప్యత పాటించడం గమనార్హం. వార్త బయటికి పొక్కినా... అటు రవి ఘయ్ కుటుంబం నుంచి గానీ, ఇటు సచిన్ కుటుంబం నుంచి గానీ ఇంకా ఎలాంటి ధ్రువీకరణ వెలువడలేదు. విషయం తెలిసిన ఐకాన్ క్రికెటర్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**కెరీర్లో వెనుకబాటు**

కాగా 25 ఏళ్ల అర్జున్ లెఫ్టార్మ్ పేస్ బౌలింగ్ ఆల్రౌండర్. ముందుగా ముంబై అండర్%-%19 జట్టు నుంచి క్రికెట్లో అరంగేట్రం చేసిన అతను చెప్పుకోదగిన స్థాయిలో రాణించలేకపోయాడు. ప్రస్తుతం గోవా తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపీఎల్లో సచిన్ మెంటార్గా ఉన్న ముంబై ఇండియన్స్ జట్టులో ఉన్నాడు.

కానీ ఇప్పటివరు కేవలం ఐదు మ్యాచ్లే ఆడి మూడే వికెట్లు తీయగలిగాడు. బ్యాట్ నుంచి ఇప్పటివరకు రాణించిన ఇన్నింగ్స్ లేదు. అర్జున్ చేయి అందుకున్న సానియా జంతు ప్రేమికురాలు. ముంబైలో ఉన్న పెంపుడు జంతువులు, మూగ జీవాల కోసం ఏర్పాటైన 'మిస్టర్ పాస్'ను సానియా ప్రారంభించారు.

**సారా రిలేషన్షిప్ స్టేటస్?**

ఇదిలా ఉంటే.. అర్జున్.. అక్క సారా కంటే పెళ్లిపీటలు ఎక్కనున్నట్లు తెలుస్తోంది. సచిన్ తనయగానే కాకుండా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సారా.. బయోమెడికల్ సైంటిస్ట్, న్యూట్రీషనిస్ట్. అంతేగాకుండా సచిన్ టెండుల్కర్ ఫౌండేషన్ డైరెక్టర్గానూ సేవలు అందిస్తున్న సారా.. ఇటీవలే ఆస్ట్రేలియా టూరిజం అంబాసిడర్గానూ ఎంపికైంది.

కాగా టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్మన్ గిల్తో సారా ప్రేమలో ఉన్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, వీటిపై ఇంత వరకు ఇటు సారా.. అటు గిల్ నోరు విప్పలేదు. అయితే, తాజాగా తమ్ముడి నిశ్చితార్థం జరగడంతో సారా రిలేషన్షిప్ స్టేటస్ మరోసారి వైరల్ అవుతోంది.

# గుకేశ్ ర్యాపిడ్ విభాగంలో నాలుగో స్థానంలో నిలుపు



సెయింట్ లూయిస్ (అమెరికా): గ్రాండ్ చెస్ టూర్లో భాగంగా సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్లో భారత స్టార్ దొమ్మరాజు గుకేశ్ చివరి మూడు రౌండ్లలో రాణించాడు. ర్యాపిడ్ విభాగం పోటీలు ముగిశాక 10 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. లీనియర్ డొమింగెజ్ (అమెరికా)తో జరిగిన ఏడో రౌండ్ గేమ్లో గుకేశ్ 45 ఎత్తుల్లో ఓడిపోయాడు. ఈ ఓటమి నుంచి వెంటనే కోలుకున్న గుకేశ్ ఎనిమిదో రౌండ్ గేమ్లో 45 ఎత్తుల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ వెస్లీ సో (అమెరికా)పై గెలిచాడు.

అనంతరం ప్రపంచ 6వ ర్యాంకర్ ఫాబియానో కరువానా (అమెరికా)తో జరిగిన చివరిదైన తొమ్మిదో గేమ్లో గుకేశ్ 89 ఎత్తుల్లో సంచలన విజయం సాధించాడు. క్లాసికల్ ఫార్మాట్ ప్రపంచ ర్యాంకింగ్స్లో 6వ స్థానంలో ఉన్న గుకేశ్... ర్యాపిడ్ ఫార్మాట్లో 27వ ర్యాంక్లో, బ్లిట్జ్ ఫార్మాట్లో 93వ ర్యాంక్లో ఉన్నాడు. ర్యాపిడ్ విభాగం గేమ్లు ముగియడంతో... ఇక బ్లిట్జ్ ఫార్మాట్లో 18 గేమ్లు జరుగుతాయి.

suryachitramagazine@gmail.com
సూర్య
హైదరాబాద్
శనివారం
16 ఆగస్ట్ 2025

సూర్య సినిమా

# రీరిలీజ్ సినిమాల్లో టాప్-10

మన తెలుగు హీరోలు మూడేళ్లకో సినిమా, నాలుగేళ్లకో సినిమా చేస్తుండటంతో.. ఆ హీరోలు గతంలో చేసిన సినిమాలనే రీ రిలీజ్ చేయిస్తూ అభిమానులను సంతృప్తి పరుస్తున్నారు. అభిమానులు కూడా వీటిని మరోసారి థియేటర్లో చూసి ఆనందపడుతున్నారు. అంతేకానీ ఏడాదికి కనీసం మూడు నుంచి నాలుగు సినిమాలు చేసి సినీ పరిశ్రమను, అందులో పనిచేసే కార్మికులను నిలబెట్టమని ఏ అభిమానీ అడగడంలేదు.

ప్రతి హీరో సినిమా రీ రిలీజ్ అవడం అనేది ఓ ఫ్యాషన్ గా మారిపోయింది. అది చూసి మరో హీరో సినిమా, అది చూసి ఇంకో హీరో సినిమా విడుదలవుతూ వస్తున్నాయి.



ప్రపంచ రికార్డు నెలకొల్పిన అతడు మహేష్ బాబు సినిమాలు ఎక్కువగా రీరిలీజ్ అవుతున్నాయి. అందుకు తగ్గట్లుగానే వారం రోజుల్లో మంచి కలెక్షన్లే రాబడుతున్నాయి. తాజాగా అతడు సినిమా రీరిలీజ్ అయింది. అది మొదటి రోజు కేవలం నైజాం ఏరియాలోనే రూ.1.62 కోట్లు రాబట్టింది. టీవీలో 1500 సార్లు టెలికాస్ట్ అయి ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ సినిమా థియేటర్ లో విడుదలైనా మంచి కలెక్షన్లే రాబట్టింది. ప్రిన్స్ పుట్టినరోజును పురస్కరించుకొని ఇది విడుదలైంది. నైజాంలో ప్రత్యేకంగా కొన్ని ప్రీమియర్ షోలు వేయగా రూ.30 లక్షలు వచ్చాయి. తప్పులేదు ప్రేమలో అంటూ" టాప్1లో ఖలేజా ఇప్పటివరకు నైజాంలో రీరిలీజ్ సినిమాల్లో అత్యధిక కలెక్షన్లను మొదటిరోజు సాధించి టాప్ 1లో నిలబడిన సినిమా ఖలేజా. దీనికి మొదటిరోజు 3.32 కోట్ల రూపా యలు వచ్చాయి. 2వ స్థానంలో మురారి రూ.2.93 కోట్లు, 3వ స్థానంలో గబ్బర్ సింగ్ రూ.2.52 కోట్లు, 4వ స్థానంలో బిజినెస్ మెన్ రూ.2.46 కోట్లు, 5వ స్థానంలో ఖుషి సిని మాకు రూ.1.65 కోట్లు, 6వ స్థానంలో ఆర్య2 రూ.1.65 కోట్లు, 7వ స్థానంలో అతడు రూ.1.62 కోట్లు, 8వ స్థానంలో జల్సా రూ.1.26 కోట్లు, 9వ స్థానంలో సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు రూ.1.26 కోట్లు, 10వ స్థానంలో సలార్ రూ.1.20 కోట్లతో నైజాంలో టాప్ 10లో నిలిచాయి. రానున్న రోజుల్లో అతడుకు ఇంకా ఎంత కలెక్షన్ వస్తుందో చూడాలి.






# కింగ్ కొత్త యాడ్

కింగ్ నాగార్జున వయసు పెరుగుతున్న కొద్దీ యంగ్ గా మారుతున్నారు. ఇటీవలి కాలంలో హీరో, విలన్ తేడా లేకుండా వచ్చిన ప్రతి క్యారెక్టర్ ను కుమ్మి పడేస్తున్నారు. మొన్న కుబేర లో తన విలక్షణమైన నటనతో కట్టిపడేశారు కింగ్. ఇక తాజాగా లోకేష్ కనకరాజ్- రజనీకాంత్ కాంబోలో వస్తున్న కూలీ చిత్రంలో తొలిసారి ఫుల్ లెంగ్త్ విలన్ క్యారెక్టర్ చేశారు. ఈ మూవీ ఆగస్టు 14 న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఇక తాజాగా అక్కినేని కుటుంబానికి ప్రత్యేకమైన చిత్రం 'మనం' జపాన్ లో విడుదలైన విషయం తెలిసిందే. విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పునర్జన్మల నేపథ్యంలో తెరకెక్కింది. అయితే కింగ్ నాగార్జున తాజాగా ఓ యాడ్ షూట్‌లో నటించారు. పక్కన ఓ హీరోయిన్‌ను కూర్చొబెట్టుకుని నాగ్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ యాడ్ చూసిన తర్వాత నెటిజన్లు తమదైనశైలిలో రియాక్ట్ అవుతున్నారు. కట్ చేస్తే అతని వల్లే గర్భవతైన హీరోయిన్" వయస్సు పెరిగినా నాగ్‌లో జోష్ ఏమాత్రం తగ్గలేదని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. అలాగే 60 ఏళ్ల బామ్మ నుంచి 18 ఏళ్ల అమ్మాయి వరకు అందర్నీ కట్టిపడసే అందం నాగార్జునదని మరో నెటిజన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇక సినిమాల విషయానికి వస్తే..నాగ్ తన వయస్సు తగ్గ పాత్రలతో అభిమానులతో పాటు, ప్రేక్షకులను కూడా మెప్పిస్తున్నారు. ఇటీవలే కుబేర సినిమాలో కీలక పాత్రలో కనపించి మెప్పించిన నాగ్, ఇప్పుడు విలన్‌గా తన నట విశ్వరూపాన్ని చూపించడానికి రెడీ అవుతు న్నారు. రమ్య కృష్ణ, టబు గురించి ఓపెన్ అయిన నాగార్జున ! " నాగార్జున ఫిట్ నెస్ గురించి ఇటీవల కూలీ మూవీ ఆడియో ఫంక్షన్‌లో రజనీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మూవీలో నాగార్జున చేస్తున్న సైమన్ పాత్ర చాలా స్టైలిష్‌గా ఉంటుందని అన్నారు. నాగ్?తాను కలిసి 33 ఏళ్ల కిందట ఓ సినిమా చేశామని.. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఒకేలా ఉన్నారన్నారు. 'నాకు ఇప్పుడు జట్టు ఊడిపోయింది. నాగ్?తో కలిసి పనిచేస్తుండగా మీ ఆరోగ్య రహస్యం ఏంటని ఆయన్ని అడిగాను. దానికి వ్యాయామం, స్విమ్మింగ్, డైట్?ఫాలో అవడం అని చెప్పారు అని రజనీకాంత్ తెలిపారు.

# సైమా సక్సెస్ ఫుల్ గా 13వ ఎడిషన్ కి చేరుకోవడం చాలా ఆనందంగా వుంది - అల్లు అరవింద్




ప్రతిష్ఠాత్మక 'సైమా' 2025 సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) అవార్డ్స్ వేడుక సెప్టెం బరు 5, 6 తేదీల్లో దుబాయ్‌లో అంగరంగవైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు సంబంధించిన ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్ విజేతలైన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహుగారపాటి(భగవంత్ కేసరి), దర్శకుడు సాయి రాజేష్, సింగర్ రోహిత్ (బేబీ) దర్శకుడు ప్రశాంత్ వర్మ, విజువల్ ఎఫెక్ట్స్ వెంకట్ (హనుమాన్)లని సైమా ఘనంగా సత్కరించింది.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విష్ణు, బృందాకి కంగ్రాజులేషన్స్ .12 ఏళ్లుగా ఈ వేడుకని విజయవంతంగా నిర్వహిస్తూ ఇప్పుడు 13వ ఎడిషన్ కి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు పరిశ్రమకు ఏడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఇండస్ట్రీ స్పందించక ముందే సైమా వారు స్పందించి వారందరినీ ఒక స్టేజి మీద తీసుకొచ్చి సత్కరించాలని అనుకోవడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా నేషనల్ అవార్డు విజేతలు అందరికీ అభినందనలు. నిజంగా దీన్ని ఒక పండగ లాగా జరుపుకోవాలి. సైమా దీన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి మరోసారి కంగ్రాచ్యులేషన్స్.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ... భగవత్ కేసరి నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిలిం. సినిమాకి జాతి స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. నేషనల్ అవార్డు కమిటీకి జ్యూరీకి థాంక్యూ. సినిమాని నిర్మించిన సాహూ గార పాటికి, పాయింట్‌ని ఒప్పుకున్న మా బాలకృష్ణకి ధన్యవాదాలు. సైమా విష్ణుతో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. నా ఫస్ట్ మూవీ పటాస్ సినిమాకి ఆయన అవార్డు ఇవ్వడం ఇప్పటికీ మర్చిపోలేను. ఆ ఫస్ట్ అవార్డు నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లాస్ట్ ఇయర్ భగవంత్ కేసరి సినిమాకి బెస్ట్ ఫిల్మ్ కేటగిరీలో అవార్డు తీసుకున్నాను. ఆ అవార్డు తీసుకుంటున్నప్పుడే విష్ణు ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని వస్తుందని చెప్పారు. ఆయన అప్పుడే గెస్ చేశారు. థాంక్యూ విష్ణు. సైమా అవార్డ్స్ ఒరిజినల్ కంటెంట్‌ని బట్టి అవార్డు ఇస్తారు. ఈ విషయంలో సైమాకి హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇది కేవలం అవార్డులు వేడుకే కాదు నాలుగు భాషల సినీ టాలెంట్‌ని కనెక్ట్ చేస్తుంది. డిఫరెంట్ టాలెంట్స్ అన్నీ ఒక వేదిక మీద కలవడం చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. చాలా అద్భుతంగా ఈవెంట్‌ని సెలబ్రేట్ చేస్తారు. ఈ ఏడాది కూడా అద్భుతంగా జరగబోతుంది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్స్ విజేతలందరికీ అభినందనలు.

నిర్మాత సాహుగారపాటి మాట్లాడుతూ.. విష్ణుకి బృందా గారికి సైమాకి థాంక్యూ సో మచ్. విష్ణు ముందే చెప్పారు. ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని. సినిమాపై అంత నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు.

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత ఇది తొలి సత్కారం. అందరూ నేషనల్ విన్నర్స్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా విష్ణుకి బృందాకి సైమాకి ధన్యవాదాలు. అవార్డు వచ్చిన వారికే కాదు సినిమా కోసం పని చేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నాను. సైమా టాలెంట్‌ని సెలబ్రేట్ చేసుకునే చాలా గొప్ప వేదిక. ఎన్నో గొప్ప సినిమాలు రావడానికి కారణం అవుతున్నందుకు ఈవెంట్‌ని ఇంత బాగా ఆర్గనైజ్ చేస్తున్నందుకు బృందా గారికి విష్ణు గారికి కంగ్రాజులేషన్స్.



# వెంకీ త్రివిక్రమ్ కాంబో షురూ

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలయికలో చిత్రం కోసం తెలుగు సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తెలుగు సినిమా రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ఇద్దరు ప్రసిద్ధులు ఎట్టకేలకు కొత్త సినిమా కోసం చేతులు కలిపారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో ప్రారంభించబడింది. దీంతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచే చిత్రానికి తొలి అడుగు పడింది.

సినీ వర్గాలతో పాటు, ప్రేక్షకులలో కూడా వెంకటేష్-త్రివిక్రమ్ కలయికలో సినిమా పట్ల ఎంతో ఆసక్తి ఉంది. త్రివిక్రమ్ యొక్క ప్రత్యేకమైన కథా శైలి ద్వారా రూపుదిద్దుకున్న పాత్రలో వెంకటేష్ ను చూడటం ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. స్వచ్ఛమైన వినోదం, లోతైన భావోద్వేగాలతో నిండిన కుటుంబ కథా చిత్రాలను అందించడంలో త్రివిక్రమ్ పేరుగాంచారు. ఇప్పుడు త్రివిక్రమ్ మరో ఆకర్షణీయమైన, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు.

సుప్రసిద్ధ హారిక %డ% హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.

ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచ్ ఆన్ చేయడం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది అరుదైన, మాయాజాల కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఇప్పటికే ఆకాశాన్ని తాకుతున్నాయి. త్రివిక్రమ్ శైలి కథలో వెంకటేష్ ను వెండితెరపై చూడటానికి అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు.

# యువతను ఆకట్టుకునేలా ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు



పార్వతి దేవదాసుల ప్రేమ కథకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈసారి ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు టైటిల్ తో ఓ విభిన్నమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మాహిష్మతి ప్రొడక్షన్స్ బ్యానర్ పై తోట రామకృష్ణ దర్శక నిర్మాత గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సిద్దార్థ్ మీనన్, దిలీప్ హీరోలుగా రాశి సింగ్ హీరోయిన్ గా నటించారు. రఘు బాబు, కశి రెడ్డి రాజ్ కుమార్, వీర శంకర్, గౌతం రాజు, రాకెట్ రాఘవ, గుండు సుదర్శన్, రవితేజ, రజిత ఇతర కీలక పాత్రలు పోషించారు. రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదొక కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ట్రయాంగిల్ లవ్ స్టోరీ. యువతను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు దర్శకనిర్మాత తోట రామకృష్ణ తెలియజేశారు. సంగీత దర్శకుడు మోహిత్ రహమానియాక్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఆస్కార్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్‌తో పాటు సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల ఆకట్టుకునే సాహిత్యం అందించారు.



# ధనుష్‌తో మృణాల్

తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన కొద్దికాలంలోనే ప్రేక్షకుల మనసు గెలుచుకున్న నటి "మృణాల్ ఠాకూర్". బాలీవుడ్‌లో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే... టాలీవుడ్‌లో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె మొదటి సినిమా 'సీతారామం' బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మ ఫుల్ క్రేజ్ వచ్చింది. దుల్కర్ సల్మాన్‌తో ఆమె జోడీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నానితో చేసిన 'హాయ్ నాన్న' సినిమా కూడా మంచి విజయాన్ని సాధించగా.. విజయ్ దేవరకొండతో చేసిన 'ఫ్యామిలీ స్టార్' చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం మృణాల్ బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో పాటు, తెలుగులో అడివి శేష్‌తో 'డెకాయిట్' అనే యాక్షన్ డ్రామాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం ఆమె యాక్షన్ సీక్వెన్సెస్‌లో కూడా తన ప్రతిభను చూపించనుంది. ధనుష్‌తో రిలేషన్.. గత కొన్ని నెలలుగా, మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో రిలేషన్ లో ఉన్నట్టు సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. పలు పబ్లిక్ ఈవెంట్స్‌లో వారిద్దరూ కలసి కనిపించడం, ప్రత్యేకించి ఫ్రెండ్లీ బాండింగ్‌లో ఉండటం ఈ ఊహాగానాలకు మరింత ఊపునిచ్చింది. ముఖ్యంగా, ఇటీవల జరిగిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్క్రీనింగ్‌కు ధనుష్ హాజరుకావడంతో ఈ పుకార్లు మళ్లీ హాట్ టాపిక్ అయ్యాయి. అంతకుముందు, ధనుష్ నటిస్తున్న 'తేరే ఇష్క్ మే' సినిమా ర్యాప్-అప్ పార్టీకి కూడా మృణాల్ హాజరయ్యారు. అక్కడ వారిద్దరికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలానే మృణాల్ సైతం ధనుష్ సోదరీమణులను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చాయి. ధనుష్ వ్యక్తిగత జీవితం.. 2022లో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో తన 18 ఏళ్ల వివాహ బంధాన్ని ముగించారు. వారికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. దాంతో వీరు డేటింగ్ లో ఉన్నారని సోషల్ మీడియాలో సైతం చర్చ నడిచింది. మృణాల్ క్లారిఫికేషన్.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయంపై స్పందించిన మృణాల్, "ధనుష్ నాకు కేవలం మంచి స్నేహితుడు మాత్రమే. మా మధ్య ఎలాంటి ప్రేమ వ్యవహారం లేదు. ఈ పుకార్లు పూర్తిగా నిరాధారమైనవి" అని స్పష్టంచేశారు. ఇంకా, 'సన్ ఆఫ్ సర్దార్ 2' కార్యక్రమానికి ధనుష్ రావడం అజయ్ దేవగణ్ ఆహ్వానం మేరకేనని, దీనిని తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. చూడాలి మరి ఈ అమ్మడు ఇచ్చిన క్లారిటీతో అయిన వీరి రిలేషన్ వార్తలకు ఫుల్ స్టాప్ పడుతుందో లేదో అని.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044